సమావేశము – IX
వాల్యూం – II
నెం. 6

వెల : రూ. 38–00
28 మార్చి, 2018
బుధవారం,
(శక సం. 1940,
చైత్రం – 7)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రకటన | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 3. | సభా కార్యక్రమము : <br> వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 23 |
| 4. | జీరో అవర్ | ... | 23 |
| 5. | ప్రభుత్వ బిల్లు : <br> తెలంగాణ రాష్ట్ర ప్రవేటు విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు క్రమబద్ధము) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.9/2018) (ఆమోదించబడినది) | ... | 28 |
| 6. | ప్రభుత్వ బిల్లు : <br> 1. తెలంగాణ పంచాయతీ రాజ్ బిల్లు, 2018 <br> 2. తెలంగాణ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2018 (ప్రతిపాదించబడినవి) | ... | 50 |
| 7. | ప్రకటన : <br> ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి | ... | 51 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | ః | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| కార్యదర్శి | ః | డా.వి. నరసింహాచార్యులు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ బి. కమలాకర్ |
| | | శ్రీమతి అలివేలు |
| | | శ్రీ ఎం. కృపాకర్ రావు |
| | | శ్రీమతి బి. ప్రమీల |
| | | శ్రీమతి ఎస్. నాగమణి |
| | | శ్రీ డి. శ్రీనివాసులు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

# అధికార నివేదిక

## (తొమ్మిదవ సమావేశము – పన్నెండవ రోజు)

## బుధవారం, మార్చి 28, 2018

### (సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

### (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

**MR. SPEAKER:-** Please resume your seats. There is an announcement.

**ప్రకటన**

I am to announce to the House that amendments to the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 (L.A. Bill No.9 of 2018) will be received upto 11.a.m today.

Now, we will take up Question Hour.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు**

**హైదరాబాదు నగరంలోని కుంటలు మరియు చెరువుల కోసం కాలుష్య నివారణ చర్యలు**

*ప్రశ్న నెం.81( 3504)

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రేటర్ హైదరాబాదులో లభ్యంగా ఉన్న చెరువుల సంఖ్య ఎంత;

ఆ) ఈ చెరువులు కలుషితమవుతున్నాయన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ చెరువుల శుద్ధీకరణ కోసం తీసుకున్న చర్యలేమిటి?

**సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):–** అ) జి.హెచ్.ఎం.సి. పరిధిలో 185 చెరువులు ఉన్నాయి.

ఆ) అనేక సంవత్సరాలుగా చెరువులు వివిధ ఇన్‌లెట్ల ద్వారా ముఖ్యంగా మురుగునీటి ద్వారా కలుషితమవుతున్నాయి.

ఇ) 1వ దశలో, రూ.287.93 కోట్ల వ్యయంలో 20 చెరువుల పునరుద్ధరణ, సమగ్ర అభివృద్ధిని చేపట్టాలని జిహెచ్ఎంసి ప్రతిపాదించింది. ఇందులో

1. చెరువులోనికి ప్రవేశించకుండా మురుగునీటిని దారి మళ్లించడం కోసం మళ్లింపు కాలువల నిర్మాణం.

2. ఐ మరియు డి నిర్మాణాల విసర్జాలు, కదిలే చెత్తను అడ్డగించడానికి తడి చెరువుల నిర్మాణం.

3. సిల్ట్ ట్రాప్‌లు

పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించడానికి టి.ఎస్.పి.సి.టి. ఈ క్రింది చర్యలను చేపడుతున్నది.

1. ఔట్‌లెట్‌లను మూసివేయడానికి పరిశ్రమలన్నింటికి బోర్డు ఆదేశాలను జారీ చేసింది. లేనట్లయితే జల వనరులలో కలుస్తాయి.

2. వరద నీరు/వర్షపు నీరు, వ్యర్థాల కోసం ప్రత్యేక కాలువలను నిర్మించాలని పరిశ్రమలకు ఆదేశించటమైంది.

3. నిర్వహణకు ఆమోదాలను జారీ చేసేటప్పుడు, తక్కువ టిడిఎస్, ఎక్కువ టిడిఎస్‌గా వ్యర్థాలను వేరు చేయడానికి పరిశ్రమలను ఆదేశించడమయింది.

4. ఉత్పత్తి అయిన వ్యర్థాలను శుద్ధీకరించడానికి లేదా సాధారణ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంటు (సి.ఇ.టి.పి.) సభ్యులుగా అవడానికి జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జె.డి.ఎల్.డి.) విధానాలను ఏర్పాటు చేయడానికి పరిశ్రమల వారిని ఆదేశించడమయింది.

**డా.కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, ఒకప్పుడు హైదరాబాద్ నగరం లేక్ సిటీగా పేరు గాంచింది. ప్రస్తుతం చెరువులు, కుంటలు పూర్తిగా

మాయమైపోయి వాటి పేరు మీదనే బస్తీలు, కాలనీలు వెలిశాయి. కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు వెలువరించే కాలుష్య కారక వ్యర్థాలతో అన్ని చెరువులు విష తుల్యమయ్యాయి. ప్రభుత్వం చెరువులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్ది పర్యవేక్షించాలని, లేక్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పినప్పటికీ, సిటీల్లో చెరువుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. మంత్రిగారి సమాధానంలో 185 చెరువులను జి.హెచ్.ఎం.సి పరిధిలో గుర్తించామని చెప్పడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని ప్రాంతాల వారీగా చూస్తే, నల్లకుంటలో చూస్తే కుంట లేదు, మాసబ్‌ట్యాంక్‌లో చూస్తే ట్యాంక్ లేదు, తలాబ్‌కుంటలో చూస్తే తలాబ్ లేదు. ఏ చెరువులను, కుంటలను చూసినా గుర్రపు డెక్క, చెత్తా, చెదారంతో నిండి ఉన్నాయి. కాలుష్యం వల్ల దుర్గంధం, చర్మవ్యాధులు, భయానకమైన వాయు కాలుష్యం ఏర్పడుతోంది. వీటన్నింటిని చూస్తుంటే, లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏ మేరకు పాత్ర పోషిస్తున్నదో అర్థమవుతోంది. చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలని గత మూడు సంవత్సరాల క్రిందట అధికారులు కొన్ని ప్రత్యేక యంత్రాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆర్భాటంగా మంత్రులందరు కలిసి ప్రారంభం చేశారు కానీ, ఇంతవరకు యంత్రాల వల్ల ఏ మేరకు పనులు జరిగాయి, ఎంత మేరకు ప్రజలకు ఉపయోగంలోకి వస్తోందనే విషయాన్ని తెలియజేయాలి.

అదే విధంగా, చెరువుల్లో ఉన్న గుర్రపు డెక్కలను తొలగించడానికి ఒక ప్రణాళికను బల్దియా రూపొందించిందని చెప్పారు. ఆ ప్రణాళిక ఎంతమేరకు కార్యరూపం దాల్చింది? వాటి విధి విధానాలేమిటి? కాలుష్య కారక పరిశ్రమల ఔట్‌లెట్‌లన్నీ 30 కిలోమీటర్లకు పైగా తరలిస్తామని చెప్పి ప్రభుత్వం 2014వ సంవత్సరంలో ఒక జీ.ఓ.ను జారీ చేశామన్నారు. ఆ జీ.ఓ.కు అనుగుణంగా ఎటువంటి చర్యలు చేపట్టారు?

అంతేకాకుండా, చెరువులు ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్స్‌ను గుర్తించి వాటి యొక్క హద్దులు ఏమైనా నిర్ధారించారా? రాజధాని హెచ్.ఎమ్.డి.ఏ. పరిధిలో వచ్చే ఆరు జిల్లాలకు కూడా ఎఫ్.టి.యల్, నోటిఫికేషన్ ఏమైనా ఇచ్చి ఉన్నారా? పరిశ్రమల నుండి విడుదలౌతున్న వ్యర్థ రసాయనాల వల్ల హుస్సేన్ సాగర్, బోడుప్పల్‌లోని రా చెరువులు కూడా పూర్తిగా కలుషితమయ్యాయి. నీళ్లు కాలకూట విషంగా మారుతున్నాయి. నాచారం, మల్లాపూర్‌లో ఉన్న పరిశ్రమలన్నీ రా చెరువులో వ్యర్థాలను డైరెక్ట్‌గా డంప్ చేయడం వల్ల కలుషితమైపోతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, బాలనగర్ నుంచి వచ్చే నాలా, పికెట్, బల్కంపేట, బంజారా, బేగంపేట నాలాల్లోని వ్యర్థ రసాయనాలు హుస్సేన్‌సాగర్‌లోకి వస్తున్నాయి. నగరంలోని సివరేజ్ వాటర్ మొత్తం నాలాల్లోకి లింక్ చేయడం వల్ల వర్షాలు వస్తే నగరంలో చెత్తతోపాటు అనేక వ్యర్థాలన్ని నాలాలోకి వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో చాలాచోట్ల మున్సిపల్ కార్పొరేషన్ బహుళ అంతస్థుల భవనాలకు అనుమతిచ్చే సందర్భంలో ఔట్‌లెట్స్ లేకపోవడం వల్ల ఆ నాలాలకు నేరుగా సివరేజ్ వదలడం జరుగుతోంది. ఇప్పుడు జి.హెచ్.ఎం.సి., హెచ్.ఎం.డి.ఎ., పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా సమన్వయ లోపం వల్ల మా పరిధిలో లేదు, మాది కాదని ఆ చెరువులను గానీ, హుస్సేన్ సాగర్ చెరువులకు గానీ ఎవరికి వారుగా బాధ్యతలను తీసుకోవడం లేదు. వీటికి ఎవరు బాధ్యులు? ఇప్పటివరకు కాలుష్యానికి ముఖ్యకారకమైన పరిశ్రమల మీద ఎంతవరకు చర్యలు తీసుకున్నారు? అదే విధంగా, హుస్సేన్‌సాగర్‌ను ప్రక్షాళన చేసి, కొబ్బరి నీళ్లతో నింపుతామన్నారు. ఎంతమేరకు ప్రక్షాళన జరిగింది? ఎంత మేరకు కొబ్బరినీళ్లతో హుస్సేన్‌సాగర్‌ను నింపారో తెలియజేయాలి? హుస్సేన్‌సాగర్ నాలాలను ట్రీట్ చేయడానికి డైవర్షన్ అంటున్నారు. Diversion is not a solution. డైవర్షన్ పేరుతో చాలా డబ్బులు ఖర్చు పెట్టారు. చివరికి డైవర్ట్ చేసిన నీళ్లను హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలాలో కలిపి మ్యారెట్ హోటల్ నుంచి మొదలుకొని అంబర్‌పేట వరకు విషపూరితమైన పదార్థాల వల్ల అనేక బస్తీలో కాలనీలోని ప్రజలు రోగాలకు గురవుతున్నారు. ఇటీవల నవంబర్ నెలలో మంత్రిగారిని, అధికారులను స్వయంగా అక్కడకు తీసుకెళ్లి చూపించడం జరిగింది. ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, హుస్సేన్ సాగర్ ప్రక్షాళనలో ఎన్ని మీటర్ల లోతు సిల్ట్ ఉన్నది? సిల్ట్ తీస్తే డంపింగ్ చేయడానికి తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలేమిటి? కొన్ని లక్షల టన్నుల సిల్ట్ డంపింగ్ చేస్తే, దానివల్ల ఒనగూరేటువంటి ప్రమాదాలను ప్రభుత్వం గుర్తిస్తున్నదా? వాస్తవంగా నేచురల్ కాలమిటీస్ కంటే మాన్‌మేడ్ కాలామిటి ఎక్కువగా ఉన్నది. ప్రకృతిని ఈ విధంగా ధ్వంసం చేయడం, తద్వారా ఎక్కడికక్కడ ఆక్రమణలకు చెరువులు కబ్జాలు కావడం వల్ల ఇది ఈ స్థాయి తీసుకువచ్చింది. ఒక కుండలో విషం కలిపితే, సెక్షన్ 603 క్రింద కేసు బుక్ చేసి జైలుకు పంపుతారు. అత్యంత విషపూరితమైన హుసేన్‌సాగర్ వ్యర్థ జలాలను అంబర్‌పేట వద్ద ఉన్న మూసినదిలోకి పంపడం జరుగుతోంది.

**10.10 ఉ.** మూసీ అంతా కూడా మురికి కూపంగా మారడం వల్ల, మూసీ పరివాహక ప్రాంతాలైన రంగారెడ్డి, భువనగిరి జిల్లాల్లో రైతులు పండిస్తున్న కూరగాయలు విషపూరితమవుతున్నాయి. చేపలు కూడా చనిపోతున్నాయి. అక్కడి పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. కాలుష్య నియంత్రణ మండలి తీసుకుంటున్న చర్యలు 'తాళం చేసి గొళ్లెం మరిచినట్లుగా' ఉన్నాయి.

కాలుష్య నియంత్రణ మండలి బోర్డును పటిష్టం చేయడానికి తీసుకున్న చర్యలేమిటి? పరిశ్రమలను ఔట్‌లెట్ కట్టడి చేయకుండా చర్యలు ఫైన్‌లు, పెనాల్టీలు, ఈ.టి.పి.ల ఏర్పాటు గురించి చర్యలు తీసుకోవడం లేదు. వర్షపు నీటిలో కాలుష్యపు నీటిని కలుపుతున్న వారిపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడం వల్ల వారి పనితీరు మారడం లేదు. పరిశ్రమలు చేసే ఉత్పత్తుల ద్వారా వర్షాకాలంలో వచ్చే ఘన, జల వ్యర్థాలను క్రమం తప్పకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక వాడల్లో ఉన్న పరిశ్రమల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? ఆవిధంగా ఏర్పాటు చేయడం వల్ల సమస్య పరిష్కారానికి దోహదపడుతుందని మేము భావిస్తున్నాము.

మిషన్ కాకతీయ పథకంలో భాగంగా హైదరాబాద్ నగరంలో తీసుకున్న 185 చెరువుల మీద దృష్టిపెట్టకపోవడం వల్ల శివారు ప్రాంతాల్లోని చెరువులన్నీ కబ్జాకు గురై అపార్ట్‌మెంట్స్, కాలనీలు, బస్తీలు ఏర్పడుతున్నాయి. చెరువు శిఖం భూమి కల్గిన పట్టాదార్లందరు ఈ భూములు మా సొంతం అని కోర్టుకు వెళ్లి స్టేలు తీసుకువస్తున్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కరించడం కోసం అటువంటి పట్టాదార్లకు కొంత పరిహారం ఇచ్చి ఆ చెరువులను కాపాడే ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా? ఆ విధంగా చేయనట్లైతే కోర్టులో ఉన్న వివాదాలు పరిష్కారం కావని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇటీవల హుస్సేన్‌సాగర్‌ను ప్రక్షాళన చేయడానికి ఆస్ట్రియ బృందం వచ్చింది. ఆ బృందం వచ్చి వెళ్లిన తరువాత తీసుకున్న చర్యలేమిటి? ఏటువంటి ప్రణాళికలు రూపొందిస్తున్నారు? దాదాపు 287 కోట్ల రూపాయలతో ఎన్ని చెరువులను మరమత్తు చేశారు. హైదరాబాద్ నగరం లేక్ సిటీగా గుర్తింపు పొందాలంటే గ్రేటర్ హైదరాబాదే కాకుండా, అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే సాధ్యం అవుతుంది. హైదరాబాద్‌ను కాపాడడానికి తీసుకుంటున్న చర్యలేమిటో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! اس سوال کے تعلق سے مجھے کچھ کہنا ہے۔میر عالم پرانے شہر کا ایک قدیم اور مشہور تالاب ہے، اس کے تحفظ اور فروغ کے لئے اسد الدین اویسی صاحب کی نمائندگی پر ایک بڑا پراجیکٹ تیار کیا گیا تھا۔مذکورہ تالاب کی گندگی کو صاف کرنے کے لئے کیا اقدامات کئے گئے ہیں اور وہ کام کب تک مکمل ہوگا؟ علاوہ ازیں شاہ حاتم تالاب میں جو حلقہ کاروان میں ہے، کوڑا و کرکٹ ڈالا جا رہا ہے جس کی وجہ سے تعفن اور عوام میں بیماریوں کے پھیلنے کا خدشہ ہے۔سرورنگر اور حسین ساگر جھیل کی صفائی کا بھی کام ہونا باقی ہے۔آخر میں میں کہنا چاہوں گا کہ حسین ساگر جھیل کے لئے وسیع تر منصوبے ترتیب دئے گئے تھے جن کی عمل آوری ناگزیر ہے۔میں منسٹر صاحب کو ایک بات یاد دلانا چاہتا ہوں کہ بارش کا موسم آ رہا ہے۔حسین ساگر سے متصل اشوک نگر بستی ہے جو بارش کے پانی سے بری طرح متاثر ہوتی ہے اس لئے وقت سے پہلے ہی اقدامات کئے جائیں تاکہ بستی والوں کو راحت ملے اور پانی مکانات میں داخل ہونے نہ پائے۔یہ تمام اقدامات حکومت کے فرائض میں شامل ہیں۔

**శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):–** అధ్యక్షా, చెరువు ఓవర్ ఫ్లో అయితే సర్‌ప్లస్ వాటర్ పోవడానికి నాలా ఉంటుంది. నీటికి సంబంధించి టోపో షీట్ల రికార్డు రెవిన్యూ శాఖ దగ్గర లేనందువల్ల జిహెచ్‌యంసి వారు నాలాలు ఉన్న స్థలాల్లో అనుమతులు ఇచ్చేస్తున్నారు. చెరువు క్రింద పోయే సర్‌ప్లస్ వాటర్ రికార్డును ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్‌ప్లానింగ్ జిహెచ్‌యంసి శాఖ వారు మరియు లోకల్ బాడీ కోఆర్డినేట్ చేసుకుంటే వర్షపు నీరు ఎక్కువ వచ్చినా, నాలాల ద్వారా నీళ్లు పోవడానికి అవకాశం ఉంటుంది. హెచ్‌యండిఏ పరిధిలో ఉన్న అన్ని చెరువులకు రెవెన్యూ రికార్డుతోపాటు, నాలాలు ఓవర్‌ఫ్లో అయితే, నీరు పోయే కనెక్టివిటిని చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఎమ్.క్రిష్ణా రావు (కూకట్‌పల్లి):–** అధ్యక్షా, కేటీఆర్ గారి నాయకత్వంలో హైదరాబాదు నగరం మంచి నీళ్లు, రోడ్లు, కరెంటు విషయంలో బాగా అభివృద్ధి చెందుతోంది. అలాగే, చెరువులను అభివృద్ధి చేయాలని మునిసిపాలిటి శాఖ వారు మంజూరు చేస్తే, పట్టాదారులు కోర్టుకెళ్లి స్టే తీసుకువస్తున్న వారిపై ఏ విధమైన చర్యలు చేపడుతారనేది అర్థం కావడం లేదు. ఐడియల్ చెరువు క్రింద ఉన్న తూము నీళ్లు పోవడానికి ఇప్పటికీ నాలా లేదు చాలా సార్లు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని తీసుకెళ్లి చూపించడం జరిగింది. అక్కడి నాలా కబ్జాకు గురైందని తెలియజేస్తున్నాను. హైదరాబాదు నగరంలో ఉన్న 185 చెరువుల్లో గుర్రపు డెక్క ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కావునా, యుద్ధప్రాతిపదికన వాటిని తొలగించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ రావు (ఉప్పల్):–** అధ్యక్షా, చెరువులకు సంబంధించిన కాలుష్యం, పరిరక్షణ, గుర్రపు డెక్క తొలగింపు, న్యాయస్థానాల యొక్క తీర్పుల విషయంలో మరియు ఇతర అంశాలపైన ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గం జిహెచ్‌యంసి పరిధిలో ఉన్న ఆరు చెరువులను మిషన్ కాకతీయలో తీసుకోలేదు. ఈ మధ్య కాలంలోనే కొన్ని చెరువులను కలపడం జరిగింది. చెరువుల యొక్క కాలుష్యాన్ని నివారించలేకపోతున్నాము, గుర్రపు డెక్క తొలగించలేకపోతున్నాము. హైదరాబాదు నగరంలో వర్షాకాలం వస్తే దోమలవల్ల కలరా, మలేరియా, డయేరియా మొదలైన అంటు వ్యాధులు విపరీతంగా ప్రబలి డెంగ్యూ నగరంగా హైదరాబాదు నగరం మారే పరిస్థితి వచ్చిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** మంత్రి గారూ మీరు ఒక రోజు హైదరాబాదు కార్పొరేషన్ పరిధిలో ఉన్న సభ్యులందరిని పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు (సమాచార సాంకేతిక విజ్ఞాన మరియు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి)**:– అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు, ఖాద్రి గారు, వివేక్ గారు, కృష్ణారావు గారు, ప్రభాకర్ గారు చాలా వివరాలు అడిగారు. హెచ్‌యండిఏ పరిధిలో మొత్తం 3132 చెరువులు ఉన్నాయి. హైదరాబాదు పరిధిలో మొదటి దశలో ప్రభుత్వం ఫాక్ సాగర్, అంబీర్ చెరువు, దుర్గం చెరువు, ఊర చెరువు, పెద్ద చెరువు, నల్లగండ్ల చెరువు, ముక్కిడి చెరువు, బోయిన్ చెరువు, ఉప్పల్ పరిధిలో ఉన్న నల్ల చెరువు, చెర్లపల్లి చెరువు, పటేల్ చెరువు, మీరాలం ట్యాంక్, మోహిని చెరువు, బండ్లగూడ సుర్రం చెరువు, మంతగాని కుంట, మల్క చెరువు, మద్దెల కుంట, సున్నం కుంట వీటన్నింటిని 288 కోట్ల రూపాయలతో అతి త్వరలో ప్రారంభించబోతున్నాము, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు హైదరాబాదు నగరంలోని ఎన్ని చెరువులకు యఫ్‌టియల్ ఫిక్స్ చేశారని అడిగారు. మొత్తం 185 చెరువులకు గాను 182 చెరువులకు యఫ్‌టియల్ ఫిక్స్ చేశాము. ఇన్‌స్టిట్యూట్స్ పరిధిలో ఉన్న చెరువులకు యఫ్‌టియల్ ఫిక్స్ చేయలేదు.

10.20 ఉ. ప్రైవేట్ కార్పోరేట్ సంస్థలను కూడా ఇన్‌వాల్వ్ చేసి మూడు చోట్ల దుర్గం చెరువు, మల్కం చెరువు మరియు నల్లగండ్ల చెరువులకు దాదాపుగా నలభై కోట్ల రూపాయల ఖర్చుతో వాటి సుందరీకరణ కార్యక్రమాన్ని చేపట్టాము. కోర్టు కేసుల గురించి అడిగారు. కోర్టు కేసుల్లో జి.హెచ్.యం.సి, రెవెన్యూ యంత్రాంగం, ఇరిగేషన్ శాఖ సంయుక్తంగా కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉన్నది. చాలా సందర్భాల్లో ప్రైవేట్ వ్యక్తులు కోర్టు కెళ్లిన విషయంలో మొత్తం కేసులు 148 ఉంటే, 39 డిస్పోజ్ అవ్వగా, 109 కేసులు నడుస్తున్నాయి. హైకోర్టులో 124 కేసులు, లోకాయుక్తలో 24 కేసులు నడుస్తున్నాయి.

ఒక విషయంలో నేను లక్ష్మణ్ గారితో ఏకీభవిస్తున్నాను. This is a man made calamity అన్నారు. హైదరాబాద్ నగరంలో లేక్స్ కలుషితమైనా, అన్యాక్రాంతమైనా మానవ తప్పిదం వల్లనే అని అన్నారు. ఆ విషయంలో నేను వారితో ఏకీభవిస్తున్నాను. హైదరాబాద్ నగరంలోని లేక్స్ రెండు ప్రధానమైన కారణాల వల్ల కలుషితమైపోతున్నాయి. ఒకటి డొమెస్టిక్ సీవేజ్, రెండవది ఇండస్ట్రియల్ ఏఫ్లుయంట్స్ వల్ల కలుషితం జరుగుతున్నాయి. వాస్తవంగా ఈ రోజు ఉన్న చట్టాల ప్రకారం 100 యూనిట్లకి పైబడి అపార్టుమెంట్లు, ఆవాసాలు కానీ ఉంటే ఖచ్చితంగా ఎస్.టి.పి ఏర్పాటు చేయాలి. ఎస్.టి.పిని విధిగా నిర్మాణం చేసుకోవాలి, అలాగే, ప్రైవేట్ బిల్డర్స్ కూడా ఎస్.టి.పి కట్టాలన్న నిబంధన ఉన్నది. చాలా చోట్ల అది ఎన్‌ఫోర్స్ కావడం లేదు కనుక తప్పకుండా ఎన్‌ఫోర్స్ చేసి, సమర్థవంతంగా అమలు చేస్తాం.

గతంలో హైదరాబాదు నగరంలో శిఖం పట్టాలను ఇచ్చారు. అంటే లేక్‌ని ఆనుకొని, లేక్ ఫోర్‌షోర్‌లో, లేక్ లోపల ఉండే భూములకు కూడా ప్రైవేట్ పట్టాలున్నాయి. లేక్స్‌ని బాగుచేద్దామన్నా, ఫెన్సింగ్ చేసి ప్రొటెక్టు చెయ్యాలన్నా ఈ శిఖం పట్టాలు పెద్ద సమస్యగా పరిణమించాయి. ఇటీవల ఒక కొత్త విధానాంలో ప్రైవేట్ శిఖం వాళ్లకు చాలా అట్రాక్టీవ్ పాలసీని తీసుకొని వచ్చాము. ఆ భూమిలో వారు వ్యవసాయం గానీ, నిర్మాణం గానీ చేయలేరు అలాగే మేము ఏమైనా చేద్దామా అంటే కూడా మమ్మల్ని అడ్డుకుంటున్నారు. ఆ ఉద్దేశంతోనే ఒక టి.డి.ఆర్ (Transferable Development Rights) పాలసీని తీసుకొచ్చాము. ఆ భూమిలో ఒక వ్యక్తి నిర్మాణం చేసుకుంటే ఎంత స్థలం వస్తుందో, దానికి రెండు రేట్లు 200 శాతం టి.డి.ఆర్‌ను ఇచ్చాము. దీని ద్వారా వేరే ఎవరికైనా అమ్ముకోవచ్చు, లేదంటే మరో చోట నిర్మాణం చేసుకునే విధంగా 200 శాతం టి.డి.ఆర్‌ను ఇచ్చాము. దాని వల్ల మంచి రెస్పాన్స్ వచ్చింది. శిఖం ల్యాండ్స్‌కు సంబంధించి కొంత మంది పెద్దలు ముందుకు వచ్చారు. టి.డి.ఆర్ పాలసీతో ఈ సమస్యను పరిష్కారించవచ్చనే అభిప్రాయంతో ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అలాగే ఇండస్ట్రీయల్ ఏరియాలో సర్‌వేలేన్స్ పెట్టాలని కోరారు. జీడిమెట్ల, బాలానగర్ ప్రాంతంలోని పారిశ్రామిక వాడలన్నీ నేను వ్యక్తిగతంగా వెళ్లి చూసాను. జీడిమెట్ల, బాలానగర్ ఇంకా అన్ని చోట్ల పి.సి.బి, పోలీస్ శాఖ, జి.హెచ్.యం.సి కలిసి సంయుక్తంగా పోలీస్ అధికారులను సర్‌వేలేన్స్ కొరకు నియమించాలనే ఒక ఆలోచనతో ముందుకుపోతున్నాము. జి.హెచ్.ఎంసి నుంచి పి.సి.బికి నిధులు ఇస్తామన్నాము. ఇండస్ట్రీ కూడా సి.యస్.ఆర్‌లో కంట్రీబ్యూట్ చేస్తుంది. గౌరవ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాతో పాటు ఆరోజు వచ్చారు. వారు కూడా మా సి.డి.పి నిధుల నుండి కూడా ఇస్తామని చెప్పారు. ప్రత్యేక యంత్రాలు తెచ్చారు వాటి విషయం ఏమైందన్నారు. Amphibian Excavator లను తెచ్చాము, అవి హుస్సేన్ సాగర్‌లో డిప్లాయ్ చేశాం. వాటితోబాటు డీ విడింగ్ మెషిన్లు కూడా తెచ్చాము.

గుర్రపుడెక్కకు సంబంధించిన ప్రణాళిక గురించి అడిగారు. డొమెస్టిక్ సీవేజ్ రావడం వల్ల గుర్రపు డెక్క వస్తుంది. ఎన్ని సార్లు తొలిగించిన సీవేజ్ వస్తే మళ్లీ గుర్రపు డెక్క పెరుగుతుంది. హె.యం.డి.ఏలో 20 చెరువులు, జి.హెచ్.యం.సిలో 20 చెరువులు ఏవైతే తీసుకున్నామో ఆ చెరువుల్లో డొమెస్టిక్ సీవేజ్ ఇన్‌ఫ్లో లేకుండా అరికట్టగలిగితేనే ఆ సమస్యను పరిష్కరించవచ్చనే ఉద్దేశంతో ఆ కార్యక్రమం కూడా చేస్తున్నాము.

లక్ష్మణ్ గారు జి.ఒ.నెం.20 గురించి చెప్పారు. Relocation of industries, అంటే ఏవైతే కాలుష్య కారక పరిశ్రమలున్నాయో వాటిని తరలించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది, ఏమి

చేయబోతుంది అని అడిగారు. కాలుష్య కారక పరిశ్రమల తరలింపంటే సమస్య తరలింపు కాదు. హైదరాబాదులో ఉన్న సమస్యను తీసుకొని పోయి హైదరాబాద్ బయట పెట్టడం కాదు. సమస్య పరిష్కారానికి సమర్థవంతమైన యంత్రాంగాన్ని ముందు ఏర్పాటు చేసి కాలుష్య కారక ఇండస్ట్రీస్‌ను అక్కడికి తరలించవలసి ఉంటుంది. ఇందులో రెడ్ మరియు ఆరెంజ్ క్యాటగిరి ఇండస్ట్రీస్ ఉన్నాయి. హైదరాబాద్ నగరం ఔటర్ రింగ్ రోడ్డు లోపల రెడ్ మరియు ఆరెంజ్ క్యాటగిరి ఇండస్ట్రీస్ 1,2,3,4 యూనిట్లున్నాయి. వీటన్నింటికి సంబంధించి మొట్ట మొదటి దశలోనే తొమ్మిది స్థలాలు హైదరాబాద్ చుట్టూ, ఔటర్ రింగ్ రోడ్డు బయట గుర్తించాము. ముందుగా అందులో సి.ఇ.టి.పి (Common Effluent Treatment Plant) కట్టిన తరువాత పరిశ్రమలను తరలిస్తేనే లాభం ఉంటుంది, లేదంటే మనం కట్టే ప్రాంతంలోని ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బంది పడే అవకాశం ఉన్నది కాబట్టి ముందుగా ఈ మూడు నెలల లోపే 100 పరిశ్రమలను తరలిస్తున్నాము. హైదరాబాద్ ఫార్మాసిటిలో 400 బల్క్ డ్రగ్స్ ఫార్మా యూనిట్స్ ఏవైతే హైదరాబాద్ లోపల ఉన్నాయో వాటిని కూడా తరలించే ప్రణాళికలు రూపొందించాము. వాటికి Environmental Clearance రాగానే వెంటనే సి.ఇ.టి.పి నిర్మాణాన్ని ప్రారంభిస్తాం. తద్వారా 400 పరిశ్రమలను తరలించడానికి మనకు వెసులు బాటు ఉంటుంది. హైదరాబాదులో పారిశ్రామిక కాలుష్యం లేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ విషయంలో నేను గౌరవ సభ్యుల సహకారాన్ని కూడా కోరుతున్నాను. హైదరాబాద్ నగరం యొక్క నైసర్గిక భౌగోళిక స్వరూపాన్ని చూసినట్లయితే ప్రస్తుతం హైదరాబాదులో 54 నాలాలు ఉన్నాయి. ఈ 54 నాలాల నుంచి 90 శాతం హైదరాబాదులోని సీవేజ్ మూసీ నదిలోకి పోతుంది. ఈ మొత్తం నాలాల యొక్క డొమెస్టిక్ సీవేజ్ చూసినట్లయితే 1,400 యం.ఎల్.డి సీవేజ్ ప్రతిరోజు హైదరాబాదులో ఉత్పత్తి అవుతుంది. మన దగ్గర ప్రస్తుతం 710 యం.ఎల్.డికి ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉన్నది. హైదరాబాదు మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డ్ ఒక సివరేజ్ మాస్టర్ ప్లాను తయారు చేస్తుంది. అందులో భాగంగా ఎస్.టి.పి లు, మరియు నాళాల మీద డిసెంట్రలైజ్డ్ ఎస్.టి.పిలు 60 చోట్ల ప్రతిపాదించడానికి కారణం హైదరాబాద్ ఊరంతా మురికి, నల్లని నీరు ప్రవహిస్తూ అంబర్‌పేట్, నాగోల్‌లలో పెట్టిన ఎస్.టి.పిల్లో ట్రీటై మూసిలోకి మాత్రం శుద్ధమైన నీటిని వదలడం వల్ల లాభం లేదు కాబట్టి, ఈ ప్రతిపాదన తీసుకొచ్చాము. నిన్ననే ఒక సమావేశం కూడా జరిగింది. గతంలో 2012–13వ సంవత్సరంలో ఏదైతే కార్యాచరణ రూపొందించారో అది Jnnurm నివారణ పథకం క్రింద ఉండేది. ఇప్పుడు ఆ పథకం లేదు కాబట్టి డబ్బులు వెనక్కిపోయాయి. ఏవైతే 60 డిసెంట్రలైజ్డ్ ఎస్.టి.పిలు ప్రతిపాదిస్తున్నామో వాటిలో కొన్ని పి.పి.పి మోడ్‌లో, కొన్ని ప్రభుత్వమే ఖర్చు పెట్టి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. తద్వారా హైదరాబాదు నగర వాసులకు కూడా ట్రీటేడ్ వాటర్ చూపెట్టాలని ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాము.

డా.కె.లక్ష్మణ్ గారు ప్రస్థావించినట్టుగా సెప్టెంబర్ 2017 నాటికి హుస్సేన్ సాగర్‌లో బి.ఒ.డి (Biological oxygen Demand) లెవెల్స్ సంతృప్తికర స్థాయికి వచ్చాయని నేను చెప్పడమే కాకుండా EPTRI మరియు ఇతర సంస్థలు చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు ఒక అనుకోని సంఘటన జరిగింది. మన సెక్రటేరియట్ దగ్గర ఎన్.టి.ఆర్ మార్గ్‌లో ఉండే మెయిన్ సివరేజ్ పైప్ లైన్ అమీర్‌పేట దివ్యశక్తి అపార్ట్‌మెంట్స్ నుంచి రాజ్‌భవన్, లిబర్టీ మీదుగా క్రిందకి మురికిని తీసుకొచ్చే నాలా. అది 1.8 మీ డయాతో చాలా పెద్ద ఎత్తున మురికి నీరు తీసుకొచ్చే నాలా. దానికి అనుకోకుండా ఒక సింక్ హోల్ ఏర్పడి రోడ్డు కుంగి పోయి పగిలిపోయింది. అది 40 సంవత్సరాల క్రింద వేసిన పైప్ లైన్. దాని వల్ల గత్యంతరం లేని పరిస్థితుల్లో, అనివార్యంగా ఆ సీవేజ్ మొత్తాన్ని హుస్సేన్ సాగర్‌లోకి మళ్లించ వలసి వచ్చింది. ఆ పైప్ లైన్ రిపేర్ చేసి, యథావిధిగా చేశాము. గత సంవత్సరం సెప్టెంబర్,2017లో సంతృప్తికరంగా ఉన్న బి.ఒ.డి లెవల్స్ ఈ సీవేజ్ మళ్లించినందు వల్ల హుస్సేన్ సాగర్ చెడి పోయింది. ఇప్పుడు కొత్తగా పిలిచిన గ్లోబల్ టెండర్స్‌కి మార్చి 29,2018 ఆఖరి రోజు. గ్రీన్ ఆల్గే వల్ల ఏదైతే స్టెంచ్, దుర్గంధం వస్తుందో దాన్ని ఎండకాలం నాటికి హుస్సేన్ సాగర్‌లో లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

**10.30 ఉ.** హైదరాబాదు నగరంలో ఉన్న పరిస్థితి ఏమిటంటే, రోడ్లు త్రవ్వలేము. పెద్దపెద్ద పైపులైన్లు ఉన్న చోట రోడ్లు త్రవ్వితే ట్రాఫిక్ ఇబ్బంది అవుతుంది. అందుకే సిఐపిపి అనే టెక్నాలజీని కూడా తీసుకొచ్చాము. క్యూర్‌డిన్‌ప్లేస్ ఇన్ ప్లేస్ పైప్ అనే టెక్నాలజీని ఎన్‌టిఆర్ మార్గ్‌లో అమలు చేశాము. తద్వారా ఉన్న పైపులను కొత్తగా త్రవ్వకుండా, ఉన్న పైపునే బందోబస్తుగా, మళ్లీ మరో 30, 40 ఏళ్లు బాగా ఉండేట్లు ఆ పైప్‌లైన్ యొక్క లైనింగ్‌ను బలోపేతం చేస్తున్నాము. సిఐపిపి టెక్నాలజీని వాడుతున్నాము. హైదరాబాదులో మొత్తం 120కిలోమీటర్ల సివరేజ్ ట్రంక్ మెయిన్స్ ఉన్నాయి. వాటన్నింటిలో చేయాలంటే కొద్దిగా ఎక్స్‌పెన్సివ్ కాబట్టి, మనం నార్మల్‌గా ఒక పైపును మారిస్తే ఎంత ఖర్చు అవుతుందో, దానితో పోలిస్తే దాదాపు 20,30 శాతం ఎక్స్‌పెన్సివ్. కాకపోతే రోడ్లు త్రవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేయడానికి ఆస్కారం ఉన్నది కాబట్టి ప్రయోగాత్మకంగా ఒక కిలోమీటర్ల వరకు దీన్ని పూర్తి చేశాము. మిగతా మార్గాన్ని కూడా చేసే ఆలోచనలో ఉన్నాము. హుస్సేన్ సాగర్‌ను తప్పకుండా శుద్ధీకరిస్తామని మాట ఇచ్చాము, దాని విషయంలో చాలా ఆలోచన

చేశాము. ఒకదశలో మొత్తం హుస్సేన్ సాగర్‌ను డ్రైన్ అవుట్ చేసి, నీళ్లు మొత్తం ఖాళీ చేయించాము. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా సమీక్షించారు. మొత్తం నీరంతా క్రిందకు డ్రైన్‌అవుట్ చేసి, దాన్ని ఏమైనా ఒక్కటేసారి ఫ్రెష్ వాటర్‌తో నింపితే బాగుంటుందనే ఆలోచన చేశాము. కానీ, దురదృష్టం ఏమంటే మీరు చెప్పింది మ్యాన్‌మేడ్ కలామిటీ అన్నారు. అది వాస్తవం. ఎందుకంటే, కేవలం డొమెస్టిక్ సివరేజ్ కాదు, ప్రతి సంవత్సరం వినాయక నిమజ్జనం వచ్చిందంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఉన్న వేలాది విగ్రహాలు అందులోనే వేస్తున్నారు. "క్లే గణేష" అని ప్రమోట్ చేస్తున్నాము. సెప్టెంబర్‌లో, ఆగస్టులో గణేష్‌చతుర్థి ఉంటే, వచ్చే సంవత్సరాన్ని టార్గెట్ పెట్టుకొని ఈ సంవత్సరం డిసెంబర్‌లోనే ప్రయత్నం ప్రారంభించాము. ధూల్‌పేట ప్రాంతంలో గణేష్ విగ్రహాలను తయారు చేసే తయారీదారులు ఎవరైతే ఉంటారో వాళ్లకు ప్రత్యేకంగా ఎన్‌జిఓలను పెట్టి కౌన్సిలింగ్ ఇచ్చి మట్టి విగ్రహాలను తయారు చేయించే ప్రయత్నం చేస్తున్నాము. తద్వారా ఒక వేళ విగ్రహాలను నిమజ్జనం అక్కడే చేయాల్సి వస్తే, మట్టి విగ్రహాలు చేస్తే కాలుష్యం కూడా తగ్గుతుందని ఒక ప్రయత్నం చేస్తున్నాము. గణేష్‌ఉత్సవ సమితి నిర్వాహకులతో కూడా మాట్లాడాము. 20 డీసెంట్రలైజ్డ్‌గా కూడా వినాయక్ సాగర్లను కూడా నిర్మాణం చేశాము. తద్వారా హుస్సేన్ సాగర్ మీద లోడ్ తగ్గాలి. హుస్సేన్ సాగర్‌లో వచ్చే కాలుష్యకారకాలు ఏ రూపంలో ఉన్నా వాటిని మనం ఖచ్చితంగా అడ్డుకట్టవేయాలనే ప్రయత్నం సిన్సియర్‌గా చేశాము. తప్పకుండా హుస్సేన్‌సాగర్ శుద్ధీకరణ విషయంలో ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ముందుకుపోతున్నది. ఆ విషయంలో అనుమానం అవసరం లేదు. ఎఫ్‌టిఎల్ లిమిట్స్ అడిగారు. పిసిబిని బలోపేతం చేయమన్నారు. బహుశ నేను మొట్టమొదటి ఇండస్ట్రీస్ మంత్రిని అనుకుంటా లక్ష్మణ్ గారూ. పిసిబి వారితో సమావేశం పెట్టి,300మంది బల్క్ డ్రగ్స్ కెమికల్ కంపెనీల సిఇఓలను పిలిచి, మీరు ఇండస్ట్రీని ప్రమోట్ చేయాలి, పర్యావరణ హితంగా పరిశ్రమ ఉండాలే తప్ప పర్యావరణాన్ని ధ్వంసం చేసే విధంగా ఉంటే ఒప్పుకునేది లేదు. మూసివేస్తామని చెప్పాము. 13పరిశ్రమలను మూసివేయించడం జరిగింది. సభ్యులు ఇంకా చాలా విషయాల గురించి అడిగారు. నగర శాసనభ్యులతో సమావేశం పెట్టమని ప్రభాకర్‌గారు కూడా కోరారు. ప్రత్యేకంగా లేక్స్ మీద సమావేశం పెట్టమన్నారు. మాకు అభ్యంతరం లేదు. సమావేశాలు ముగిసిన తర్వాత అంటే రేపటితో సమావేశాలు ముగుస్తున్నాయి. సమావేశాలు ముగిసిన వెంటనే, మీరు పెట్టమంటే, రేపు సమావేశాన్ని ఏర్పాటు చేయడానికైనా నాకు అభ్యంతరం లేదు.

پاشاہ قادری صاحب نے میر عالم ٹینک کے بارے میں پوچھا۔میر عالم ٹینک کے کام کو مرحلہ اول میں لیا جا رہا ہے۔جیسا کہ 20 lakes کے بارے میں ابھی میں نے آپ کو بتایا،ان میں اگر میر عالم ٹینک بھی شامل ہے،تو ہم اس کو ضرور کریں گے۔

లక్ష్మణ్‌గారు, హుస్సేన్‌సాగర్ డైవర్షన్‌కు సంబంధించి అడిగారు. డైవర్షన్‌విషయంలో ఇందాక నేను చెప్పినట్లు రూ.60కోట్లతో ఐ అండ్ డి కట్టి, క్రిందకు అశోక్ నగర్ మీదగా అంబర్‌పేట్ వైపుకు తీసుకెళ్లి అంబర్‌పేట్‌లో ట్రీట్ చేస్తున్నాము. ఆ ప్రక్రియ పూర్తి అయింది. డ్రై వెదర్ ఫ్లోలో ఇబ్బంది లేదు. కానీ, వెట్ వెదర్ ఫ్లోలో కొంచెం ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది కాబట్టి అడ్వాన్స్‌గానే మాన్‌సూన్‌కు సంబంధించి ప్లాన్ చేస్తున్నాము. రేపటి సమావేశంలో నేను మీ ముందు అన్ని వివరాలు పెడతాను.

(బిజెపి శాసనసభ్యుడు డా.కె.లక్ష్మణ్ చే అంతరాయం)

రూ.22కోట్లతో పనులు చేస్తాము. అక్కడైతే ట్రెంచ్‌లెస్ అక్కర్లేదు. ఆ పైపులైను మార్చాల్సి ఉన్నది. వివేక్‌గారు అడిగినట్లు, కొన్ని చెరువుల రికార్డులకు సంబంధించి ముఖ్యంగా టోపోషీట్స్ సరిగా లేవన్నారు. రేపటి సమావేశంలో తప్పకుండా రెవెన్యూ యంత్రాంగం, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి కలెక్టర్లను కూడా ఆహ్వానిస్తాము. రెవెన్యూ ఇరిగేషన్ మరియు జి.హెచ్.ఎం.సి. ఆధ్వర్యంలో ఒక సంయుక్త కార్యాచరణను రూపొందించి దీన్ని పరిష్కారం చేస్తాము. కృష్ణారావుగారు కొన్ని శిఖం లాండ్స్, ముఖ్యంగా ఐడియల్ చెరువుల గురించి అడిగారు. ఈ సందర్భంగా మరొక విషయాన్ని గౌరవసభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. లేక్ ప్రొటెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేశాము. దానికి ప్రస్తుతం మెట్రోపాలిటన్ కమిషనర్ ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రత్యేకంగా ప్రభుత్వం నిన్ననే మరో నిర్ణయం కూడా తీసుకున్నది. ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని ఇప్పుడు జి.హెచ్.ఎం.సిలో ఉన్నారు. వారు అడిషనల్ కమీషనర్ స్థాయిలో ఉన్నారు. ప్రత్యేకంగా అన్ని లేక్స్, మూసీకి సంబంధించి ప్రత్యేకంగా ఐ.ఎ.ఎస్ అధికారిని కూడా నియమిస్తున్నాము. తద్వారా అన్ని విభాగాలతో కోఆర్డినేట్ చేయడానికి అవకాశం ఉన్నది. భవిష్యత్‌లో చెరువులు ఆక్రమణకు గురి కాకుండా కొత్తగా 150 మందికి యూనిఫామ్స్ ఇచ్చి వారికి లాఠీ, సీటీంని కూడా ఇచ్చి లేక్ ప్రొటెక్షన్ పేరిట వారిని కూడా నియమించబోతున్నాము. అందులో ఎక్స్–సర్వీస్‌మెన్‌ను కూడా తీసుకుంటున్నాము. జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో 150 మందిని నియమించి తద్వారా ఫర్దర్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ కాకుండా భవిష్యత్‌లో దాన్ని కూడా నివారిస్తామని తెలియజేస్తున్నాను. ప్రభాకర్‌గారు నల్లచెరువు ఇంకా ఇతర ఆరు చెరువుల గురించి కూడా అడిగారు. వాటికి సంబంధించి రేపటి సమావేశంలో తప్పకుండా కార్యాచరణ ప్రకటిస్తాము. మీ సంతృప్తికర స్థాయికి అన్నీ చేయలేకపోవచ్చు. కానీ, సంతృప్తికర స్థాయికి హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ సుందరీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మరొకసారి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Question No.3487 Dy.Chief Minister

## కార్పోరేట్ పాఠశాలలు మరియు కళాశాలలచే నిబంధనల ఉల్లంఘన

*ప్రశ్న నెం.82( 3487)

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో శ్రీచైతన్య, నారాయణ టెక్నో, చైనా డేస్కాలర్ల పాఠశాలలు వంటి ప్రైవేటు పాఠశాలల సంఖ్య ఎంత;

ఆ) వాటిలో అనుమతులు ఉన్న పాఠశాలల సంఖ్య ఎంత;

ఇ) శ్రీచైతన్య, నారాయణ డేస్కాలర్లు, నైవాసిక కళాశాలల సంఖ్య ఎంత;

ఈ) వాటిలో అనుమతులు వున్న కళాశాలల సంఖ్య ఎంత;

ఉ) ప్రమాణాల ప్రకారం వసూలు చేయవలసిన రుసుము మొత్తం ఎంత; ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజు మొత్తం ఎంత;

ఊ) అధిక ఫీజులను వసూలు చేస్తున్న అట్టి కళాశాలలపై తీసుకున్న చర్య ఏమిటి?

**ఉప ముఖ్యమంత్రి (విద్య శాఖ) (శ్రీ కడియం శ్రీహరి):–** అ) & ఆ)

| వరుస సంఖ్య | పాఠశాల పేరు | 2017-18 యుడైస్ఇ ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల సంఖ్య | 2017-18 సం.నికి నమోదు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | శ్రీచైతన్య | 104 | 54129 | |
| 2. | నారాయణ | 54 | 26463 | |
| 3. | చైనా డేస్కాలర్ పాఠశాలలు | 0 | 0 | అటువంటి పేరుతో ఎటువంటి పాఠశాలలు పని చేయడంలేదు. |

ఇ) రాష్ట్రంలో 71 శ్రీచైతన్య, 86 నారాయణ జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నాయి.

ఈ) ఈ జూనియర్ కళాశాలలకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ విద్యా మండలి (టిఎస్‌బిఇఇ) అనుమతులను జారీ చేసింది. అయినప్పటికీ హాస్టళ్ల నడపడానికి ఎటువంటి అనుమతులను ఇవ్వడం లేదు. అయితే ప్రస్తుతం (బాలల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమీషన్ (ఎన్‌సిపిసిఆర్) జారీ చేసిన విద్యా సంస్థల హాస్టళ్ల కోసం నియంత్రణ మార్గదర్శకాల ఆధారంగా 2018-19 విద్యా సంవత్సరం నుండి మొట్టమొదటిసారిగా టిఎస్‌బిఇఇ ఈ హాస్టళ్లలోని సౌకర్యాలను క్రమబద్ధీకరిస్తుంది.

ఉ) 30-04-1997 తేదీగల విద్యా (సిఇ.II.1) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.102 ప్రకారం, ప్రభుత్వం జూనియర్ కళాశాలల ట్యూషన్ ఫీజును నిర్ధారించింది. 2013-14లో ఇంటర్మీడియెట్ విద్యా కమీషనర్ (సిఐఇ) జారీ చేసిన చివరిసారిగా పెంచిన రేటు ప్రకారం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరానికి ట్యూషన్ ఫీజు రూ.1760/- కాగా రెండవ సంవత్సరానికి ఇది రూ.1940/-లు. అయితే, హాస్టల్ సౌకర్యాలు, స్టేషనరీ, పోటీ పరీక్షల కోసం అదనపు కోచింగ్ మొదలైన వాటి కోసం వారు ఫీజులను వసూలు చేస్తారు. ఈ ఫీజు, ట్యూషన్ ఫీజులో భాగం కాదు. ఈ కళాశాలల కోసం ప్రస్తుతమున్న ట్యూషన్ ఫీజును విశ్లేషించడానికి మరియు వారి సిఫారసులను అందించడానికి ప్రభుత్వం 24-03-2016 తేదీగల ఉన్నత విద్యా (ఐఇ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.5 ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయం పురోగతిలో వుంది.

ఊ) నిఘా, అమలు శాఖ నివేదికల ప్రకారం మంజూరైన విద్యార్థులకు మించి విద్యార్థులను అధికంగా చేర్చుకోవడం, ప్రభుత్వం నిర్ధారించిన ఫీజులు కాకుండా వేరే ఫీజులను వసూలు చేయడానికి సంబంధించి కొన్ని అతిక్రమణలు జరిగాయి. దీని నిమిత్తం టిఎస్‌బిఇఇ నియమావళి ప్రకారం శ్రీచైతన్యపై 1,04,14,000/-లు (రూపాయలు 1.04 కోట్లు), నారాయణపై రూ.62,72,000/-ల (రూపాయలు 62.72 లక్షలు) జరిమానాను విధించి, ఆ ప్రకారంగా మొత్తాలను వసూలు చేయడమయింది. ఈ సంస్థల అనుబంధ గుర్తింపును జరిమానాలను చెల్లించి, అతిక్రమణలను సరిదిద్దిన తరువాత మాత్రమే పొడిగించడమయింది.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):–** అధ్యక్షా, శ్రీ చైతన్య, నారాయణ, గాయత్రి, ఎన్ఆర్ఐ విద్యాసంస్థలతో పోటీ తట్టుకోవడానికి మళ్లీ చైతన్య నుంచి చై, నారాయణ పేరులో నుంచి నా, రెండు కలిపి 'చైనా' బ్యాచ్‌లు తీసుకొస్తున్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని, దాదాపు 20 సంవత్సరాల నుంచి పుట్టగొడుగుల్లా ఈ స్కూళ్లు కాలేజీలను పెట్టి గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు. జిల్లాల వారీగా ఏజెంట్లను పెట్టుకొని, మండలాల్లో ఎవరైనా స్కూల్ 1st కాలేజీ 1st వస్తే వాళ్లను తీసుకొనివచ్చి ఈ కాలేజీల్లో జాయిన్ చేయాలి. ఆల్‌రెడీ, హైయస్ట్ క్వాలిఫికేషన్ ఉన్న విద్యార్థులు కాబట్టి ర్యాంకులు వస్తాయి. ఈ ర్యాంకుల వచ్చినవారి పేర్లను, టీ.వీల్లో, పేపర్లల్లో పేజీలు, పేజీలు అడ్వర్టైజ్‌మెంట్లు వేయిస్తున్నారు. మామూలు కూలీ పని చేసే వాళ్లు కూడా ఆ అడ్వర్టైజ్‌మెంట్లను, ఆ టీ.వీ యాడ్లు చూసే విధంగా, మీ పిల్లలు డాక్టర్లు కావాలన్నా, ఇంజనీర్లు కావాలన్నా ఫలానా పాఠశాలలో గానీ ఫలానా కళాశాలలో గానీ చదుకుంటేనే బాగుపడతారనే భ్రమలు కలిగిస్తున్నారు.

10.40 ఉ. లేకపోతే బాగుపడడు అనే భ్రమతో ఉంటున్నారు. ప్రతి ఊరిలో వాళ్లను అడగండి, ప్రతి పట్టణంలో వాళ్లను అడగండి. తప్పనిసరి పరిస్థితులలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ స్కూల్స్‌లో, కాలేజీలలో జాయిన్ చేయిస్తున్నారు. చిన్న, చిన్న రూములలో వందల మందిని చదివిస్తున్నారు. అక్రమంగా హాస్టళ్లను నడుపుతున్నారు. జిల్లా కేంద్రాలలో చదువుకున్నటువంటి వారికి ఉద్యోగాలు రాకపోవడంతో, మేమే పది మందికి ఉద్యోగాలిస్తామని, వాళ్లంత వాళ్లు, ఒక స్కూల్‌ని, ఒక కాలేజీని పెట్టుకున్నారు. ఈ యాజమాన్యం, అందులో పనిచేసే లెక్చరర్స్‌కి, మేము యాభై వేలు ఇస్తాము, ఇరవై వేల రూపాయలిస్తామని పాకేజీ పెట్టి, వారిని వీళ్ల కాలేజీలకు, స్కూల్స్‌కి తెచ్చుకుంటున్నారు. చివరికి కాలేజీ పెట్టుకున్నవాళ్లు, స్కూల్స్ పెట్టుకున్న వాళ్లు వాటిని మూసేసి వీళ్ల దగ్గరకు వచ్చి పనిచేసే దుస్థితి వచ్చింది. విద్యావ్యవస్థలో మార్పు తేవడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో రెసిడెన్షియల్ స్కూల్స్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని, బీసి రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేశారు. విద్యా వ్యవస్థలో మార్పు తేవడానికి అనేక రకాల పథకాలను తెస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్న రకం బియ్యంతో అన్నం పెట్టడం వంటివి కావచ్చు ఈ విధంగా అన్ని రకాలుగా మార్పులు తెస్తున్నారు. ఈరోజు పెరుగుతున్న జనాభాకు అవి సరిపోవు. అన్నీ చేయాలంటే సమయం సరిపోదు అధ్యక్షా. తెలంగాణ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి గారు ఒక్క జూనియర్ కాలేజీకి కూడా పర్మిషన్ ఇవ్వలేదు. ఇది చాలా గొప్ప నిర్ణయం. కొన్ని కాలేజీలకు ఫైన్ వేశారు. రెండు కోట్ల రూపాయలు ఇంతవరకూ ఎవరూ వసూలు చేయలేదు. కాలేజీలను ఏర్పాటు చేయాలంటే వివిధ రకాల పర్మిషన్స్ కావాలి. బిల్డింగ్స్‌కి కన్స్‌ట్రక్షన్ పర్మిషన్ ఉండాలి. స్కూల్స్‌కి, కాలేజీలకి గ్రౌండ్ కావాలి. మంచి వాతావరణం కావాలి. ఈరోజు ఎక్కడైనా హైదరాబాదులో ఉన్నటువంటి ఈ కాలేజీలలో ఆ విధంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయా? ఒక వ్యాపారంగా విద్యను మార్చారు. చాలా మంది భూములను అమ్ముకొని, బంగారాన్ని అమ్ముకొని, అప్పులు చేసి ఈ స్కూళ్లలో, కాలేజీలలో చదివిస్తున్నారు. నా నియోజకవర్గంలో నాగేందర్ అని మా మిత్రుడు ఫీజు నిమిత్తం ఎనభై వేల రూపాయలు చెల్లించాడు. ఇంకా పది వేల రూపాయలు బాకీ ఉన్నందున ఆయన పిల్లవాడికి హాల్ టికెట్ ఇవ్వలేదని నా దగ్గరకు ఏడ్చుకుంటూ వచ్చాడు అధ్యక్షా. యాజమాన్యానికి ఫోన్ చేద్దామంటే ఎవరికి చెయ్యాలో తెలియదు. ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, ఏజీఎం, జీయం, రీజనల్ మేనేజర్, జోనల్ మేనేజర్ ఈ విధంగా రకరకాల పేర్లతో యాజమాన్యం ఉంటున్నారు. ఈయన్ని అడిగితే ఆయన్ని అడగమంటారు, ఆయన్ని అడిగితే ఈయన్ని అడగమంటారు. అసలు ఎవరికి చెప్పాలో తెలియదు. దీనిని ఏ విధంగా నియంత్రణ చెయ్యాలి? విచిత్రమైన పరిస్థితి ఉంది. తెలంగాణ మొత్తంలో ఈ దుస్థితి ఉంది. వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. నార్మ్స్ ప్రకారం, ఫస్ట్ ఇయర్‌లో కాలేజీ ఫీజు రూ.1740/–, సెకెండ్ ఇయర్‌లో రూ.1960/– చెల్లించాలి. ఏ ఒక్క కాలేజీలో అయినా ఇలా వసూలు చేస్తున్నారా? ఈరోజు ముప్పై అయిదు వేల రూపాయల నుండి మూడున్నర లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. పదిహేడు వందల రూపాయలెక్కడ, మూడున్నర లక్షల రూపాయలు ఎక్కడ, అధ్యక్షా? మంత్రి గారు స్కూల్ పిల్లల గురించి, కాలేజీల సంఖ్య గురించి చెప్పారు. కాలేజి విద్యార్థుల సంఖ్య ఎంత అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఫస్ట్ ఇయర్‌కి సంబంధించి ఎంత మంది విద్యార్థులున్నారు? సెకెండ్ ఇయర్‌కి సంబంధించి ఎంత మంది ఉన్నారు?

అధ్యక్షా, ఒక్క అయ్యప్ప సొసైటీలోనే యాభై కాలేజీలున్నాయి. అయ్యప్ప సొసైటీలో ఏ విధమైన కట్టడాలకు పర్మిషన్ లేదని ప్రపంచం మొత్తం తెలుసు. ఒకే ఒక చిన్న ప్రాంతంలో పర్మిషన్లు లేనటువంటి బిల్డింగ్స్‌లో యాభై కాలేజీలున్నాయంటే, తెలంగాణ మొత్తంలో ఎన్ని కాలేజీలున్నాయి? బోర్డులు కూడా అవసరం లేదు. బిల్డింగ్స్ ఖాళీగా ఉంటే చాలు, వీళ్లు క్లాసులు నిర్వహిస్తారు అధ్యక్షా. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ స్కూల్స్‌లో, కాలేజీలలో చదివిస్తే తప్ప బాగుపడరని, ఒక స్టేటస్ సింబల్ లాగా అనుకొని ఈ స్కూల్స్‌లో, కాలేజీలలో జాయిన్ చేస్తున్నారు. అయ్యప్ప సొసైటీ గురించే ఎందుకు చెబుతున్నానంటే, అక్కడ బిల్డింగ్స్‌కి పర్మిషన్స్ లేవు. నేను వేరే బిల్డింగ్స్ పేరు చెబితే, అక్కడ పర్మిషన్ ఉందని వీళ్లు చెబుతారు. అయ్యప్ప సొసైటీలోనే యాభై బిల్డింగ్స్ ఉన్నాయి. అసలు వారికి కాలేజీలను, స్కూల్స్‌ని నడపడానికి పర్మిషన్ ఎట్లా ఇచ్చారు? అవి ఏ విధంగా కొనసాగుతున్నాయి? హాస్టల్స్‌కు పర్మిషన్ లేదని చెప్పారు. ప్రతి కాలేజీలో హాస్టల్స్ ఉన్నాయి. అక్కడక్కడా హాస్టల్స్‌లో ఉరిపోసుకున్నారని, పై నుండి కిందకి దూకారని ఈ విధంగా రకరకాల కథనాలను మనం వింటున్నాము. మానసికమైన ఒత్తిడి పిల్లల్లో ఉంది. పిల్లలకు ఎలాంటి స్వేచ్ఛ లేదు. చదువు, మార్కులు అని చెప్పి హాలిడేస్‌లో కూడా పిల్లలను చదివిస్తున్నారు. వాళ్ల కాలేజీ ర్యాంకుల గురించి పిల్లలను రుద్దుతున్నారు. ఈ విధంగా పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యను, విద్య లాగ కాకుండా వ్యాపారంగా చేస్తున్నారు. దాని మీద ఏ విధమైన చర్య చేపడుతున్నారు? వీటిని నియంత్రించడానికి రెగ్యులేటర్ అథారిటీని నియమించారా? ఫీజులను నియంత్రించడానికి తిరుపతిరావు కమిటీని వేశారు. తిరుపతిరావు కమిటీ నివేదికను అమలుచేస్తారా లేక మరొక కమిటీని నియమిస్తారా? హైదరాబాదులో అన్ని స్కూల్స్ అయిపోయాయి. నెమ్మదిగా వీళ్లు జిల్లాలకు పాకుతున్నారు. ఇతర పేర్లతో జిల్లాలలో స్కూల్స్‌ని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ జనం భయపడుతున్నారు. మా దగ్గర పీహెచ్‌డి చదివిన వారు కొంతమంది కలిసి, మొత్తం డెబ్బై

స్కూల్స్‌ని, కాలేజీలను పెట్టుకున్నారు. వాళ్లు మా దగ్గరకి వచ్చిరు. సార్, కొత్త కాలేజీలు వచ్చాయని చెప్పారు. ఒకే కాలేజీ కదా వచ్చిందని నేను అంటే, లేదు సార్ ఒక కాలేజీ వచ్చింది, నిజమే, అదే కాలేజీ వంద శాఖలు అవుతాయన్నారు. మేము మంచిగా చదువు చెబుతున్నాము, మంచి చదువు విద్యార్థులకి అందిస్తున్నప్పటికీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఆ స్కూల్‌లోనే, ఆ కాలేజీలోనే చేర్పిస్తామంటున్నారని చెబుతున్నారు. ఆ కాలేజీలను జిల్లాలకు విస్తరించకుండా చూడాలి.

అధ్యక్షా, కాలేజీ విద్యార్థుల సంఖ్యను తెలియజేయాలి. హనువాడలోని జూనియర్ కాలేజీకి మేము స్థలం ఇచ్చాము. గత సంవత్సరం మంత్రి గారు కూడా మాట ఇచ్చారు. హనువాడలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చెయ్యాలి. మా జిల్లాలో పేదవాళ్లు చాలా మంది ఉన్నారు. మండలానికొక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసి మంచి ప్రణాళికతో చాలా బిల్డింగ్స్‌ని శాంక్షన్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించారు. కాబట్టి మండలానికొక కాలేజీని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. హనువాడలో జూనియర్ కాలేజీని ఎప్పుడిస్తారని అడుగుతున్నాను. అదే విధంగా మా పాలమూరు యూనివర్సిటీకి సంబంధించి అనేక కోర్సుల గురించి అడిగాము. అక్కడ కొన్ని కోర్సులు మాత్రమే ఉన్నాయి. కడపలోని యూనివర్సిటీకి వందల కోట్ల రూపాయలతో బిల్డింగ్స్‌ని నిర్మించారు. మా యూనివర్సిటీకి రెండు, మూడు కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారు. మొన్న మా ముఖ్యమంత్రి గారు అరవై కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ సంవత్సరం కూడా ఎక్కువ ఇచ్చారు. యూనివర్సిటీ అంటే జర్నలిజం, ఫోటోగ్రఫి వంటి కోర్సులు కూడా ఉండాలి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):-** అధ్యక్షా, పాఠశాలలు, కళాశాలలు నడుస్తున్నాయంటే, అవి తమ లక్ష్యాన్ని సాధిస్తున్నాయంటే, అక్కడున్నటువంటి విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారంటే ప్రధానంగా టీచర్ల కృషి, టీచర్లు, లెక్చరర్ల విశేషమైన కృషి అదే విధంగా సిబ్బంది కూడా విపరీతమైన కష్టం పడుతూ ఆ సంస్థ వెలుగొందే విధంగా వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఉన్నటువంటి టీచర్ల జీతభత్యాలు చాలా తక్కువగా ఉన్నాయని మనవిచేస్తున్నాను. ఈ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు సంబంధించిన ఆదాయంలో యాభై శాతం మేరకు టీచర్ల జీతభత్యాలకు ఖర్చుపెట్టాలని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 లో జారీచేయబడిన జీఓ ఎంఎస్ నెం.1, లో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. దానితోపాటు ఇంకొక పదిహేను శాతం డబ్బు, పీఎఫ్, ఈఎస్ఐకి సంబంధించి ఖర్చుపెట్టాలని సదరు జీఓ తెలియజేస్తుంది. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఆ జీఓను అమలుజరపడం లేదని నేను మీ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. దాన్ని అమలు చేసి టీచర్ల యొక్క హక్కులని కాపాడాలని తెలియజేసుకుంటున్నాను.

10.50 ఉ.

**శ్రీ ఆర్.కృష్ణయ్య(ఎల్.బి.నగర్):-** అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఒకవైపు విద్యార్థులను, మరోవైపు విద్యార్థుల తలిదండ్రులను, సమాజాన్ని పీల్చిపిప్పి చేస్తున్న అంశం. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదే విధంగా అప్పులపాలై విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ కళాశాలలను, ఈ ఫీజులను కంట్రోల్ చేయాలని ముఖ్యమంత్రి గారు అనేకసందర్భాల్లో చెప్పడం జరిగింది. ఈ మధ్య కాలంలో విచ్చలవిడిగా కాలేజీలను ఎక్స్‌టెండ్ చేసుకుంటూ విపరీతంగా ఫీజుల్ని పెంచుతున్నారు. ర్యాంకులు వచ్చిన వెంటనే విద్యార్థుల దగ్గరకు వెళ్లి ఉచిత విద్యను అందిస్తామని చెబుతూ అనేక ఆశలు, భ్రమలు కల్పిస్తూ, స్వర్గం సృష్టిస్తామని చెబుతూ జాయిన్ చేసుకున్న తరువాత ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు.

రైతుల ఆత్మహత్యలకు కూడా కార్పొరేట్ కళాశాలలు ఒక కారణమే. వీరందరూ గొప్పలకు పోయి లక్షల రూపాయలు అప్పులు చేసి వారి పిల్లల్ని కార్పొరేట్ కళాశాలలో జాయిన్ చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలలో ప్రచారమే తప్ప అక్కడ సృజనాత్మకమైన, గుణాత్మకమైన విద్య లేకుండా కేవలం బట్టీ చదువులు చదివిస్తున్నారు. కావున, వీటిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి. అదేవిధంగా ఒక యాజమాన్యం క్రింద ఒకే కళాశాల ఉండాలి అనే విధానంలో మనం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ కళాశాలల్లో బట్టీ చదువులు చదివిస్తున్నందున విద్యా శాఖ ద్వారా వీటిపై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా రెసిడెన్షియల్ సిస్టమ్‌ని తీసేయాలి. ఒక్కో కళాశాలలో 30 వేల నుంచి మూడు లక్షల వరకు ఫీజులు ఉన్నాయి. రెసిడెన్షియల్ కళాశాలల్లో అయితే లక్ష నుంచి ఐదు లక్షల వరకు ఫీజులు ఉన్నాయి.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ కడియం శ్రీహరి (ఉపముఖ్యమంత్రి (విద్యా):-** అధ్యక్షా, 2017-18వ విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం మన రాష్ట్రంలోని శ్రీచైతన్య, నారాయణ జూనియర్ కళాశాలల్లో 1,24,344 మంది విద్యార్థులు చదువుతున్నారని సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా ఒక్క చైతన్య జూనియర్ కళాశాలకు గానీ, ఒక్క నారాయణ జూనియర్ కళాశాలకు గానీ అనుమతులు ఇవ్వలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం నడుస్తున్న జూనియర్ కాలేజీలన్ని గత ప్రభుత్వాల్లో అనుమతులు తెచ్చుకుని నడుస్తున్నవే. ప్రైవేటు జూనియర్ కళాశాలలని ప్రోత్సహించాలనే ఉద్దేశం లేనందున ఏ ఒక్క జూనియర్ కళాశాలకు అనుమతులు ఇవ్వలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీరు ఇబ్బడిముబ్బడి అడ్వర్టైజ్‌మెంట్స్ ఇస్తూ ప్రచారం చేసుకుని ఎక్కువ మంది విద్యార్థులను వారు జాయిన్ చేసుకుంటున్నారని తెలిసి ఇంటర్మీడియట్‌లో మార్కుల సిస్టమ్‌ని తీసేసి గ్రేడింగ్ విధానాన్ని కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ప్రవేశ పెట్టడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

గత సంవత్సరం వేసవి కాలంలోనూ రెగ్యులర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, వేసవిలోనూ సెలవులు ఇవ్వకుండా హాస్టల్స్‌ని నిర్వహిస్తున్నారని తెలిసి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలోని 61 నారాయణ జూనియర్ కళాశాలలు, 50 శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు, 13 గాయత్రి జూనియర్ కళాశాలలు, 70 ఇతర ప్రైవేటు కళాశాలలు మొత్తంగా 194 ప్రైవేటు కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా దాడులు నిర్వహించడం జరిగింది.

పిల్లలకు సరైన బేసిక్ ఫెసిలిటీస్ కానీ, హాస్టల్స్‌లో కూడా సరిపోయే అన్ని బాత్‌రూమ్స్, టాయిలెట్స్ లేవనే ఆశ్చర్యకరమైన విషయాలు తెలియడం జరిగింది. గతంలో కేవలం జూనియర్ కళాశాలలకు మాత్రమే అనుమతులు తీసుకుని దానికి అటాచ్డ్‌గా అన్ అఫీషియల్‌గా హాస్టల్స్‌ని నడిపేవారు. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను నడిపించాలనేవారు జూనియర్ కళాశాలతోబాటు హాస్టల్‌కి కూడా అనుమతులు తీసుకోవాలని ఆ దాడుల తరువాత అన్ని ప్రైవేటు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలకు మేము క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

"నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్" ఇచ్చిన గైడ్‌లైన్స్ ఆధారంగా హాస్టల్స్‌ని ఏవిధంగా నడిపించాలని ఇన్‌స్ట్రక్షన్స్ తయారు చేసి, అన్ని కళాశాలలకు నోటీసులు పంపించడం జరిగింది. 2018–19వ సంవత్సరానికి సంబంధించి రెసిడెన్షియల్ కళాశాలలుగా పని చేయాలనుకునే ప్రైవేటు జూనియర్ కళాశాలలకు హాస్టల్స్ అటాచ్డ్‌గా ఉండాలంటే తప్పకుండా ఈ గైడ్‌లైన్స్ పాటించాలని, కళాశాల అఫ్లియేషన్‌కి వచ్చే సందర్భంలోనే హాస్టల్ పర్మిషన్‌కి కూడా అప్లై చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అన్ని అంశాలను ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాతనే ఈసారి కళాశాలకు అనుమతులు మంజూరు చేస్తామని కళాశాలలకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా కొన్ని ఇన్‌స్పెక్షన్ టీమ్స్‌ని నియమిస్తున్నాము. 29 మార్చి, 2018వ తేదీ ఇంటర్మీడియట్‌కి చివరి పనిదినం, రెగ్యులర్ క్లాసులు, పరీక్షలు అయిపోయిన తరువాత మళ్లీ ఎవరైనా ఏప్రిల్ 2వ తేదీ నుంచి సమ్మర్ క్లాసులను నడిపించినా, రెగ్యులర్ క్లాసెస్ నడిపించినా, వేసవి సెలవుల్లో విద్యార్థులను ఇంటికి పంపించకుండా హాస్టల్స్‌లో ఉంచుకున్నా, నియమ నిబంధనలను పాటించకుండా పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ఈ విధానంలో జేఈఈ, నీట్ కోచింగ్ ఇస్తున్నవాటికి మినహాయింపు ఇవ్వడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా ఫీజుల పెంపునకు ఎలాంటి అవకాశం కాని ఎలాంటి ఇన్‌స్ట్రక్షన్స్ కానీ ఇవ్వలేదు. ఫీజుల నియంత్రణలో భాగంగా ప్రైవేటు పాఠశాలలపై, కళాశాలలపై రైడ్స్ చేసి సిబ్బందికి సరిగ్గా జీతాలు ఇవ్వడం లేదని, మీ అకౌంట్స్ సరిగ్గా లేవని, ఆడిట్ కూడా చేయించుకోవడం లేదని చెబుతూ, సేకరించిన ఇతర సమాచారం మొత్తాన్ని క్రోడీకరించి వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది.

మేము ఆయా పాఠశాలలు, కళాశాలలకు నోటీసులు ఇచ్చిన తరువాత వారు, హైకోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రైవేటు పాఠశాలలకు, ప్రైవేటు జూనియర్ కళాశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. వీటిని నియంత్రిస్తున్న క్రమంలో కొంతమంది కోర్టుకి వెళ్లి స్టే ఆర్డర్స్ తెచ్చుకుంటున్నందున బియాండ్ లిమిట్స్‌లోకి వెళ్లలేక పోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీచైతన్య, నారాయణ, గాయత్రి, మరికొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలని నియంత్రించడానికి పెద్ద ఎత్తున బృందాలను ఏర్పాటు చేసి ఆయా కళాశాలకు పంపించి సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేస్తున్నాము. నియమ నిబంధనలని ఎవ్వరు అతిక్రమించినప్పటికీ వెనకడుగు వేయకుండా వారందరిపై చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, గత ప్రభుత్వాలు ప్రైవేటు విద్యా సంస్థలకు అనుమతులు ఇచ్చాయి. ఈ రోజు వాటిపై దాడులు చేసి నిర్ధారణకు వచ్చినందున కొన్ని విద్యా సంస్థలని అయినా క్యాన్సిల్ చేసినట్లైతే వారికి భయం ఉంటుంది. ఈ విధంగా కళాశాల గుర్తింపును రద్దు చేయకపోవడం వల్ల వారు జిల్లాలకు విస్తరిస్తున్నారు. కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున ఈ విషయమై హౌజ్ కమిటీని నియమించాలని కోరుతున్నాను.

ఏ కళాశాల అయినా నిబంధనల ప్రకారం ఫీజుల్ని వసూలు చేస్తున్నట్లైతే మీరు ఏది చెప్పినా చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. వందకు వంద శాతం వారు నిబంధనల ప్రకారం పని చేయడం లేదు. కావున, ఈ విషయమై హౌజ్ కమిటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా కొన్ని విద్యాసంస్థల గుర్తింపును రద్దు

చేయాలని కోరుతున్నాను. ఈ నాలుగైదు కాలేజీలు, ఎస్ఆర్ఐ లాంటి కాలేజీలు జిల్లాలకు విస్తరించకుండా చూడాలి. విద్యా సంస్థలకై జిల్లాల్లోని మావాళ్లు దరఖాస్తులు చేసుకున్నప్పుడు మేము చెప్పినా కూడా పని కాదు, ఫైలు కదలదు. కానీ ఈ సంస్థలు దరఖాస్తు పెట్టగానే డైరెక్టుగా పర్మిషన్ కూడా వచ్చేస్తుంది. అక్కడ ఏమి మతలబు జరుగుతుందో మాకు అర్థం కాదు. విద్యా వ్యవస్థల పని తీరుని మార్చడానికి ముఖ్యమంత్రి గారు కష్టపడి పని చేస్తున్నారు. ఇవ్వన్ని నియంత్రించకపోతే విద్యార్థులందరూ అవే పాఠశాలలకే పోవాల్సిన పరిస్థితి వస్తుంది. హనువాడలో కాలేజీని పెట్టేందుకు మేము ల్యాండ్ని ఇవ్వడంతోబాటు సంబంధిత ప్రపోజల్ని మంత్రి గారికి ఇవ్వడం జరిగింది.

**11.00 ఉ.** అదే విధంగా, మాది పేద జిల్లా కనుక, దేశంలోనే అక్షరాస్యత అత్యంత తక్కువ ఉన్న జిల్లా కనుక ఈ పాఠశాలలు, కళాశాలలు మా జిల్లాలో చాలా అవసరం. పాఠశాలలకు, కళాశాలలకు ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ కాలేజీల్లో ఎంత మంది చనిపోయారు, చనిపోయిన విద్యార్థుల సంఖ్య ఎంత, ఆయా యాజమాన్యాల పైన ఏమేమి కేసులు పెట్టారు, ఆ అధికారుల మీద ఏమేమి చర్యలు చేపట్టారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య (ఎల్.బి.నగర్):–** అధ్యక్షా, దీనిని అరికట్టడానికి, మేము గాని, శ్రీనివాస్ గౌడ్ గారు గాని ప్రభుత్వానికి మంచి సూచనలు ఇస్తున్నాము. డిగ్రీ అడ్మిషన్లకు ఏ విధంగా సెంట్రలైజ్డ్ చేశారో, అదే విధంగా ఇంటర్మీడియట్‌కి కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన ఎక్కువ ఫీజులు వసూలు చేయడమనేది తగ్గిపోతుంది. ఇంటర్మీడియట్ బోర్డు ఏ చర్యలు తీసుకున్నదో వాటిని కఠినంగా అమలు చేయండి. ఈ విధమైన చర్యలు తీసుకోవడం వలన సగం ఇబ్బందులు తొలగిపోతాయి.

**మిస్టర్ స్పీకర్:–** డెప్యూటి సి.ఎమ్. గారూ, ఈ విషయంలో కార్పోరేట్ కళావాలలు రూల్స్ అండ్ రెగ్యులేషన్లను అధిగమిస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు విశృంఖలంగా విజృంభిస్తున్నారనే భావన ఉంది.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, కొత్తగా జూనియర్ కళాశాలలను మేము మంజూరు చేయడం లేదు. జిల్లాలకు విస్తరించే ప్రశ్న ఏ విధంగా ఉత్పన్నమౌతుంది? మేము వచ్చిన తరువాత ఒక్క నారాయణ, ఒక్క శ్రీచైతన్య కళాశాలకు గాని అనుమతులు ఇవ్వలేదు. కాబట్టి, వాళ్లు జిల్లాలకు విస్తరించే సమస్యే ఉత్పన్నం కాదు. రెండవది, గత సంవత్సరం తనిఖీ చేశాము, నోటీసులు ఇచ్చాము. దాదాపు కోటి అరవై ఐదు లక్షల రూపాయల పెనాల్టీ కూడా ఆ రెండు కళాశాలల నుండి కలెక్ట్ చేశాము. మూడవది, మీరందరు చెప్పినట్టుగా, రెండవ తేదీ నుండి మళ్లీ తనిఖీలు చేస్తున్నాము. ఈ తనిఖీలో ఇప్పటికీ వాళ్లు నియమ నిబంధనలను, అతిక్రమించినట్లైతే, అఫిలియేషన్ రద్దు చేయడానికి కూడా వెనుకాడమనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సెంట్రలైజ్డ్ అడ్మిషన్ సిస్టమ్ తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. ఆ విషయాన్ని కూడా పరిశీలిస్తున్నాము. గత రెండు సంవత్సరాలుగా డిగ్రీ అడ్మిషన్లు అన్ని 'దోస్త్' ద్వారా సెంట్రలైజ్డ్ చేసి అడ్మిషన్లు చేశాము. అదే విధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేయగలమా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నాము. ఏ మాత్రం పాజిబిలిటి ఉన్నా సెంట్రలైజ్డ్ అడ్మిషన్లు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రైవేటు జూనియర్ కళాశాలలు గాని, డిగ్రీ కళాశాలలు గాని, గతంలో ఇబ్బడిముబ్బడిగా, పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చిన మాట వాస్తవమే. ఇప్పుడు వాటిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ విషయమై ప్రైవేటు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలకు కొంత కోపం ఉన్నది. అయినప్పటికీ విద్యా ప్రమాణాలు పెంచడానికి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి మాత్రమే మేము ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల కావాలని అడిగారు. దానిని పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నదులపై వంతెనలు

*ప్రశ్న నెం.16(3356)

సర్వశ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి (ఆర్మూర్), గంగుల కమలాకర్ (కరీంనగర్), పుట్టా మధుకర్ (మంథని) :– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని గోదావరి, కృష్ణ, మంజీర, మానేరు నదులపై చేపట్టిన వంతెనల సంఖ్య ఎంత, ఆ వివరాలేమిటి;

ఆ) సదరు వంతెనల కోసం అంచనా వ్యయం ఎంత;

ఇ) ఇప్పటి వరకు పూర్తయిన వంతెనల సంఖ్య ఎంత;

ఈ) మిగిలిన వంతెనల పనుల పురోగతి ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):–** అ) అవునండీ. రాష్ట్రంలోని గోదావరి, కృష్ణ, మంజీర, మానేరు నదులపై 11 వంతెనలను చేపట్టడమైంది. వీటిలో పంచగుడి, భద్రాచలం, బోర్నపల్లి వద్ద గోదావరి నదిపై మూడు వంతెనలు, నీరుకుల్ల, సదాశివపల్లి, మంథని–ఓడేడ్ రోడ్డుపై 19/6 కి.మీ. వద్ద ఖమ్మంపల్లి–భూపాలపల్లి రోడ్డుపై 3/8 కి.మీ. వద్ద మానేరు నదిపై నాలుగు వంతెనలు, బిర్కూరు, అన్నాసాగర్–పిట్లం యొక్క 3/8

నుండి 4/4 కి.మీ.లు వద్ద వెంకపల్లి వద్ద మంజీరా నదిపై మూడు వంతెనలను, సూర్యాపేట జిల్లా, మఠంపల్లి వద్ద కృష్ణానదిపైన ఒక వంతెనను చేపట్టడమైంది.

ఆ) పైన తెలిపిన వంతెనల అంచనా వ్యయం రూ.752.75 కోట్లు.

ఇ) నీరుకుల్ల వద్ద మానేరు నదిపై ఒక వంతెన పని పూర్తయింది. ఈ వంతెనకు చేరిక రోడ్ల పని పురోగతిలో వుంది. మిగిలిన 10 వంతెనలకు సంబంధించి, 4 వంతెనలు పూర్తి అయ్యే దశలో ఉన్నాయి.

ఈ) వివరాలను అనుబంధం–ఎ గా సభాసమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం – ఎ R&B Dept

| వరుస సంఖ్య | జిల్లా | నియోజక వర్గం | పని పేరు | అంచనా వ్యయం (జి/ఎస్) రూ.లక్షలు | పూర్తి కావడానికి అంచనా వేసిన తేది | సంచిత వ్యయం రూ.లక్షల్లో | పని భౌతిక స్థితి |
|---|---|---|---|---|---|---|---|
| 1. | నిర్మల్ | నిర్మల్ | ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి వద్ద గోదావరి నదిపై హై లెవల్ వంతెన నిర్మాణం | 10810.00 | 31-07-2018 | 2626.51 | సబ్‌స్ట్రక్చర్ పని పూర్తి అయింది. 95 దూలాలు కాస్టింగ్‌కు గాను 45 పూర్తి అయ్యాయి. లోకేశ్వరం వైపు 10 కి.మీ.లకు గాను 8 కి.మీ.లు చేరిక రోడ్డు పూర్తి అయ్యాయి. ఈ పని 2018 జూలై నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది. |
| 2. | కరీంనగర్ | మానకొండూర్ | కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్-సిరిసిల్లా యొక్క 5/8 కిమీల వద్ద, వెల్జి-వేములపల్లి యొక్క 3/6 కిమీలు వద్ద హెచ్ఎల్‌బి నిర్మాణం | 4020.00 | 30-04-2018 | 2927.44 | వంతెన పూర్తి అయింది. చేరిక రోడ్ల నిర్మాణం పురోగతిలో వుంది. |
| 3. | పెద్దపల్లి | మంథని | కరీంనగర్ జిల్లాలోని మంథని-ఓదేలు రోడ్డుపై 19/6 కిమీల వద్ద మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం | 5160.00 | 31-12-2018 | 906.00 | అన్ని స్తంభాలు, ఎ2 పూర్తి అయ్యాయి. 120 దూలాల కాస్టింగ్‌కు గాను 10 పూర్తయ్యాయి. ఈ పని 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది. |
| 4. | జగిత్యాల | జగిత్యాల | కరీంనగర్ జిల్లా మేడిపల్లి-బోర్నపల్లి రోడ్డుపై 30/8 కిమీల వద్ద హెచ్ఎల్‌బి నిర్మాణం | 7000.00 | 30-06-2018 | 3157.06 | బెడ్ బ్లాక్స్‌తో పాటు సబ్ స్ట్రక్చర్ పూర్తయింది. 115 దూలాలకు గాను 107 దూలాల కాస్టింగ్ పూర్తయింది. ఆరంభించడమవుతుంది. ఈ పని 2018 జూన్ నాటికి పూర్తవుతుంది. |
| 5. | కామారెడ్డి | జుక్కల్ | నిజామాబాద్ జిల్లాలోని అన్నాసాగర్-పిట్లం రోడ్డుపై మంజీరా నదిపై 3/8 నుండి 4/4 కిమీల వద్ద హెచ్ఎల్‌బి నిర్మాణం. | 2500.00 | 31-12-2018 | 0.00 | పి1 నుండి పి14 వరకు గల ప్రారంభ పని పురోగతిలో వుంది. ఈ పని 2018 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది. |
| 6. | కామారెడ్డి | ఎల్లారెడ్డి | 7 కిమీల చేరిక రహదారితో పాటు నిజామాబాదు జిల్లాలోని ధర్మారెడ్డి నుండి వెంకంపల్లి రోడ్డు (పిఆర్ రోడ్డు) మీదుగా ముద్దాపూర్ వరకు ఉన్న రహదారిపైన మంజీరా నదిపై హెచ్ఎల్‌బి నిర్మాణం | 3890.00 | 31-03-2019 | 62.36 | ఎ1 లోని 8 కాంక్రీటు పైల్స్‌లు పూర్తి అయ్యాయి. ఎ1 నిమిత్తం సబ్‌స్ట్రక్చర్ పురోగతిలో వుంది. ఈ పని 2019 మార్చి నాటికి పూర్తి అవుతుంది. |
| 7. | కరీంనగర్ | కరీంనగర్ | కరీంనగర్ జిల్లాలోని కమాన్ నుండి హౌసింగ్ బోర్డు కాలనీ వరకు (హెచ్‌కెఆర్ రోడ్డు యొక్క 163/0 కిమీల వద్ద) 0/0 కిమీల నుండి 2/0 కిమీల వరకు రోడ్డు మెరుగుపర్చడంతో పాటు హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రోడ్డు మరియు ఆర్‌కె రోడ్డు (ఎన్‌హెచ్ 563)ను కలిపే రోడ్డుపై సదాశివపల్లి వద్ద మానేరు నదిపై హై లెవల్ కేబుల్ స్టేయిడ్ వంతెన నిర్మాణం. | 18,300.00 | 31-01-2020 | 0.00 | పునాది నిమిత్తం పెద్ద రాతి బండను తవ్వే పని పురోగతిలో వుంది. |

అనుబంధం-ఎ. —: 2 :— TR&B Dept

| క్రమ సంఖ్య | జిల్లా | నియోజక వర్గం | పని పేరు | అంచనా వ్యయం (టి/ఎస్) రూ.లక్షలు | పూర్తి కావడానికి అంచనా వేసిన తేది | సంచిత వ్యయం రూ.లక్షల్లో | పని భౌతిక పరిస్థితి |
|---|---|---|---|---|---|---|---|
| 8. | కరీంనగర్ | | కరీంనగర్ జిల్లాలోని అమ్మంపల్లి-భూపాలపల్లి రోడ్డుపై 3/8 కిమీల వద్ద మానేరు నదిపై వంతెన భాగం నిర్మాణం | 5000.00 | 06-07-2019 | 456.00 | ఎ1 దిమ్మగోడ, పి1, పి3, పి4, పి7 స్తంభాలు పూర్తయ్యాయి. పి2 నుంచి పి8 వరకు పైల్స్ పూర్తయ్యాయి. ఈ పని 2018 జూలై వరకు పూర్తి చేయాలని నిర్ణయించడమైనది. |
| 9 | కామారెడ్డి | బాన్సువాడ | నిజామాబాద్ జిల్లాలోని బిర్కూర్ వద్ద మంజీరా నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం | 3750.00 | 30-06-2018 | 338.95 | 53 స్లాబులకు గాను 42 పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం 2018 జూన్ నాటికి పూర్తవుతుంది. |
| 10. | సూర్యాపేట | హుజూర్‌నగర్ | నల్గొండ జిల్లాలోని మట్టపల్లి వద్ద కృష్ణానదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం | 5000.00 | 31-05-2018 | 3094.63 | 105 దూలాలకు గాను 97 దూలాల కాస్టింగ్ పూర్తయింది. 85 దూలాలు ప్రారంభించడమైంది. 218 గాను 14 స్లాబులు పూర్తయ్యాయి. ఈ పని 2018 మే నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమైనది. |

**శ్రీ గంగుల కమలాకర్:–** గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారం మానేరు, గోదావరి పైన బ్రిడ్జి కడితే దాని కింద చెక్‌డ్యాములు ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. మా వద్ద మానేరు మీద ఒక బ్రిడ్జి కడుతున్నారు. దానికి ఒక చెక్ డ్యామును ఇవ్వాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. కరీంనగర్ నుండి సుల్తానాబాగ్ వెళ్లేటప్పుడు కుడిప్రక్కకు, ముక్తుంపూర్, మందిలపల్లి, చేగుర్తి ఈ మూడు గ్రామాలను కలిపే విధంగా ఒక వైపు మానేరు, మరో వైపు ఇరుపుల వాగు ప్రవహిస్తుంది. దాని మీద ఇంత వరకు ఒక బ్రిడ్జి మంజూరు కాలేదు. కరీంనగర్ నుండి సుల్తాన్‌బాగ్ వెళ్లాలన్నా చాలా తిరగడం అవుతోంది. కాబట్టి, దయచేసి గౌరవ మంత్రి గారు స్పందించి మానేరు మరియు ఇరుపుల వాగు రెండు కలిసే జంక్షన్, చేగుర్తి నుండి మందలపల్లి నుండి సుల్తానాబాగ్ వెళ్లే దారి ఉంటుంది. కాబట్టి, దానిని వెంటనే మంజూరు చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దానికి బ్రిడ్జితోబాటు చెక్‌డ్యాము కూడా మంజూరు చేయడం ద్వారా గ్రౌండ్‌వాటర్ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, బ్రిడ్జి కింద కూడా చెక్‌డ్యాము మంజూరు చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పుట్టా మధుకర్:–** అధ్యక్షా, మంథని నియోజక వర్గంలో 150 కిలో మీటర్ల విస్తీర్ణంతో గోదావరి, 50 కిలో మీటర్ల విస్తీర్ణంతో మానేరు ప్రవహిస్తున్నది. పి.వి.నర్సింహారావు గారు ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు 1972 సంవత్సరం కన్నా ముందు రెండు బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. తరువాత 30 సంవత్సరాలుగా ఒక బ్రిడ్జి కూడా కట్టలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు, మా ప్రియమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, మేము అడగ్గానే, రెండు బ్రిడ్జిలను మంజూరు చేసి మా నియోజకవర్గాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. అయినప్పటికీ ఆరెందులోని మానేరు పైన సోమన్‌పల్లి వద్ద ఒక బ్రిడ్జి ఉంది. సోమన్‌పల్లి బ్రిడ్జికి ఏమైనా ఇబ్బంది వస్తే, ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించుకుంటున్నాము. కాళేశ్వరం ప్రాజెక్టుకు వెళ్లాలంటే, మంథని నియోజకవర్గంలో ఒకటే దారి ఉంది. కనుక ఆరెంద వద్ద ఒక బ్రిడ్జివస్తే, ఆరెంద దగ్గర దామరకుంట కొక్కిటిటి అయితే, కాళేశ్వరం బ్యారేజీకి రెండు వైపులా వెళ్లే అవకాశం ఉంటుంది. ఆరెంద వద్ద ఒక బ్రిడ్జిని మంజూరు చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా మంథని నుండి చెన్నూరుకు ఎప్పటి నుండో గోదావరిలో రాకపోకలు ఉన్నాయి. కనుక అక్కడ కూడా ఒక బ్రిడ్జి నిర్మిస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి (దేవరకద్రా):–** అధ్యక్షా, నా నియోజకవర్గంలోని, సి.సి. కుంట మండలానికి సంబంధించి సి.సి.కుంట కురుమూర్తికి మంత్రి గారు దాదాపు రూ.16కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు. టెక్నికల్‌గా మంత్రి గారిని కోరేదేమంటే, చెక్‌డ్యాముకు డబ్బులు సరిపోవడంలేదని, టెండరు పిలవకుండా రీ-డిజైన్ చేస్తున్నారు. కాబట్టి, లేటు అవుతోంది. ఆ మొత్తం ఇంకా పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, ఆ మిగిలిన మొత్తాన్ని కూడా పెంచి తొందరగా మంజూరు చేయాలని కోరుతున్నాను. 20–30 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి గారు ఎమ్.పి. గా ఉన్నప్పుడు ఆ మండలానికి వచ్చినప్పుడు సి.సి.కుంట మండల ప్రజలు మరియు ఆ ప్రక్కన ఉన్న రెండు మండలాల ప్రజల కోరిక అది. కాబట్టి, ఆ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను.

11.10 ఉ. **శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూర్):–** అధ్యక్షా, మానకొండూర్ మండలంలో వేగురపల్లి, నీరుకొల్లకు ఒక సుదీర్ఘమైన స్వప్నాన్ని నెరవేర్చి, వేగురపల్లి, నీరుకొల్ల, మానేరు వంతెనపై బ్రిడ్జ్ నిర్మాణం రూ.52కోట్లతో పూర్తి చేయడం జరిగింది. బ్రిడ్జ్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి అయింది కానీ, అటువైపు సుల్తానాబాద్ నుంచి హన్మకొండ, గోదావరిఖని వెళ్లే రహదారిని ఇంతవరకు డిజైన్ చేయలేదు. ఇటువైపు కూడా భూసేకరణ చేయకపోవడంతో ఇప్పుడు మానేరు, వేగురపల్లి, నీరుకొల్ల బ్రిడ్జ్‌పై

నిర్మించిన రోడ్డు అలంకారంగా చూసుకోవడానికే తప్ప వాడుకలోకి వచ్చే అవకాశం లేదు. మంత్రిగారు ఆ విషయాన్ని పరిశీలించాల్సి ఉన్నది. బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసుకున్నాము. కేవలం బ్రిడ్జ్‌కు అటువైపు, ఇటువైపు మాత్రం రోడ్డు నిర్మించాల్సి ఉన్నది కాబట్టి మిగతా నిధులు కూడా మంజూరు చేసి ఆ బ్రిడ్జ్‌ని వాడుకలోకి తీసుకు రావాలని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి):–** అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగు నదుల మీద పెద్ద మొత్తంలో వంతెనల నిర్మాణం కొనసాగుతున్నది. అవి పూర్తి కాకుండానే అన్ని చోట్ల పనులు మొదలుపెడితే అసంతృప్తిగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి అర్థం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో ఇప్పటికే 590బ్రిడ్జ్‌ల పనులు చేపట్టడం జరిగింది. సభ్యులు కములాకర్‌గారు చెక్ డ్యామ్‌ల గురించి అడిగారు. చెక్‌డ్యామ్‌లను నిర్మాణం చేస్తే బాగుంటుందనే ముఖ్యమంత్రిగారి సూచన మేరకు ఇప్పుడు నిర్మాణం చేసే అన్ని బ్రిడ్జ్‌లకు కూడా చెక్ డ్యామ్‌ల నిర్మాణం జరుగుతున్నది. 590బ్రిడ్జ్‌ల్లో 200బ్రిడ్జ్‌ల పైచిలుకు చెక్ డ్యాంల నిర్మాణం పూర్తవుతున్నది. పెద్ద నదుల మీద ఫీజిబులిటి లేకుండా చెక్‌డ్యామ్‌లను ఏర్పాటు చేసే అవకాశం ఉండదు. అయినా వారు నీరుకొల్ల దగ్గర అడిగారు, దాన్ని కూడా సమీక్షించి, అవకాశం ఉంటే తప్పకుండా నిర్మిస్తాము. మానేరు, గోదావరి నది మీద చెక్ డ్యామ్‌లను నిర్మిస్తున్నారు మీరు కూడా వచ్చి చూశారు. గోదావరి మీద కట్టే అన్ని బ్యారేజీల మీద బ్రిడ్జ్‌ల నిర్మాణం జరుగుతున్నది.

అదేవిధంగా తుపాకులగూడెం, అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ వద్ద ఉన్న రిజర్వాయర్లు అన్నీ పూర్తి అయితే, గోదావరి తెలంగాణ రాష్ట్రంలో మొత్తం జీవనదిగా ఉండేట్లుగా, గోదావరి మొత్తం భాగాన్ని నీటితో నింపి నావిగేషన్‌కు ఉపయోగపడేట్లుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. సభ్యులు పుట్టా మధుగారు ఆరుద్ర గురించి అడిగారు. దీనికి సంబంధించి ఎల్.డబ్ల్యూ.ఇ.లో ప్రతిపాదనకు పంపించాము. అది కూడా చేపట్టడానికి అవకాశాలు ఉన్నాయని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మంథని చెన్నూరు వద్ద కూడా అడిగారు. దీన్ని కూడా పరీక్ష చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. రసమయిగారు అప్రోచ్‌రోడ్‌లో నిర్మాణం సాధ్యాసాధ్యాలను పరిశీలించమన్నారు. తప్పకుండా వాటిని పూర్తి చేయడం జరుగుతుందని చెబుతున్నాను. తమరు కూడా ఓదేడ్ రోడ్డును పరిశీలించారు, దాన్ని కూడా త్వరగా పూర్తి చేస్తామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

**శ్రీ ఇ.రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి):–** అధ్యక్షా, కరీంనగర్, కామారెడ్డి, యల్లారెడ్డి రోడ్ల వద్ద బిడ్జ్‌లు శాంక్షన్ అయ్యాయి, ఆల్‌రెడి టెండర్లు పిలిచారు. టెండర్లు పిలిచిన తర్వాత ఆ రోడ్డు నేషనల్ హైవేకు పోయిందని చెప్పి ఆ బ్రిడ్జ్‌లను క్యాన్సిల్ చేశారు. హైదరాబాద్, మెదక్, బోధన్ రోడ్ల వద్ద కూడా బ్రిడ్జ్‌లు శాంక్షన్ అయ్యాయి. టెండర్లు పిలిచారు వర్క్స్ మొదలయ్యే సమయానికి ఆ రోడ్డు కూడా నేషనల్ హైవేకు పోయింది. ఆ రెండు బ్రిడ్జ్‌లను క్యాన్సిల్ చేసినప్పుడు, మేము మా దగ్గర ఉన్న ఆర్ అండ్ బి అధికారులకు క్యాన్సిలేషన్ లెటర్ కూడా ఇచ్చాము. వాటికి సంబంధించి సుమారు రూ.17కోట్లు, రూ.18కోట్లు నిధులు ఉన్నాయి. ఆ బ్రిడ్జ్‌లకు సంబంధించిన డబ్బులను వేరే ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం కోసం ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ డి.మనోహర్‌రెడ్డి(పెద్దపల్లి):–** అధ్యక్షా, మానేరు నదిపైన నీరుకొల్ల, వేగురపల్లి మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణం జరిగింది. పెద్దపల్లి నుంచి కరీంనగర్ వెళ్లే రైలు లైను ద్వారా అన్ని అండర్ పాసులు ఇవ్వడంతో అక్కడ నుంచి బస్సు కానీ, లారీ కానీ వెళ్లటానికి వీలు లేని పరిస్థితి ఉన్నది. దాని వల్ల ఆ బ్రిడ్జ్ ఉపయోగంలోకి రాకుండా ఉంది. ఆ బ్రిడ్జ్ ఉపయోగంలోకి రావాలంటే ఈ అండర్‌పాసులకు బదులు దాని మీద ఓవర్ బ్రిడ్జ్ వస్తేనే ఆ బ్రిడ్జ్ ఉపయోగంలోకి వస్తుంది. దయచేసి ఆ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. శ్రీరామ్‌పూర్ మండలంలో క్రిష్ణంపేట గ్రామం నుంచి తమరి నియోజకవర్గంలోని ఎంచేపల్లి వద్ద ఒక బ్రిడ్జ్ ఉన్నట్లయితే ఈ రెండు మండలాలకు మాత్రమే కాకుండా రెండు నియోజకవర్గాలకు కూడా ఉపయోగమవుతుంది. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, వెంకటేశ్వరరెడ్డిగారు కురుమర్తి బ్రిడ్జ్ గురించి అడిగారు. దాన్ని కూడా పరిశీలన చేస్తాము. రవీందర్ రెడ్డిగారు చెప్పిన రహదారిని నేషనల్ హైవేగా మార్చడం జరిగింది కాబట్టి అది టేకప్ చేయడం లేదు. వేరే బ్రిడ్జ్‌లను నిర్మించడానికి ఎక్కువ నిధులు ఆర్ అండ్ బిలో ఇచ్చారు. కొన్ని వేల కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. వాటిని పూర్తి చేసుకోకుండా ఇంకా కొత్తవి మొదలుపెడితే పాతవి స్లో అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి దయచేసి మీ, మీ నియోజకవర్గాల్లో జరుగుతున్న రహదారుల పనులు, బ్రిడ్జ్‌ల పనులను త్వరితంగా పూర్తి చేసుకోవడానికి ప్రయత్నం చేయమని చెబుతూ, మీరు చెప్పినవన్నీ దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో తప్పకుండా వాటికి నిధులు కేటాయిస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

## రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు

*ప్రశ్న నెం.32(3137)

సర్వశ్రీ గాదరి కిషోర్‌కుమార్(తుంగతుర్తి), అంజయ్య ఎల్లనమోని (షాద్‌నగర్), రాథోడ్ బాపూరావు (బోథ్), ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి:– గౌరవనీయులైన విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో వివిధ నైవాసిక పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటివరకు ప్రారంభించిన నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత;

ఇ) ఇప్పటివరకు సదరు నైవాసిక పాఠశాలల్లో నియామకమైన బోధన మరియు భోధనేతర సిబ్బంది సంఖ్య ఎంత; వాటి వివరాలు ఏమిటి?

**ఉపముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):-** అ) అవునండీ.

ఆ) 503 నైవాసిక పాఠశాలలు ప్రారంభమయ్యాయి. కేటగిరి వారీ, జిల్లావారీ జాబితాను అనుబంధం -1 రూపంలో సభాసమక్షంలో ఉంచడమయింది.

ఇ) 2744 బోధనా సిబ్బందిని నియమించడం జరిగింది.

**The category-wise and the District-wise details of Residential Schools**

| S.No. | Name of the District | Residential Schools | | | | Residential Schools | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Boys | | | | Girls | | | | |
| | | SC | ST | BC | Mino-rity | SC | ST | BC | Minority | Total |
| 1 | ADILABAD | 1 | 0 | 1 | 4 | 0 | 2 | 2 | 2 | 12 |
| 2 | KOMURAM BHEEM (ASIFABAD) | 0 | 0 | 1 | 2 | 2 | 3 | 1 | 1 | 10 |
| 3 | MANCHERIAL | 3 | | 2 | 1 | 1 | 0 | 2 | 2 | 11 |
| 4 | NIRMAL | 0 | 0 | 2 | 3 | 1 | 1 | 1 | 2 | 10 |
| 5 | KARIMNAGAR | 1 | 0 | 2 | 5 | 2 | 0 | 4 | 4 | 18 |
| 6 | JAGTIAL | 2 | 0 | 2 | 3 | 2 | 0 | 1 | 2 | 12 |
| 7 | PEDDAPALLI | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 2 | 2 | 7 |
| 8 | RAJANNA (SIRCILLA) | 2 | 0 | 1 | 1 | 2 | 2 | 1 | 1 | 10 |
| 9 | WARANGAL URBAN | 0 | 0 | 3 | 3 | 3 | 1 | 3 | 3 | 16 |
| 10 | WARANGAL RURAL | 1 | 0 | 1 | 2 | 2 | 1 | 2 | 1 | 10 |
| 11 | JAYASHANKAR (BHUPALAPALLY) | 1 | 1 | 2 | 1 | 3 | 1 | 1 | 1 | 11 |
| 12 | MAHABUBABAD | 0 | 1 | 2 | 1 | 1 | 1 | 1 | 2 | 9 |
| 13 | JANGAON | 0 | 0 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 6 |
| 14 | KHAMMAM | 3 | 2 | 2 | 4 | 2 | 1 | 5 | 3 | 22 |
| 15 | BHADRADRI (KOTHAGUDEM) | 1 | 0 | 2 | 3 | 2 | 4 | 3 | 3 | 18 |
| 16 | MAHABUBNAGAR | 3 | 0 | 2 | 7 | 3 | 2 | 2 | 5 | 24 |
| 17 | WANAPARTHY | 1 | 0 | 1 | 1 | 2 | 0 | 1 | 1 | 7 |
| 18 | NAGARKURNOOL | 2 | 0 | 2 | 2 | 3 | 1 | 5 | 2 | 17 |
| 19 | JOGULAMBA (GADWAL) | 2 | 0 | 1 | 0 | 2 | 0 | 1 | 2 | 8 |
| 20 | MEDAK | 0 | 1 | 3 | 1 | 1 | 2 | 2 | 1 | 11 |
| 21 | SANGAREDDY | 1 | 2 | 1 | 6 | 0 | 3 | 4 | 6 | 23 |
| 22 | SIDDIPET | 4 | 1 | 3 | 3 | 4 | 0 | 2 | 3 | 20 |
| 23 | HYDERABAD | 0 | 0 | 8 | 21 | 0 | 1 | 7 | 19 | 56 |
| 24 | RANGAREDDY | 3 | 3 | 5 | 4 | 5 | 0 | 3 | 5 | 28 |
| 25 | MEDCHAL | 2 | 0 | 2 | 3 | 2 | 0 | 3 | 5 | 17 |
| 26 | VIKARABAD | 2 | 1 | 3 | 4 | 2 | 2 | 2 | 2 | 18 |
| 27 | NIZAMABAD | 2 | 1 | 4 | 8 | 2 | 2 | 2 | 8 | 29 |
| 28 | KAMAREDDY | 1 | 2 | 2 | 5 | 1 | 1 | 2 | 2 | 16 |
| 29 | NALGONDA | 5 | 3 | 4 | 3 | 2 | 2 | 4 | 3 | 26 |
| 30 | SURYAPET | 3 | 0 | 2 | 2 | 1 | 1 | 2 | 2 | 13 |
| 31 | YADADRI (BHUVANAGIRI) | 1 | 0 | 1 | 2 | 2 | 0 | 1 | 1 | 8 |
| | **Total** | **48** | **18** | **69** | **107** | **56** | **35** | **73** | **97** | **503** |

**శ్రీ గాదరి కిషోర్‌కుమార్:-** అధ్యక్షా, విద్య యొక్క ప్రాధాన్యం దృష్ట్యా విద్యాప్రమాణాలను పెంచాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన ఆలోచనకు అనుగుణంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వివిధ సొసైటీల క్రింద పెద్దఎత్తున గురుకుల పాఠశాలలను నెలకొల్పి అత్యద్భుతంగా ముందుకుపోతున్న విషయం వాస్తవం. దానికి తెలంగాణ విద్యార్థి లోకం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు ముఖ్యమంత్రిగారికి, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిగారికి తెలియజేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ క్రింద వివిధ పాఠశాలలు ఏర్పాటు చేశారు. మొత్తం ఒకేసారి పాఠశాలలను నెలకొల్పడం ద్వారా, ఆ పాఠశాలల్లో రెగ్యులర్ స్టాఫ్ లేరు. ఉన్న వాళ్లందరూ కూడా గెస్ట్ టీచర్లు మాదిరిగానే ఉన్నారు. ప్రిన్సిపల్స్‌ను కూడా పదవీవిరమణ అయిన వారిని, లేకపోతే టెంపరరీ బేసిస్‌లో నియమించుకున్నారు. ఈ విద్యాసంవత్సరం గడచిపోయింది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరానికైనా రెగ్యులర్ టీచర్లను నియమించడం ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అన్ని పాఠశాలలు కూడా టెంపరరీ బిల్డింగుల్లో అప్పటికప్పుడు అవసరం దృష్ట్యా భవనాలను అద్దెకు తీసుకొని నడిపే ప్రయత్నం చేస్తున్నారు. సదుపాయాలు కూడా అరకొరగా మాత్రమే ఉన్నట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం భవననిర్మాణం గురించి పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకొని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకునే అవకాశం ఏమైనా ఉన్నదా దానిని కూడా గమనించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తపేటలో ఉన్న విక్టోరియల్ మెమోరియల్ స్కూల్‌కు అపోజిట్‌లో ఒక బిల్డింగ్‌ను అద్దెకు తీసుకొని అందులో పాఠశాలను నడుపుతున్నారు. ఆ బిల్డింగుకు దాదాపు రూ.8లక్షల అద్దెను చెల్లిస్తున్న పరిస్థితి కనపడుతున్నది కాబట్టి అలాకాకుండా పూర్తి స్థాయిలో సొంత భవనాలను నిర్మించడానికి చర్యలు చేపట్టాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. సొసైటీలలో కూడా కాంట్రాక్టు రెగ్యులర్ టీచర్లు (సిఆర్‌టిలు) ఎవరైతే కాంట్రాక్టుకు సంబంధించి రెగ్యులర్ టీచర్ల క్రింద అపాయింట్ అయ్యారో వాళ్లందర్నీ కూడా గతంలో రెగ్యులర్ చేస్తామన్న మాట కూడా మనం చెప్పాము. దానికి సంబంధించి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వాళ్లందరూ దాదాపు వెయ్యి మందిలోపే ఉంటారు. వాళ్లందరిని రెగ్యులరైజ్ చేస్తామని గతంలో మనం చెప్పాము కాబట్టి దానికి సంబంధించి ఎటువంటి చర్యలు చేపడుతున్నారనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ సొసైటి ఉన్నది. ఈ రెగ్యులర్ సొసైటీలో మన ప్రభుత్వం ఏర్పడకముందు ఉన్నటువంటి

35పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు సంబంధించి మనం చేశాము కానీ, అందులో గతంలో కేవలం రెండు జూనియర్ కళాశాలలు మాత్రమే ఉండేవి. దాని తర్వాత రెండు డిగ్రీ కళాశాలలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండేవి. ఆ రెండు కూడా విభజన సందర్భంలో ఆంధ్రా ప్రాంతానికి వెళ్లిపోయాయి. ఇప్పటివరకు ఆ సొసైటీ క్రింద ఒక డిగ్రీ కాలేజీని కూడా మన రాష్ట్రంలో నెలకొల్పుకునే పరిస్థితి లేదు కాబట్టి ఈ విషయంలో కూడా ఆలోచన చేసి, ఈ స్కూళ్లను అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి ఏడు పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. మిగతా 35 పాఠశాలలను కూడా అప్‌గ్రేడ్ చేస్తామని గతంలో ఉపముఖ్యమంత్రిగారు చెప్పారు. వాటిని కూడా గమనంలోకి తీసుకుంటున్నారా అనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

11.20 ఉ. **శ్రీ వై. అంజయ్య:** అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు వారి పిల్లలను చదివించుకోవడం లేదు. వారి యొక్క ప్రతిభ, మేధాశక్తులను పైకి తీసుకొచ్చే స్తోమత వారికి లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి గ్రామీణ ప్రాంతంలోని పిల్లలను విద్యాపరంగా పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టి, గ్రామీణ ప్రాంతంలోని బీద ప్రజల పిల్లలకు మేలు చేయడమే కాకుండా, గురుకుల పాఠశాలలను మెరుగుపరుస్తున్నారు. గురుకుల పాఠశాల యొక్క విధానం ఏమిటంటే, జిల్లాల వారీగా విద్యార్థులను చేర్చుకుంటున్నారు. మా నియోజకవర్గంలో ఎస్సీ గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఇక్కడ 127 లంబాడీ తండాలున్నా, ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఎస్టీ విద్యార్థులు 50 శాతం కంటే తక్కువగా ఉన్నారు. కారణమేమంటే, గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంటే, అధికారులు ఏం చేస్తున్నారో కానీ, నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలల్లో సీట్లు మిగిలిపోతే, జిల్లా వారీగా తీసుకోవాలి కానీ, ఎల్బీనగర్ గురుకుల పాఠశాలలో శేరిలింగంపల్లి విద్యార్థులు అడ్మిట్ అవుతున్నారు. ఆ విధంగా చేస్తే నిరుపేదలకు విద్య అందుతుందా? విద్యార్థుల యొక్క ప్రతిభను ఏ విధంగా మెరుగుపరచాలి? గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టిన ఉద్దేశమే మారిపోతోంది. కాబట్టి, గౌరవ మంత్రి గారు ఈ విషయాన్ని ఆలోచించి నిరుపేదలకు విద్య అందే విధంగా జిల్లా యూనిట్‌గా తీసుకుని గురుకుల పాఠశాలలో విదార్థులను అడ్మిట్ చేసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ రాథోడ్ బాపు రావు:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు వందలాది గురుకుల పాఠశాలలను మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే, రెండు నియోజకవర్గాల్లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసినందుకు మంత్రిగారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అదిలాబాద్ జిల్లాలో ఒకే బాలుర పాఠశాలను నెలకొల్పడం జరిగింది. అలాగే, మరొక పాఠశాలను మా నియోజకవర్గానికి కేటాయిస్తే బాగుంటుంది. ఎందుకంటే, చాలా తక్కువ సీట్లను కేటాయించడం వల్ల సీట్ల కోసం ఎక్కువ మంది పోటీ పడుతుంటారు. కాబట్టి, మరొక పాఠశాలను కేటాయించాలని కోరుతున్నాను. అలాగే, పార్లమెంట్ సభ్యులకు కేంద్రీయ పాఠశాలల్లో చదువుతున్న ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు సీట్లు ఏ విధంగా కోటా క్రింద ఇస్తున్నారో అలాగే మా శాసనసభ్యులకు కూడా ఐదు నుంచి పది సీట్లు కేటాయిస్తే బాగుంటుందని కోరుతూ, ఈ అంశాలన్నింటిని పరిశీలించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): بہت شکریہ اسپیکر صاحب! بڑی خوشی کی بات ہے کہ ہمارے بچے بھی تعلیم حاصل کرنا چاہتے ہیں۔ جہاں تک خانگی مدارس کا سوال ہے، اس پر ہم کو کہنے کا موقع نہیں دیا گیا، لیکن میں واضح کرنا چاہتا ہوں کہ اقامتی اسکولس میں اقلیتی اقامتی اسکولس بھی رہتے ہیں۔ میں یہ بتانا چاہتا ہوں کہ خانگی اسکولس کی جانب سے لاکھوں روپے فیس وصول کی جارہی ہے۔ حکومت نے ایک بہت اچھا قدم اٹھاتے ہوئے ایس سیز، ایس ٹیز، بی سیز اور اقلیتوں کے لئے ان residential schools کا قیام عمل میں لایا، لیکن ان میں اب تک بھی اساتذہ کے مستقل تقررات عمل میں لانے ہیں جن میں اقلیتی اقامتی اسکولس قابل ذکر ہیں۔ میری یہ درخواست ہے کہ تلنگانہ پبلک سرویس کمیشن کے ذریعہ اساتذہ کے تقررات عمل میں لائے جائیں۔ اردو میڈیم ٹیچرس کے تقرر کے لئے امیدوار امتحان لکھ کر پاس اور qualified ہوئے، مگر وہاں پر reservation ہونے کی وجہ سے کوئی دوسرا اردو میڈیم کا امیدوار نہیں آرہا ہے جس کی وجہ سے بچوں کا نقصان ہورہا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ جلد سے جلد ان اسکولس کے ٹیچرس کا تقرر کیجئے۔ آنے والا جو academic year ہے، اس میں ان کو fill up کیجئے۔ بہت بہت شکریہ۔

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో జనరస్‌గా పెద్దఎత్తున పాఠశాలలను మంజూరు చేసినందుకు అభినందిస్తున్నాను. అయితే, ఆ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున, ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు రిప్రజెంటేషన్ పెడితే, చాలా ఆలస్యం అవుతుంది. కాబట్టి, తక్షణమే రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరపాల్సిన బాధ్యతను ప్రభుత్వం వేగిరపరచాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు వచ్చే సంవత్సరంలో 119 రెసిడెన్షియల్ పాఠశాలలను అదనంగా మంజూరు చేయడం జరిగింది. ఆ పాఠశాలలకు సంబంధించిన టీచర్లను కూడా ఇదే రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకుంటే స్టాఫ్ ప్రాబ్లమ్ కూడా తీరిపోతుంది.

గత పది, పన్నెండు సంవత్సరాల నుండి కాంట్రాక్టు ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. కాబట్టి వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను, ప్రైవేట్ పాఠశాలలతో పోటి పడే విధంగా మన విద్యా సంస్థలు ఉండాలని ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రి గారు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలను కలుపుకుని మొత్తం 577 కొత్త పాఠశాలలు, కళాశాలలను ప్రారంభించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో ఎక్కడా గురుకుల పాఠశాలలను ప్రారంభించలేదు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందంటే ఇదొక చరిత్ర అని చెప్పుకోవాలి. తెలంగాణ ఏర్పడే నాటికి తెలంగాణ ప్రాంతంలో 298 గురుకుల పాఠశాలలుంటే, తెలంగాణ ఏర్పడిన ఈ మూడు సంవత్సరాల్లో 577 గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించుకున్నామంటే, ఈ ప్రభుత్వానికి పేద విద్యార్థుల విద్య పట్ల, విద్యా ప్రమాణాల పట్ల ఎంత ఆసక్తి ఉన్నదో ఈ పాఠశాల, కళాశాలల ఏర్పాటు ద్వారా తేటతెల్లమవుతున్నదని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా, 2018–19వ సంవత్సరంలో ఆర్థికశాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ అండ్ జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలను కలుపుకుని ఐదు సొసైటీలకు రూ.2,823 కోట్లను ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇందులో రికరింగ్‌తోపాటు నాన్‌రికరింగ్ కూడా ఉన్నది. కొత్తగా మంజూరు చేసిన పాఠశాలలకు, కళాశాలలకు భవనాల నిర్మాణం, విద్యార్థులకు సంబంధించిన మెస్ చార్జీలు, ఉపాధ్యాయులకు సంబంధించిన వేతనాలు కూడా వీటిలో నుంచి పే చేయడానికి వీలుగా పెద్ద మొత్తంలో ఈ నిధులను మంజూరు చేసుకున్నాము. అంతేకాకుండా, కొత్తగా నిర్మించుకున్న గురుకుల పాఠశాలల్లో 8,434 పోస్టులను మంజూరు చేసుకోవడం జరిగింది. ఈ 8,434 పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఇప్పటికే మనం అనుమతి ఇచ్చాము. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ పోస్టులన్నింటిని నోటిఫై చేసి, పరీక్షలు కూడా నిర్వహించి, కొన్నింటికి ఫలితాలను ప్రకటించి, వారికి రిక్రూట్‌మెంట్ ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఏప్రిల్, మే మాసాల్లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేసుకుని టి.ఎస్.పి.ఎస్.సి ప్రకటించిన 8,434 ఉపాధ్యాయ పోస్టులను జూన్‌లో అకడమిక్ ఇయర్ ప్రారంభించే లోపు భర్తీ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, గాదరి కిషోర్ గారు ప్రత్యేకంగా ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ పాఠశాల, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 35 గురుకుల పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలలున్నాయి. ఈ 35 గురుకుల పాఠశాలలను కూడా జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని అడిగారు. ఈ 35 గురుకుల పాఠశాలలను కూడా జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం నుంచే 33 కేంద్రాల్లో జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అదనంగా జూనియర్ కళాశాలలు కూడా పని చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే సి.ఆర్.టి.ల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ప్రశ్నను అడిగారు. గురుకుల పాఠశాలల్లోని కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచనతో రాష్ట్రప్రభుత్వం ఉన్నది. కాకపోతే, కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల సంబంధించిన విషయమై కోర్టు డైరెక్షన్స్ గాని, జడ్జ్‌మెంట్ ఇవ్వకపోవడం వలన వీరిని రెగ్యులరైజ్ చేయడానికి వీలు కాలేదని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**11.30 ఉ.** ప్రతి నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తే ఆ నియోజకవర్గానికి సంబంధించిన పిల్లలు ఆ పాఠశాలలో చదువుకుంటే బాగుంటుందని, జిల్లాను యూనిట్‌గా చేయడం వల్ల నియోజకవర్గంలోని విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగపడటం లేదని గౌరవ సభ్యులు అంజయ్యగారు ఒక చక్కటి ప్రతిపాదన చేశారు. దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం ఆ మోడల్ స్కూల్ పథకాన్ని ఎత్తివేసింది. ఇంగ్లీష్‌మీడియంలో అయిదవ తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు మండలానికి ఒక మోడల్ స్కూల్ ఉండాలనే కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసుకున్నాము కానీ, మోడల్ స్కూల్‌లో అడ్మిషన్స్ మాత్రం మండలాన్నే యూనిట్‌గా చేసుకొని తీసుకున్నాము గానీ, జిల్లాని యూనిట్‌గా తీసుకోవడం లేదు. కాబట్టి అంజయ్యగారు చేసిన ప్రతిపాదనను నేను తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి ఆ ప్రతిపాదన అమలు అయ్యేటట్లు చూస్తానని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు హుస్సేన్ గారు ఉర్దూ మీడియం పోస్టుల గురించి అడిగిన విషయమై ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 8792 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయటానికి ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఉర్దూ మీడియం పోస్టులు కూడా ఉన్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వాటికి పరీక్ష కూడా పూర్తయిందని, ఫలితాలు త్వరలోనే వస్తాయని, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసి జూన్ నెలలోపు భర్తీ చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ అనే ఒక చక్కటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చింది. గురుకుల పాఠశాలలను ప్రోత్సహించాలని, నియోజకవర్గాల్లో ఉన్న గురుకుల పాఠశాలలన్నీ సక్రమంగా పని చేసే విధంగా చూడాలని, ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు తయారు చేసిన 7 డేస్ మెను, విద్యార్థులకు ఇచ్చే సౌకర్యాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా ఉందా, లేదా అనే విషయాలపై ఏమైనా సమస్యలుంటే తప్పకుండా సంబంధిత మంత్రిగారికి గానీ, లేదా విద్యాశాఖ వారికి తెలియజేస్తే వాటిపై తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే ఆడపిల్లలకు హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ ఇస్తున్నాము. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక విద్యార్థికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు పెట్టి మంచి ప్రమాణాలున్న విద్యను అందజేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## సింగరేణి కాలరీస్ కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు

*ప్రశ్న నెం.53(3127)

సర్వశ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి), ర్యాగ కృష్ణయ్య:– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సింగరేణి కాలరీస్ కార్మికులకు బోనస్, బీమా, ఉద్యోగ భద్రత సౌకర్యాలు మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రభుత్వ హామీలు ప్రస్తుతం ఏదశలో ఉన్నాయి;

ఆ) బొగ్గుగనులకు సంబంధించి ప్రభుత్వ వ్యూహం ఏమిటి?

**ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):–** అ) ఎస్.సి.సి.యల్ తన కార్మికులకు చేసిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నది. వాటిలో అనేకం చట్టబద్ధమైనవి. ఎస్.సి.సి.యల్ లో పని చేసే సిబ్బందికి చట్టబద్ధమైన ప్రయోజనాలకు మించి ఎస్.సి.సి.యల్ చేస్తున్నది. ఇది నిరంతర ప్రక్రియ.

ఆ) బొగ్గు గనులకు సంబంధించి ఎస్.సి.సి.యల్ ఈ క్రింది వ్యూహాలను అనుసరిస్తున్నది.

● రాబోయే సంవత్సరంలో 13 కొత్త గనులను (6 భూగర్భ, 7 బహిరంగ) ప్రారంభించడం.

● నిరంతరాయ బొగ్గు తీసే యంత్రాలు, లాంగ్ వాల్ వంటి అధిక ఉత్పత్తి సాంకేతికాలను ప్రవేశపెట్టడం భూగర్భ, గనుల సామర్థ్యాన్ని పెంచడం.

● భూగర్భ గని త్రవ్వకాల నిమిత్తం అమితమైన నిల్వలు హరించిపోయినప్పుడు భూగర్భ గనులను ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చడం.

● వీలైన చోట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి ప్రస్తుతమున్న ఓపెన్ కాస్ట్ గనులను విస్తరించాలని యోచించడమైనది.

● ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి తెలంగాణ రాష్ట్రం వెలుపల బొగ్గు బ్లాకులను కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖను కోరడమైనది.

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య:–** అధ్యక్షా, సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గినప్పటికీ 45 మిలియన్ టన్నుల నుంచి 65 మిలియన్ టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి జరుగుతుందంటే వారి యొక్క శక్తి ఎంత అమోఘమో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. సింగరేణి కార్మికులకు ఇచ్చే క్వార్టర్స్, విద్యుత్, నీటి బిల్లులను సంవత్సరానికి లెక్కించి అదాయ పన్నుతో బాటుగా, పెర్క్ పన్ను కలిపి వసూలు చేస్తున్నారు. కోల్ ఇండియా ఆ విధంగా వసూలు చేయడం లేదు. సింగరేణి కార్మికులకు ఇది అమలు చేస్తారా, లేదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. వేసవి కాలంలో సింగరేణి ప్రాంతంలో ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల ఎ.సి. సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఆ ప్రతిపాదన ఎంత వరకు వచ్చిందో తెలియజేయాలని కోరుతున్నాను. శ్రీరాంపురంలో జరిగిన సింగరేణీ ఆత్మీయ సమ్మేళనంలో సింగరేణి కార్మికులకు విద్యుత్ బిల్లులు, నల్లా బిల్లులను తొలగిస్తామని ప్రకటించడం జరిగింది. వాటికి ఉత్తర్వులు ఎప్పటివరకు వస్తాయో తెలియజేయాలని కోరుతున్నాను.

సింగరేణి హెడ్ క్వార్టర్స్ కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, సత్తుపల్లిలో ప్రధానంగా ఉన్నాయి. కొత్తగూడెంలో ఉన్న ప్రధాన వైద్యశాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి, కొత్తగూడెం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ని కొత్తగూడెంలో ఏర్పాటు చేయడానికి ఏ విధంగా ప్రయత్నాలు చేస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా 2005వ సంవత్సరంలో సత్తుపల్లిలో ప్రారంభమైన జేవిఆర్–1 గనిలో క్వార్టర్స్‌గాని, కనీస సదుపాయాలుగాని లేవు. వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. 54,000 మంది కార్మికులు సింగరేణి వ్యాప్తంగా ఉంటే, కేవలం అయిదు వందల మంది కార్మికులు పని చేస్తున్న సత్తుపల్లి సింగరేణిలో ఆరు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంటే, పది శాతం అదనంగా చేస్తున్నారు. ఆ విధంగా పని చేస్తున్న కార్మికుల సౌకర్యం కోసం అక్కడ హౌజింగ్, విద్య, వైద్యానికి సంబంధించి ఏ విధమైన ప్రయత్నం చేయడం లేదు. ఓసి–1, జేవిఆర్ (ఓసి–2) ప్రారంభమవుతున్న దగ్గర కిష్టాపురాన్ని బేస్‌గా చేసుకొని జీయం కార్యాలయాన్ని సత్తుపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయాలనీ, సింగరేణి ఆసుపత్రిలో డెలివరీ అయ్యే వారికి కూడా కేసీఆర్ కిట్ అందించే

విధంగా వైద్య విధాన, ఆరోగ్య శాఖకు ప్రతిపాదన పంపాల్సిన అవసరం ఉన్నదని కోరుతున్నాను.

ఎలక్ట్రిసిటి శాఖలో, సబ్ స్టేషన్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టు వ్యవస్థ వద్దని ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లిస్తుంది. 19,549 మంది కార్మికులు కాంట్రాక్టర్ ద్వారా సింగరేణి సంస్థలో పనిచేస్తున్నారు. వారికి కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సింగరేణి సంస్థ ద్వారా నేరుగా వేతనాలు చెల్లిస్తే 60 లక్షల రూపాయలు సింగరేణి సంస్థకి ఆదా అయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రిసిటీ బోర్డులో ఏ విధంగానైతే కాంట్రాక్టు కార్మికులకు నేరుగా మనం జీతాలు ఇస్తున్నామో, అదేవిధంగా వివిధ రూపాల్లో సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సింగరేణి సంస్థ ద్వారా వారికి జీతాలు చెల్లించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఏమిటో తెలపాలని కోరుతున్నాను.

సింగరేణిలో జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్, జలగం వెంగళ్‌రావు నగర్‌లో కొన్ని ఇండ్లు బీటలు పడి, కొన్ని కూలిపోతున్న విషయం ముఖ్యమంత్రి గారి దృష్టిలో కూడా ఉన్నది. సత్తుపల్లిలో కొత్తగా ఏర్పడిన టౌన్‌కి ఆనుకొనే సింగరేణి బ్లాస్టింగ్ జరగడం వల్ల సత్తుపల్లి పరిసర గ్రామాల్లో పెద్ద యెత్తున ఇబ్బంది జరుగుతుంది. ఆ బాధితులను మనం ఏ విధంగా ఆదుకుంటాము, సేఫ్టీ మెజర్స్ ఏ విధంగా తీసుకుంటున్నాము, అక్కడ పర్యావరణం దెబ్బతినకుండా మౌలిక సదుపాయల కల్పన కోసం సింగరేణి అఫెక్టెడ్ ప్రాంతాలైన కిష్టాపురం, రేచర్ల, లింగపాలెం సత్తుపల్లిని ఆనుకొని ఉన్న గ్రామల్లో సింగరేణి సంస్థకు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

11.40 ఉ.

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య:–** అధ్యక్షా, సింగరేణి కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి. రాష్ట్రానికే వెలుగులు విరజిమ్ముతున్న కార్మికుల బ్రతుకులు మాత్రం నల్లబారి పోయాయి. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అని ఇటీవల సుప్రీమ్ కోర్టు కూడా తీర్పునిచ్చింది. సింగరేణి ఉత్పత్తి వల్ల చాలా లాభాలున్నాయి. కానీ, వారికి బోనస్, జీతాలు సరిగా ఇవ్వడం లేదు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు ఏజెన్సీ ద్వారా జీతాలిస్తున్నారు. రకరకాల కటింగ్స్ పోయి చాలా చిన్న మొత్తం వారి చేతికి అందుతోంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు నేరుగా జీతాలివ్వాలి. అలాగే సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం చర్యలు చేపట్టాలి. సింగరేణి ఆసుపత్రిలో కార్మికులకే కాకుండా వారి కుటుంబాలకు కూడా వైద్యం అందివ్వాలి. కార్మికులకు ఆరోగ్యం, ఉద్యోగం, సామాజికపరంగా పూర్తి భద్రత కల్పించాలి. దానికి ఉన్నత సమావేశం ఏర్పాటు చేసి కార్మిక ప్రతినిధులతో, యూనియన్‌లతో చర్చించి వారి అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం గుర్తించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):–** అధ్యక్షా, సింగరేణి కార్మికుల మౌలిక సౌకర్యాలకు సంబంధించిన విషయాల్లో గత ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం వారికి సి.ఆర్.టి, ఎస్.ఆర్.టిలకు చిన్న గదులున్న క్వార్టర్స్ కట్టి, ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత, మన గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీరాంపూర్ వచ్చినప్పుడు వారే స్వయంగా కార్మికుల ఇళ్లలోకి వెళ్లి చూసి, వారికి విశాలమైన క్వార్టర్స్ కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వాటికి రూపకల్పన ఏమైనా జరుగుతున్నాయా? మంత్రి గారు కొన్ని హామీలివ్వడం జరిగింది. కారుణ్య నియామకాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సదుపాయం, 10 లక్షల రూపాయల లోన్ వంటి విషయాల్లో పదకొండు హామీలివ్వడం జరిగింది. వాటి పురోగతి ఏమిటని తమరి ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ పుట్టా మధుకర్:–** అధ్యక్షా, గతంలో సింగరేణి సంస్థ అంటేనే ప్రజలకు ద్రోహం చేసే సంస్థగా కాంగ్రెస్ పార్టీ వాళ్లు ముద్ర వేసి వెళ్లారు. నా నియోజకవర్గం మంథనిలో పెద్ద ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఉంది. అద్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ ద్వారా రోజుకు 8000 నుండి 10,000 టన్నుల బొగ్గు తీయవచ్చు. సింగరేణి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా వాస్తవాలను ప్రజలకు చెప్పకపోవడం వల్ల సింగరేణి సమస్యలు చాలా పేరుకుపోయాయి. 20 సంవత్సరాల నుంచి పేరుకు పోయిన భూసేకరణ సమస్యలను తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 70 శాతం పూర్తి చేయడం జరిగింది. నిన్న మనం అసెంబ్లీలో మాట్లాడుకున్న విధంగా ప్రాజెక్టుల కొరకు లక్షలాది ఎకరాల భూసేకరణ చేశామని చెబుతున్నారు. ప్రభుత్వ భూసేకరణ త్వరిత గతిన జరుగుతున్నది కానీ, సింగరేణి సంస్థకిసంబంధించిన భూసేకరణ విషయంలో కొంత ఇబ్బంది ఉన్నది. ఒక్క సింగరేణి సంస్థకే భూసేకరణ అవసరం అని ఆలోచించకుండా చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల, ప్రజలు మన వాళ్లు అని తలచి భూసేకరణ త్వరగా పూర్తి చేసి వాళ్లకు వచ్చే నష్టపరిహారం త్వరగా ఇస్తే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. అప్పుడే సింగరేణిని దుమ్మెత్తి పోయకుండా ఉంటారు. ఈ సింగరేణి సంస్థ మనది, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. మంత్రి గారు రెవెన్యూ అఫిషియల్స్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలి. గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన హామీలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారు? (మైక్ కట్ చేయబడింది)

**శ్రీ ఎన్.దివాకర్ రావు (మంచిర్యాల):–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా కారుణ్య నియామకాలు త్వరగా

చేసే దిశగా సింగరేణి యాజమాన్యం చూడాలి. మా ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ తీసుకున్న సందర్భంలో తాళ్లపల్లి నిర్వాసితులకు దాదాపు 100 మందికి హౌసింగ్ ప్లాట్స్ త్వరగా ఇవ్వాలని, అలాగే తాళ్లపల్లి గ్రామంలో భూమిని తీసుకున్న వారికి ఇంత వరకు ఏ డబ్బైతే ఇవ్వలేదో అది కూడా ఇవ్వాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జి.జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎస్.వెంకట వీరయ్య గారు, ఆర్.క్రిష్ణయ్య గారు, పుట్టా మధుకర్ గారు, ఎన్.దివాకర్ రావు గారు కొన్ని ప్రశ్నలను అడిగారు. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మిక సంక్షేమం గురించి తీసుకున్న చర్యల గురించి, గతంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన హామీల అమలు గురించి అడిగారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, హామీల మేరకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలలో భాగంగా మొదటి సారిగా బోనస్ 2014వ సంవత్సరంలో 18 శాతం ఉంటే, ఇప్పుడు 25 శాతానికి పెంచామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పండుగ అడ్వాన్స్ గతంలో రూ.10,000 ఉంటే , ఇప్పుడు రూ.25,000 పెంచడం జరిగింది. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కంపెనీ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ గతంలో లక్ష రూపాయలు ఉంటే, దాన్ని పది రేట్లు పెంచి రూ.10 లక్షలు చేయడం జరిగింది. గతంలో డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ ఎమ్ఎమ్‌సికి బదులు ఏకమొత్తంగా రూ.5లక్షలు చెల్లిస్తే, ఇప్పుడు రూ.25లక్షలకు పెంచడం జరిగింది. తెలంగాణ ఇంక్రిమెంట్‌ను కూడా వర్కర్లందరికి ఇచ్చాము. సొంత ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల వరకు రుణం తీసుకుంటే వడ్డీ సంస్థే చెల్లించే విధంగా కూడా ఏర్పాటు చేశాము. కరెంటు బిల్లులను కూడా సింగరేణి సంస్థే చెల్లించడం జరుగుతున్నది. కార్మికులతోబాటు వారి తల్లిదండ్రులకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. క్వార్టర్స్‌లో ఏ.సి సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

ఐ.ఐ.టి, ఐ.ఐ.యం చదివే కార్మికుల పిల్లలకు మొత్తం ఫీజులు కూడా కంపెనీ చెల్లిస్తుంది. మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ఏకమొత్తంగా రూ.25లక్షలు లేదా నెలకు రూ.25,000 చెల్లించే పథకాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. మహిళా ఉద్యోగులకు గతంలో ప్రసూతి సెలవులు 12 వారాలు ఉంటే, ఇప్పుడు 26 వారాలకు పెంచడం జరిగింది. క్యాంటీన్‌ను కార్మికుల అభిప్రాయం మేరకు ఆధునీకరించి వారు ఎటువంటి తినుబండారాలు అందుబాటులో ఉంచాలని కోరితే, అదే పద్ధతిలో వారికి అందుబాటులో ఉంచుతాము. అదే విధంగా గనుల్లో బాత్‌రూమ్‌ల నిర్మాణం, స్విమింగ్ పూల్స్, జిమ్ వంటి వాటిని కూడా నిర్మాణం చేస్తామని తెలియజేస్తున్నాను. గతంలో సింగరేణి యాజమాన్యం, కార్మికులు పరస్పరం రెండు విరుద్ధ వర్గాలుగా ఎప్పుడు ఒకరినొకరు శత్రువులుగా చూసుకునే భావన ఉండేది. కానీ, గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో పరిస్థితి మారిపోయింది. యాజమాన్యం, కార్మికులు వేరు కాదు అందరూ కలిస్తేనే ఈ సంస్థ అనే పద్ధతిలో గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యలన్నీ కూడా సఫలీకృతమై అందరూ కలిసి సింగరేణిని అభివృద్ధి చేసుకోవడం అనేది మొదటిసారిగా మనం చూస్తున్నాం. అంతేకాకుండా కార్మికుల సంక్షేమానికి తీసుకునే చర్యలో భాగంగా అంబేద్కర్ జయంతి, రంజాన్, క్రిస్‌మస్ పండుగలను సెలవు దినాలుగా ప్రకటించాము. వివిధ వర్గాలను దృష్టిలో పెట్టుకొని వారి సాంప్రదాయన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆరోగ్య సేవలకు సంబంధించి "మీ కోసం, మీ ఆరోగ్యం కోసం" అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఉచిత యోగా శిక్షణివ్వడం, హైదరాబాదుకు సంబంధించిన సూపర్ స్పెషాలిటీ వైద్యులను సింగరేణి ఆసుపత్రికి పిలిపించి, అక్కడ క్యాంపులు ఏర్పాటు చేసి, కార్మికులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, కావల్సిన వైద్యాన్ని కూడా అందిస్తున్నాము. ఆసుపత్రిలోని అన్ని వార్డులను ఆధునీకరించి, ప్రతి వార్డులో కూడా ఎ.సిని, అత్యాధునిక ఐ.సి.యు యూనిట్‌లను, ఐ.సి.యు వసతులుండే అంబులెన్స్‌ను ఏర్పాటు చేశాము. కొత్తగా వచ్చిన అన్ని రకాల టెక్నాలజీని వైద్య పరంగా పెట్టి కార్మికులకు అందుబాటులో ఉంచడం జరిగింది.

**11.50 ఉ.**

చట్ట పరిధిలో ఇవ్వవలసినవే కాకుండా, చట్ట పరిధి దాటి ఇంకా ఏమి చెయ్యగలిగితే బాగుంటుందని ఆలోచించి, "సింగరేణి ఆణిముత్యాలు" అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి, జాబ్ మేళా నిర్వహించి, ఆరు వేల మంది కార్మికుల పిల్లలకి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి కల్పించడం జరిగింది. ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించిన శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇతర ఉద్యోగాలు పొందే విధంగా ఆ పిల్లలకు అవకాశాలు కల్పించడం జరిగింది. వెంకట వీరయ్య గారు సత్తుపల్లిలో క్వార్టర్స్ ఏర్పాటు గురించి అడిగారు. వంద కోట్ల రూపాయలను క్వార్టర్స్ ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది. అదే విధంగా చిన్నయ్య గారు కూడా అడిగారు. ఇతర ప్రాంతాలలో క్వార్టర్స్ నిర్మాణం కోసం రూ.400 కోట్లు కేటాయించి, దశల వారీగా అన్ని చోట్లా అత్యాధునిక క్వార్టర్స్‌ను నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లుచేయడం జరిగింది. బ్లాస్టింగ్ వల్ల ఇబ్బంది వస్తోందని వెంకట వీరయ్య గారు అడిగారు. దానికి సంబంధించి అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాము. మా దృష్టికి రాని సమస్యల గురించి మాకు తెలియజేస్తే, వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకుంటాము. ఏదైనా నష్టం జరిగితే కాంపన్సేషన్ ఇవ్వడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. ఆయా ప్రాంతాలలో

ఇంకా సేవలను విస్తరింపచేయడానికి ఆరు జిల్లాల కలెక్టర్ల వద్ద, ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయల నిధులను రిజర్వ్ ఫండ్‌గా పెట్టడం జరిగింది. సింగరేణి సంస్థలు ఉన్న ఏరియాలలో ఏ విధమైన ఏర్పాట్లు కావాలన్నా సరిపడా నిధులు కలెక్టర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయి. సభ్యులందరూ కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యక్రమాలన్నీ చేయించుకోవచ్చని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా దివాకర్ రావు గారు, మధుకర్ గారు పాలపల్లి గ్రామానికి సంబంధించి అడిగారు. ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించి మీకు తెలుసు. ల్యాండ్ అక్విజిషన్ అనేది జిల్లా కలెక్టర్ చెయ్యాలి. కొద్దిగా ఆలస్యం జరిగిందని తెలిసినప్పుడు, మీరు ఇన్‌వాల్వ్ అయి కలెక్టర్లతో మాట్లాడండి. డబ్బులకి సంబంధించి ఎక్కడా ఒక్క రూపాయికి కూడా వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదు. సింగరేణి సంస్థకి ఎప్పుడూ అడ్వాన్స్‌గానే ప్రభుత్వం డబ్బు ఇస్తోంది. జిల్లా కలెక్టర్ల దగ్గర డబ్బులు పెట్టడం జరుగుతోంది. స్థానికంగా చిన్న సమస్యలుంటే, గౌరవ శాసనసభ్యులు ఇన్‌వాల్వ్ అయి ఆ సమస్యలు కూడా పరిష్కారం చేసుకుంటే బాగుంటుంది. క్లియర్‌గా ఉన్న ఇష్యూస్‌లో కలెక్టర్లు జాప్యం చేయడం లేదు. ఏవైనా డిస్‌ప్యూట్స్, ఇతరత్రా ఇబ్బందులున్న కేసులను మాత్రమే ఆపడం జరుగుతోంది. వాస్తవానికి, దేశంలో అన్ని కంపెనీల కంటే, మంచి పద్ధతిలో, లాభాల బాటలో నడుస్తున్న కంపెనీ మన సింగరేణి కంపెనీ. కార్మికులందరూ సంతోషంగా ఉండే విధంగా, మూడు సంవత్సరాల కాలంలో, గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని రకాల చర్యలు తీసుకొని, కార్మికుల సంక్షేమమే ముఖ్యమని, వారికి ప్రాధాన్యతనిస్తున్న విషయం గౌరవ శాసనసభ్యులందరికీ తెలిసిన విషయమని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

**MR. SPEAKER:-** Remaining Questions are deemed to have been answered. Question Hour is over.

***3362-Q.-** Sarvasri Solipeta Ramalinga Reddy, Gadari Kishore Kumar and Muthireddy Yadagiri Reddy:- Will the Minister for Agriculture be pleased to state:

a) whether it is a fact that most of the farmers are doing mulberry cultivation now a days;

b) if so, whether suitable conditions are available for such cultivation in Telangana State;

c) if so, whether any measure have been taken to expand the said cultivation; and

d) the extent of mulberry cultivation, the number of farmers cultivating such crop and the production of silkworm cocoon before and after formation of Telangana State?

**3362-A.-** Minister for Agriculture & Co-operation (Sri Srinivas Reddy Pocharam.)

a) Yes Sir.

b) Yes Sir.

c) Yes Sir.

d)

[redacted]

***3219-Q.-** Sri Sunnam Rajaiah:- Will the Minister for Transport be pleased to state:

a) the assurances given to employees of TSRTC;

b) whether the said assurances are implemented;

c) wheteher the Government is paying for losses sustained to RTC in rural and urban areas, as a social responsibility every year;

d) the measures being taken with regards to wage agreement from 1st April, 2017, new appointments, provision of medical facilities, redressal of problems of woman employees?

**3219-A.-** Minister for Transport, Roads & Buildings (Sri Nageshwar Rao Thummala).

a) The assurances given at the time of RPS-2013 are furnished at Annexure-A.

b) Yes sir.

c) Yes sir.

d) **I. Wage Agreement from 1st April 2017** - The validity of the exisiting RPS 2013 ended by 31.03.2017. On the representation of recognized union, a negotiating committee has been constituted to discus the modalities on implementation of RPS 2017 and other service conditions to the employees of corporation as part of RPS 2017. Accordingly, series of meetings are in progress with the representatives of rcognized union.

**II. New Appointments** - The Government of Telangana State Vide G.O.Ms.No. 171 of Finance (HRM.II) Department, dated 22.11.2017 and G.O.Ms.No.11, dated 17.02.2018 have accorded sanction for filling up of 39 Junior Assistant (Finance), 33 Junior Assistant (Personnel), 123 Mechanincal Supervisor Trainee (MST), 84 Traffic Supervisor Trainee (TST) and 280 RTC Constable posts.

**III. Provision of Medical Facilities** - The following medical facilities are provided by TSRTC to its employees-

- 200 bedded hospital at Tarnaka.
- 10 bedded hospital at Karimnagar.
- Five (5) dispensaries in Twin cities.
- Eight (8) dispensaries in Telangana Districts.

In addition to the above, the corporation has appointed 31 referral hospitals in twin cities and 14 referral hospitals in the distrcts of Telangana for providing specialized medical treatment to its employees. Further, there is no limit over the extent of expenditure incurred on each of the employees towards medical treatment.

**IV. Redressal of Problems of Women employees** - The problems of Women employees are taken note of from time to time and the same are redressed. The facilities provided to the women employees of TSRTC are furnished in Annexure-B.

**Annexure- 'A'**

**Answer to Part (a) of the LAQ No. 3219 (St.)**

Assurances given at the time of RPS 2013 are furnished hereunder:

1) To allow a fitment benefit of 44% with effect from 01.04.2013 to all employees of Telangana RTC and implement the same form the salary bill of June, 2015 payable on 01.07.2015.
2) To pay arrears accured on account of the above pay revision for the period from 01.04.2013 to 31.05.2015 as follows:

a) Pay 50% of arrears in 3 installment on festivals Dasara 2015 and Ugadi 2016 and Dasara 2016.

b) To keep the remaining 50% arrears payable to employees in the form of Bonds for a period of 5 years and the same will be paid after 5 years with interest @ 8.75% per annum. In case of retired employees, the arrears will be paid at the time of release of 1st installment on the occasion of Dasara 2015 to the service employees and for retiring employees, the arrears will be paid at the time of retirement.

3) To withdraw all police cases booked against the employees who particiapted in the strike.

4) The employees who were placed under suspension during the strike period for having involved in misconduct cases will be taken on duty duly exonerating form the charges.

5) To treat the strike period as leave due in case of employees who participated in the strike.

6) To regularize all the contract Drivers and Conducters who are on rolls as on 13.05.2015.

7) To provide free travel facility upto Express Services to the retired employees.

**Annexure- 'B'**

**Answer to Part (d) of the LAQ No. 3219 (St.)**

The following facilities are provided to the Women employees of TSRTC in an effort to redress their grievances.

1) 3 days causal leave is granted to Lady conductors in addition to 15 days Causal Leave.
2) Maternity leave for 180 days (to both regular and causal).
3) Maternity leave for 120 days (to contract women employees).
4) Hysterectomy leave for 30 days.
5) Nutrition allowance @ Rs. 300/- per month during the period of maternity leave.
6) 2 sets of uniform cloth per year.
7) Separate restrooms and toilets at all working places.
8) Payment of full HRA/CCA during the period of maternity leave.
9) Sanction of compensatory off/Holiday to those women employees who perform duty on International Women's day i.e. on 8th March of every year.
10) Bread Winner Scheme: Jobs offered at present under the scheme:

    i) Conductors

    ii) RTC Constable

11) a) Prior to 2015 married daughters were not eligible for employment.

b) Now i.e. from July 2017 even married /divorced/widow daughter are made eligible for employment under bread winner scheme.

c) Minimum Height is reduced from existing 153 cms. to 147 cms. in respect of women candidates for employment under bread winner scheme.

d)Physically efficiency test (PET) - The Female candidates must qualify 1 event out of three events for the post of RTC Constable in TSRTC.

12) As per the Government instructions, the complaints committee comprising of women officers and social workers from non-governmental organizations have been constituted at Corporate and District levels to take action on the sexual harassment complaints lodged by women employees of the corporation.

***3412-Q.-** Sarvasri Manchireddy Kishan Reddy, Guvvala Balaraj and Durgam Chinnaiah:- Will the Minister for Energy be pleased to state:

a) the quantum of installed Solar energy capacity in the State presently;
b) whether a fact that Telangana stands in the number one position in the Country in Solar Installed capacity;
c) if so, the details thereof?

**3412-A.-** Minister for Energy (Sri. Jagadish Reddy Guntakandla).

a) 3282.67 M.W.

b) Yes Sir.

c) The details of Solar Power Plants existing in Telangana as on 28.02.2018 are as follows:

| Sl. No. | Details | Commissioned with Grid | |
|---|---|---|---|
| | | Nos. | Cap. MW |
| **Solar Power Projects (PPA with TSDISCOMs)** | | | |
| 1 | JNNSM (RPSSGP) | 5 | 4.75 |
| 2 | NTPC Vidyut Vyapar Nigam (PPAs Combined AP) | 6 | 49.81 |
| 3 | Competitive Bidding - 2012 | 31 | 162.00 |
| 4 | Open Offer - 2013 Individual Generators - 12 (130 MW) Individual Generators under Solar Park - 31(59.50 MW) | 43 | 189.5 |
| 5 | Competitive Bidding - 2014 | 33 | 513.00 |
| 6 | Competitive Bidding - 2015 Group-I (Injection at 33kv) - 33 (438 MW) Group-II (injection at 132 kv & above) - 24 (1262.90 MW) | 57 | 1700.9 |
| 7 | NTPC Bundled Power - 2016 | 14 | 400.00 |
| 8 | Solar Roof Top under net metering | 1428 | 26.92 |
| Total Solar Power Projects (PPA with TSDISCOMs) | | 1617 | 3046.88 |
| **Solar Power Projects under Third Party Sale/Captive use** | | | |
| 1 | 3rd Party Sale | 30 | 141.02 |
| 2 | Captive use | 21 | 94.77 |
| 3 | Solar Power Projects under Third Party Sale / Captive use | 51 | 235.79 |
| **TOTAL SOLAR POWER PROJECTS** | | 1668 | 3282.67 |

***3391-Q.-** Sri Alla Venkateshwar Reddy:- Will the Minister for Scheduled Tribes Dvelopment & Tourism & Culture be pleased to state:

a) whether there are any proposals to identify Koli Sagar, Sarala Sagar, Ramanpadu Projects as Tourist Centres in Devarakadra Constituency;

b) if so, the details thereof?

**3391-A.-** Minister for Scheduled Tribes Dvelopment & Tourism & Culture (Sri Chandulal Azmeeraj).

a) No Sir.

b) Does not arise.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం గురించి చర్చించాలని కోరుతూ శ్రీ జి. కిషన్‌రెడ్డి గారిచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది.

2. రాజేంద్రనగర్‌లోని కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయంలో ఉద్యోగ ఖాళీల భర్తీపై చర్చను కోరుతూ శ్రీ ఆర్. కృష్ణయ్య గారిచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది.

3. సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది.

## జీరో అవర్

**శ్రీ బి. మదన్‌లాల్ (వైరా):-** అధ్యక్షా, నాది వైరా నియోజకవర్గం. అక్కడ అయిదు జీవనదుల లాంటి వాగులు, వంకలు ఉన్నాయి. బుగ్గవాగు, రాళ్లవాగు, నిమ్మవాగు, సిరిపురం - మధిర వాగు, వైరా రిజర్వాయం కింద వెళ్లేవాగు ఈ విధంగా మొత్తం అయిదు వాగులున్నాయి. జీవనదుల్లాగ ఈ వాగుల్లో ఎండాకాలం కూడా నీళ్లు ఉంటాయి. కాని, ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు ఆ నీళ్లు ఏ రకంగానూ ఉపయోగపడం లేదు. చెక్ డ్యామ్స్ లేకపోవడం వల్ల నీళ్లు మొత్తం సముద్రంలోకి వెళ్లిపోతున్నాయి. కాబట్టి, దయచేసి ఈ అయిదు వాగుల మీద ఎనిమిది చెక్‌డామ్స్‌ను నిర్మిస్తే, ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులకు ఉపయోగపడతాయి. బోర్లలో నీటి మట్టం పెరిగి, బోర్ల ద్వారా వ్యవసాయం చేసుకునేవారికి కూడా ఉపయోగపడతాయని మనవిచేస్తున్నాను. తప్పకుండా ఈ ఎనిమిది చెక్‌డ్యామ్స్‌ను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:** అధ్యక్షా, గౌరవ సభ్యులు మదన్‌లాల్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి పాసాన్ చేయడం జరుగుతుంది.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آپ کا بہت شکریہ۔ میں وقفہ صفر میں آج جو مسئلہ اٹھانے جا رہا ہوں، وہ معذورین سے تعلق رکھتا ہے۔ محکمہ بہبود معذورین اور صدور محکمہ جات کے بشمول اضلاع میں معذورین کے لئے مخلوعہ جائیدادوں پر تقررات کی ضرورت ہے اور فی الوقت یہ عہدے خالی پڑے ہوئے ہیں۔ میں حکومت سے یہ بھی درخواست کرتا ہوں کہ معذورین کے لئے صد فیصد رعایت کے ساتھ پانچ لاکھ روپے کا قرض دیا جائے جس کا بینک سے کوئی تعلق نہ ہو۔ اس کے علاوہ معذورین کی بہبود کے لئے RPD Act کے بابت 2016 پر ریاست تلنگانہ میں عمل آوری پر غور و خوص کیا جائے۔ جاریہ سال محکمہ کے لئے مختص بجٹ میں سے معذورین کے لئے بھی خاطر خواہ بجٹ مختص کیا جائے کیونکہ معذور افراد اپنے طور پر کچھ کرنے سے قاصر رہتے ہیں۔ اس کو پیش نظر رکھنے کی ضرورت ہے۔ شکریہ۔

**శ్రీ కె. తారకరామారావు (సమాచార, సాంకేతిక విజ్ఞాన మరియు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి):–** అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. దానిని తర్జుమా చేసి గౌరవ మంత్రి గారికి అందజేస్తాము.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):–** అధ్యక్షా, ఖమ్మం నియోజకవర్గంలో, మైనారిటీ సోదరుల కోసం కొత్త షాదీఖానా నిర్మాణానికి సంబంధించిన అంశం ఇది. ఈ కొత్త షాదీఖానా కోసం వక్ఫ్‌బోర్డ్ నుండి భూమిని కేటాయించాలని కలెక్టర్ గారిని రెండు ఎకరాలను అడగడం జరిగింది. వక్ఫ్‌బోర్డ్ నుండి కేటాయింపులు చేయడం కొంత ఆలస్యం అవుతోంది. దానికి సంబంధించి, సీయం గారి హామీ మేరకు, మా దగ్గర డబ్బులు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం, వక్ఫ్‌బోర్డుని ఆదేశించి, లీజు ప్రక్రియను పూర్తి చేయించి, ఆ భూమిని నూతన షాదీఖానా నిర్మాణానికి అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

12.00 మ.

**డా.కె. లక్ష్మణ్:** అధ్యక్షా, ఇది విద్యా శాఖామాత్యులకు సంబంధించినది. నేను ప్రస్తావించబోయే అంశాన్ని గత సమావేశాలలో కూడా ప్రస్తావించగా విద్యాశాఖ మంత్రి సదరు అంశం మీద సానుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నేటివరకు అది అమలు జరగలేదు. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది స్కూల్ అసిస్టెంట్లు జోనల్ కేటగిరీ కింద ఎంపికైనప్పటికీ వారిని జోనల్ కేటగిరీ కింద పరిగణించకుండా, జిల్లాస్థాయి కేడర్‌గానే కొనసాగిస్తున్నారు. చాలామంది స్కూల్ అసిస్టెంట్లు సంవత్సరాల తరబడి అదే వృత్తిలో కొనసాగుతూ వారికి ప్రమోషన్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాన్ని నేను సభలో లేవనెత్తినప్పుడు స్వయంగా కడియం శ్రీహరిగారు స్పందించి, అధికారుల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వీరందరూ జోనల్ కేటగిరీ కిందనే నియమింపబడ్డారని ఏపీపీఎస్సీ కూడా స్పష్టమైన సమాచారాన్ని ఇచ్చింది. ఈ విషయం మీద మంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించారు కానీ ఎక్కడో జరిగిన అధికారుల జాప్యం వల్ల, సదరు స్కూల్ అసిస్టెంట్ల కుటుంబాలు బాధ పడుతున్నాయి. ప్రతిరోజూ వారు హైదరాబాదుకు వస్తున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిగారు స్పందించి వెంటనే వారి సమస్యకు పరిష్కార మార్గం చూపించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:–** అధ్యక్షా, లక్ష్మణ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. గౌరవ విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళతాము.

**శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం):–** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించినది. ఈ మధ్య మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ అవకాశముంటే అక్కడ కెనాల్ ద్వారా చెరువులను నింపుతున్నందుకు పంట దిగుబడి కూడా బాగా వస్తున్నది. రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. కానీ ఇంతకాలం ఎండిపోయిన గడ్డకు నీళ్లు వస్తున్నందున ఒర్రెలు, వంకలలోకి నీళ్లు పోతున్నాయి. కాబట్టి కెనాల్ నుంచి ట్యాంకు వరకు ఫీడర్ ఛానల్ మాదిరిగా అయిదారు ఫీట్లు ఛానల్‌ను ఎక్కువ చేసుకుంటే, కెనాల్ నుంచి ట్యాంకు వరకు చాలా సులువుగా నీళ్లు పంపించుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. లేదంటే, పంట పొలాల మీదుగా నీళ్లు వెళ్లి రైతులు ఇబ్బంది పడుతున్నారు. రెండవది, రాష్ట్రంలో చాలా కొత్త బ్రిడ్జిల నిర్మాణాలు చేపడుతున్నారు, చాలా సంతోషం. ఎక్కడ బ్రిడ్జి కట్టినా అక్కడ దాని సామర్థ్యం మేరకు నీటిని ఆపాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిగారు లేవనెత్తిన అంశాన్ని గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యుల దృష్టికి తీసుకెళతాము.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–** అధ్యక్షా, 2000 సంవత్సరంలో నియమితులైన గోపాలమిత్రులు మన తెలంగాణ రాష్ట్రంలో 1350 మంది పనిచేస్తున్నారు. వీరికి రూ.16,500 కనీస వేతనం కావాలని, పశు సంవర్థక శాఖలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులలో గోపాలమిత్రులను నియమించడంతోబాటు విద్యార్హతలను బట్టి వెటర్నరీ అసిస్టెంట్లుగా నియమించాలని, వీరు ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.5లక్షల పరిహారంతోబాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో ఈ పశు సంపదను కాపాడేందుకు RMP డాక్టర్లు ఏ రకంగా పనిచేస్తున్నారో, అదే మాదిరిగా గోపాలమిత్రలు కూడా పనిచేస్తున్నారు. MBBS కంటే కూడా వెటర్నరీ కోర్సు ఎక్కువగా ఉండటం వలన విద్యార్థులు ఉత్సాహం చూపించక చాలా

మండలాలలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి ఈ గోపాలమిత్ర సర్వీసును ఉపయోగించుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పట్నం మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ దుర్గం చిన్నయ్య:-** అధ్యక్షా, ఈ ప్రశ్న గౌరవ పట్టణాభివృద్ధి శాఖామాత్యులకు సంబంధించినది.2010 సంవత్సరం గత ప్రభుత్వ హయాంలో మా బెల్లంపల్లి నియోజకవర్గంలో రూ.201 కోట్లతో మునిసిపాలిటీ మంచినీటి పథకం మంజూరైనప్పటికీ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ స్కీం అమలుకు నోచుకోలేదు. గత 25 రోజుల నుంచి మంచిర్యాల దగ్గర గోదావరి నుంచి బెల్లంపల్లికి ఆ స్కీంను ప్రారంభించారు. అయితే, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సదరు స్కీము గురించి రూ.19 కోట్లకు టెండరు ఖరారు చేసి ఆ పనులను మెగా కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పజెప్పడం జరిగింది. అప్పుడు నాణ్యమైన పైపులు వేయనందున నీళ్లు వదిలిన పది నిమిషాలలోనే పైపులు పగిలిపోతున్నాయి. గతంలో కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగా మంత్రిగారు కూడా సదరు ఏజెన్సీని పిలిపించి చాలా సీరియస్‌గా ఆదేశించడం కూడా జరిగింది. అయినప్పటికీ అక్కడ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ విషయంలో మంత్రిగారు సత్వరమే చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు దుర్గం చిన్నయ్య గారి నియోజకవర్గమైన బెల్లంపల్లిలో అర్బన్ మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా అక్కడి మంచినీటి సమస్యను సత్వరమే పరిష్కరిస్తాము.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, అటవీ శాఖలో స్ట్రైకింగ్ పోస్టుల్లో బేస్ క్యాంపులలో 2,753 మంది గిరిజన యువకులు మరియు ఇతర ప్రజలు పని చేస్తున్నారు. వారికి చాలీచాలని వేతనం మాదిరిగా రూ.6,400 మాత్రమే వస్తున్నది. వాళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, మణుగూరు, ఇల్లందు, భద్రాచలం డివిజన్‌లలో పనిచేస్తున్నారు. వీరికి జి.ఓ.నెం.14ను అమలు జరుపుతూ వేతనాలు పెంచాలి. ఎందుకంటే వీరందరూ గత 8 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. వీరికి రక్షణ లేదు, భద్రత లేదు, ఇఎస్ఐ వంటి సదుపాయాలు కూడా లేవు. కాబట్టి వెంటనే కనీస వేతనాలను చెల్లించడంతోబాటు ఇఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నాను.

**శ్రీ పట్నం మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ వి.ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):-** అధ్యక్షా, ఇది మార్కెటింగ్ శాఖామాత్యులకు మరియు వ్యవసాయ శాఖామాత్యులకు సంబంధించిన అంశం. మొక్కజొన్న పంట మన తెలంగాణ రాష్ట్రంలో మేజర్ పంట. దీనికి కనీస మద్దతు ధర రూ.1410 ఉన్నప్పటికీ వ్యాపారులు మాత్రం రూ.1100 కంటే ఎక్కువ ధర చెల్లించడం లేదు. కాబట్టి వీలైనంత త్వరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కనీస మద్దతు ధర రూ.1410 వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:-** అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రి గారు సదరు విషయం గురించి చర్చించారు. త్వరలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! میں نہایت ہی افسوس کے ساتھ ایوان کو یہ بتانا چاہتا ہوں کہ اوقافی جائیدادوں کے تحفظ میں پولیس وقف بورڈ سے تعاون نہیں کر رہی ہے۔ پولیس انسپکٹرس واضح طور پر کہہ رہے ہیں کہ وہ Gazette کو نہیں مانتے۔ اوقافی جائیدادوں کی تباہی سے ہر کوئی واقف ہے، لیکن پولیس کا بھی ایک اہم رول ہوتا ہے۔ حیدرآباد میں کاروان، کلثوم پورہ اور دبیر پورہ پولیس اسٹیشن کے انسپکٹرس وقف بورڈ اور اس کے گزٹ کو ماننے سے صاف طور پر انکار کر رہے ہیں۔ ہٹ دھرمی کر کے ناجائز قابضین کی حوصلہ افزائی کر رہے ہیں۔ وقف بورڈ کے عہدیداروں نے ایک کیس میں لکھا کہ قبور کو توڑ کر ڈیری فارم بنایا گیا ہے، اس کے خلاف کیس بک کرو، تو پولیس انسپکٹر وقف بورڈ کو لیٹر لکھتا ہے کہ پہلے وقف بورڈ کی ملکیت سے متعلق ریکارڈ فراہم کریں۔ یہ نہایت ہی افسوس کی بات ہے۔ ایسے لوگ اوقافی جائیدادوں کی تباہی کے ذمہ دار ہیں، لیکن حکومت کو بدنام کرنے کے لئے یہ فرقہ پرست پولیس آفیسرس وقف بورڈ کو مراسلہ لکھتے ہیں کہ تمہاری جائیداد ہے تو پہلے ہمیں لیٹر دو، ہم اس کے بعد غور کریں گے۔ وقف بورڈ کے عہدیدار Gazette لے کر جاتے ہیں تو ان کے خلاف بدزبانی کرتے ہوئے کہتے ہیں کہ ہم Gazettes کو نہیں مانتے۔ میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ کلثوم پورہ انسپکٹر اور دبیر پورہ انسپکٹر کے خلاف انکوائری کریں وار خطاوار ثابت ہونے پر سخت کارروائی بھی کی جائے تاکہ اوقافی جائیدادوں کا تحفظ ہو، غیر سماجی عناصر کی حوصلہ افزائی بند ہو اور حکومت کی بدنامی نہ ہونے پائے، حکومت کو اس پر سخت کارروائی کرنی چاہئے۔

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు పాషాఖాద్రీ గారు వక్ఫ్ భూముల పరిరక్షణ అంశాన్ని లేవనెత్తారు. సదరు విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళతాము.

**శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి (మక్తల్):-** అధ్యక్షా, మా మక్తల్, నారాయణ్‌పేట్ నియోజకవర్గాలు కర్ణాటక బార్డర్‌లో ఉంటాయి. మాకు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలోనే కర్ణాటక బార్డర్ ఉంటుంది. మా దగ్గరికి కర్ణాటక బస్సులు ఎక్కువ వస్తున్నాయి. కానీ మన రాష్ట్ర బస్సులు మాత్రం రావడం లేదని ఇదే సభలో గత రెండు, మూడు సమావేశాల నుంచి మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. అదే విధంగా ఆత్మకూర్ మండలంలో బస్ డిపో కోసం కూడా మంత్రి గారికి విన్నవించుకున్నాము. బస్ డిపో ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని కూడా కేటాయించుకోవడం జరిగింది.

కాబట్టి దయచేసి ఆత్మకూరు మండలంలో కొత్త బస్ డిపోకు మంజూరు ఇస్తూ, మా నియోజకవర్గానికి కొత్త బస్సులు వేయాలని కోరుతున్నాను.

**శ్రీ పట్నం మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు రాంమోహన్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా అధికారులతో ఒక స్పెషల్ మీటింగ్ ఏర్పాటుచేసి వారి సమస్యను పరిష్కరిస్తాను.

12.10 మ. **శ్రీ ఎమ్. కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం):-** అధ్యక్షా, నా నియోజకవర్గమైన ఇబ్రహీంపట్నంలో భూ రికార్డుల ప్రక్షాళన గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన పూర్తైంది. రైతుల వద్ద ఇప్పటికే పాత పట్టా పాసు పుస్తకాలు ఉన్నాయి. ఎస్సీలు, ఎస్టీలు, ప్రస్తుతం కబ్జాలో ఉన్నవాళ్లందరి పేర్ల మీద ఆయా భూములకి సంబంధించిన పట్టా పాసు పుస్తకాలు ఉన్నప్పటికీ, పది రోజుల క్రితం ఆ భూములు గురించి భూదాన్ బోర్డు తమకు లేఖలు రాసిందని, రెవెన్యూ అధికారులు చెబుతూ రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు వాస్తవంగా వంద శాతం వారికే న్యాయం జరుగుతుందని చెప్పినప్పటికీ, ఆవిధంగా, కాకుండా రెండు, మూడెకారాల భూముల్ని కబ్జా చేసిన వాళ్లందర్నీ ఆయా భూములు సీలింగ్, భూదాన్ భూములని చెబుతూ రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నందున రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. ఈ అంశం చాలా సీరియస్‌గా ఉన్నందున, గత 40-50 సంవత్సరాలుగా ఫారెస్టు భూముల్లో కూడా పొసెషన్‌లో ఉన్న రైతులకు ఖచ్చితంగా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి గారిని, రెవెన్యూ శాఖామాత్యులని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి గారు తెలియజేసిన అంశాన్ని సీరియస్‌గా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట్):-** అధ్యక్షా, ఈ నెల మార్చి 25వ తేదీన నిర్మల్ పట్టణంలో శ్రీరామనవమి శోభా యాత్ర చేపడుతున్న సమయంలో ఒక ప్రార్థనా మందిరం నుంచి ఊరేగింపుపై రాళ్లతో దాడి చేయడం వల్ల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ఇతర పోలీసు అధికారులతో సహా, అనేక మంది అమాయకులైన భక్తులు గాయపడ్డారు. నిర్మల్, భైంసాల్లో ఊరేగింపులు జరిగిన సందర్భాల్లో ఈరకమైన దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులు చేసిన వారిని వదిలేసి అమాయకులపై కేసుల్ని పెడుతున్నారు. శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా నిర్మల్‌లో దాడి జరిపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో నిర్మల్, భైంసాల్లో ఇటువంటి చర్యలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు జి. కిషన్ రెడ్డి గారు శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా నిర్మల్‌లో జరిగిన అవాంఛనీయ సంఘటనల గురించి తెలియజేసిన అంశాన్ని హోం శాఖ మంత్రి గారి దృష్టికి తప్పకుండా తీసుకువెళ్తాను.

**శ్రీ ఎమ్. భూపాల్ రెడ్డి (నారాయణఖేడ్):-** అధ్యక్షా, మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ బీ.టి. రోడ్ల రెన్యువల్ కోసం 25 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. నా నియోజకవర్గంలో ఇంకా కొన్ని రోడ్లు రెన్యువల్ కాకుండా మిగిలినందున వాటి రెన్యువల్ కోసం మరో 15 కోట్ల రూపాయల్ని మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ భూపాల్ రెడ్డిగారు తెలియజేసిన విషయాన్ని నోటు చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి సమస్యని తప్పకుండా పరిష్కారం చేయిస్తాము.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాల్లో 2015-16 సంవత్సరంలో మాత్రమే బీ.సీ. కార్పొరేషన్స్ నుంచి బీ.సీ. ఫెడరేషన్స్‌కి దరఖాస్తులు ఆహ్వానించారు. బీ.సీ. కార్పొరేషన్‌కి 1.31 లక్షల దరఖాస్తులు రాగా, 14 వేల దరఖాస్తులకు రెండు సంవత్సరాల్లో రుణాలు అందించారు. ఇంకా మిగిలిన 1.17 లక్షల మంది దరఖాస్తుదారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. 12 ఫెడరేషన్ల నుంచి 1.66 లక్షల దరఖాస్తులు రాగా, నాలుగు, ఐదు వేల మందికి లోపే రుణాలు అందించినందున మిగతా దరఖాస్తుదారులను పరిశీలించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం రుణాల కోసం దరఖాస్తులు కూడా ఆహ్వానించ లేదు. రానున్న రెండు, మూడు రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఎమ్‌బిసి కార్పొరేషన్ నుంచి వెయ్యి కోట్ల రూపాయలను డైవర్ట్ చేసి పి.డి. అకౌంట్‌లో పెట్టి, ఈ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు దారులకి రుణాలందించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య తెలియజేసిన విషయాన్ని నోటు చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాము.

**శ్రీ నల్లాల ఓదెలు (చెన్నూర్):-** అధ్యక్షా, 14 సంవత్సరాల క్రితం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మా నియోజకవర్గంలో లెదర్‌పార్కుకి భూమి పూజ చేసినప్పటికీ అది ఇంకా పెండింగ్‌లో ఉంది. గతంలో అక్కడ సుమారు 400 మంది దళితులకు శిక్షణ ఇప్పించడం జరిగింది. మా ఎస్సీ నియోజకవర్గానికి ఒక లెదర్ పార్కు వచ్చినట్లైతే వేలాది మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. కావున, లెదర్‌పార్కు ఏర్పాటు విషయమై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నల్లాల ఓదెలు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب کو یہ بتانا چاہتا ہوں کہ عثمان ساگر کی پائپ لائن سے آصف نگر ذخیرہ آب کو پانی آتا ہے۔ یہ نظام کے دور کا canal اور conduit ہے جس سے متصل پوپل گوڑہ، منی کنڈہ، شیخ پیٹ، ٹولی چوکی جیسے علاقوں میں واٹر ورکس کی زمین پر ناجائز قبضے کرکے اس پر ڈیری فارمس بنائے گئے اور ان پر کئی شیڈس ڈال کر ان میں پلاسٹک کے گودام قائم کئے گئے۔ یہ واٹر ورکس کی قیمتی زمین ہے۔

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు కౌసర్ గారు నాలాల మీద కొన్ని చోట్ల కబ్జాలు జరిగాయని చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

**డా. తాటికొండ రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్):–** అధ్యక్షా, అవిభక్త ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ప్రతి రాష్ట్రానికి ఒక అంతర్జాతీయ మెగా లెదర్ పార్క్ ఇవ్వడం జరిగింది. ఆ రోజున నెల్లూరు కృష్ణపట్నానికి మెగా లెదర్ పార్క్‌ని ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఏర్పడిన తరువాత మన రాష్ట్రానికి ఒక మెగా లెదర్ పార్కు కావాలని కోరుతూ మన రాష్ట్రంలోని 13 మిని లెదర్ పార్కుల్లోని స్టేషన్ ఘన్‌పూర్‌ని సెలెక్ట్ చేసి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. అదే విధంగా దాదాపు 173 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ చేసి, టి.ఎస్.ఐ.ఐ.సి.కి కూడా పంపించడం జరిగింది. ఘన్‌పూర్‌లో టెక్స్‌టైల్ పార్కు కోసం మరో రెండు ప్రాంతాల్లో స్థలాన్ని సేకరించడం జరిగింది. కావున, అంతర్జాతీయ మెగా లెదర్ పార్కు ఏర్పాటుకై కృషి చేయాలని పరిశ్రమల శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. తాటికొండ రాజయ్య గారు, స్టేషన్ ఘన్‌పూర్‌లో అంతర్జాతీయ మెగా లెదర్ పార్కు గురించి ప్రస్తావించిన విషయంలో సంబంధిత ప్రయత్నాలు కొనసాగిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సహకారం రావాల్సి ఉంది. రాష్ట్రప్రభుత్వపరంగా వారు కోరిన విధంగా తగు చర్యలు తీసుకుంటాము.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్:–** అధ్యక్షా, మహా నగరం స్వచ్ఛ సర్వేక్షణలో పోటి పడి అడుగులు ముందుకు వేస్తున్నాము. నా నియోజకవర్గంలోని క్యాంప్ - 3,4,5 లు ఉస్మానియా యూనివర్సిటీలో అంతర్భాగంగా ఉంటాయి. అక్కడ సుమారు వేయి కుటుంబాలు టాయిలెట్స్ లేకుండా ఉన్నాయి. ఓపెన్ డిఫకేషన్‌ని పూర్తిగా నియంత్రించాలని భావిస్తున్నందున స్వచ్ఛ భారత్, స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా అక్కడ వ్యక్తిగత మరుగుదొడ్లకు అవకాశం కల్పించాలని మంత్రి గారిని కోరుతున్నాను. వెయ్యి కుటుంబాలవారు విద్యుత్, కరెంటు మీటర్లు లేకుండా అంధకారంలో అయ్యో రామచంద్రా అని అనుకుంటూ జీవితాన్ని గడుపుతున్నారు. దీంట్లో మైనారిటీలు, గిరిజనులు, బలహీనవర్గాల వారు అధికంగా ఉన్నారు. వారి జీవితాల్లో వెలుగులు వెలిగించాలని పురపాలక మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ లేవనెత్తిన విషయాన్ని గతంలోనే పరిశీలించడం జరిగిందనే విషయం వారికి కూడా తెలుసు. ఆ భూమి ఉస్మానియా యూనివర్సిటిలో అంతర్భాగమైనందున ఉస్మానియా యూనివర్సిటి నుంచి కూడా అభ్యంతరాలు ఉన్నాయి. కావున, ఈ విషయమై గౌరవ విద్యాశాఖ మంత్రి గారిని సంప్రదించి హైదరాబాదులో బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రించే దిశగా ఒక నిర్ణయాన్ని తీసుకుంటాము.

**శ్రీ కె.పి. వివేకానంద్:–** అధ్యక్షా, శాసన పరిషత్తు ఛైర్మన్, తమ మరియు ఆర్థిక శాఖ మంత్రి గార్ల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన బీ.సీ. ప్రజాప్రతినిధుల సమావేశంలో బీ.సీ. జాబితా నుంచి తొలగించబడిన జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.3 లోని తూర్పు కాపు, కళింగ, కొప్పుల వెలిమ, శెట్టి బలిజ మొదలగు 26 కులాల్ని తిరిగి బీ.సీ. జాబితాలో చేర్చాలని తీర్మానం చేయడం జరిగింది. బీద ప్రజానీకం ఉత్తరాంధ్ర నుంచి వచ్చి నాలుగైదు దశాబ్దాలుగా ఇక్కడ ఉన్నందున త్వరగా నిర్ణయం తీసుకుని వీరికి న్యాయం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

12.20 మ.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు కె.పి. వివేకానంద్ గారు లేవనెత్తిన 26 బి.సి. కులాలను బి.సి. జాబితాలో చేర్చే అంశాన్ని, సంబంధిత మంత్రి జోగు రామన్న గారి దృష్టికి తీసుకెళతాము.

**శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్):–** అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ రోడ్డుకు సంబంధించిన బి.టి. రోడ్డు వేసి సుమారు 10 సంవత్సరాలు అయ్యింది. వాటిని రెన్యువల్ చేయాల్సిన అవసరం ఉంది. అప్పటి పంచాయతీరాజ్ మంత్రిగా కె.టి.ఆర్.గారు ఉన్నప్పుడు కొన్ని రోడ్లు పూర్తయ్యాయి. కానీ, సుమారు 70 కిలో మీటర్ల రోడ్లు పూర్తి కావాల్సి ఉంది. ఈ రెండేళ్ల నుండి ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా మంజూరు చేయలేదు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు నాలుగు రోడ్లకు సంబంధించిన పనులకు మంజూరు ఇచ్చారు. టెండర్లు కూడా పూర్తయ్యాయి. కానీ, పనులు మొదలు పెట్టలేదు. ఈ వేసవి కాలంలో పనులు మొదలు పెట్టించాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, సభ్యులు రెడ్యానాయక్ గారు చెప్పిన పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ ఆర్ రోడ్లకు సంబంధించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణపేట్):–** అధ్యక్షా, పాలమూరు జిల్లా వలసల జిల్లా అని పేరుగాంచింది. అందులో నారాయణపేట డివిజన్ నుండి దాదాపు 20 నుండి 25 శాతం కార్మికులు ప్రతి రోజూ ఐదారు బస్సుల్లో ముంబాయి, పూనే వంటి ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ వాళ్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మన కార్మిక శాఖ మంత్రివర్యులు వీలుంటే ముంబాయిలో తెలంగాణ కార్మిక భవనాన్ని ఏర్పాటు చేసి, తగు ఆఫీసర్లను నియమించాలని కోరుతున్నాను. ఇక్కడి నుండి అక్కడకు వెళ్లిన వారి వివరాలను రాసుకుని వారి బాగోగులు చూడాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాళ్లు అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా, ఒక భరోసా ఇచ్చే విధంగా మన ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని కార్మిక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, సభ్యులు రాజేందర్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. కార్మిక శాఖ మంత్రికి తెలియజేస్తాను.

**శ్రీ జి. విఠల్ రెడ్డి (ముథోల్):–** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న ఆర్. అండ్ బి. శాఖకు సంబంధించిన ప్రశ్న. ముథోల్ నియోజక వర్గంలోని పంచగుడి బ్రిడ్జి శంకుస్థాపన చేసి తిరిగి వచ్చే సమయంలో, ఆ ప్రాంతంలోనే శిథిలావస్థలో ఉన్న అర్లి బ్రిడ్జిని స్వయంగా సందర్శించి దానికి తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎస్.ఇ. గారికి సూచించారు. ఇ.ఎన్.సి. గారికి ఎస్.ఇ. గారు, రూ.50 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపించారు. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వానికి కూడా అందినందున, సంబంధిత అనుమతులను వెంటనే మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశంపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**శ్రీ టి. ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్):–** అధ్యక్షా, ఇది పరిశ్రమలకు సంబంధించిన ప్రశ్న. నా నియోజకవర్గంలో ఇంచుమించు ఐదారు వందల ఫ్యాక్టరీలు ఉంటాయి. పొల్యూషన్ ఉన్న ఫ్యాక్టరీలు తీసివేయాలని జి.ఓ. నెంబరు 204 ఇచ్చారు. మా వద్ద, టాటానగర్ ప్రాంతంలో సాయంత్రం పూట టైర్లని కాల్చడం వలన పొగ రావడంతో అక్కడి ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేదు. నేను ఉండేది కూడా అక్కడే. మా ఇంటికి ఒకట్రెండు కిలో మీటర్ల దూరంలోనే ఆ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ విషయమై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రకాశ్ గౌడ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ బి. శంకర్ నాయక్ (మహబూబాబాద్):–** అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన విషయం. ఉద్యమకారులపై చాలా కేసులు పెట్టడం వలన వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ కేసులు ఎత్తివేయించాల్సిందిగా కోరుతున్నాను. మన మనసున్న మహారాజు ముఖ్యమంత్రితో మాట్లాడి, తిండి తిప్పలు లేక బాధ పడుతున్న వారికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించి, వారికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి, సమస్యను పరిష్కరించమని చెప్తాను.

**శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్):–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నారు. పెసర, మినుము, సోయా, కందులు, శనగలు కొనుగోలు చేస్తున్నాము. ఇప్పుడు మొక్కజొన్న పంట వచ్చింది. పండిన పంటను రైతులు రోడ్ల మీద వేసుకుని ఉన్నారు. ఈ మార్చి మాసాంతంలో చెడగొట్టుడు వాన వచ్చే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, త్వరలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటాము.

**MR.SPEAKER:-** The House is adjourned for 15 minutes.

(The House, then adjourned at 12-26 p.m. for 15 minutes)

1.30 మ. (The House re-assembled at 1.37 P.M. of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

**MR.SPEAKER:-** Please resume your seats.

### ప్రభుత్వ బిల్లు

### తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాల (స్థాపన మరియు క్రమబద్ధము) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.9/ 2018)(ఆమోదించబడినది)

**GOVERNMENT BILL:**

**The Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018**

**SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER, EDUCATION):-** Sir, I beg to move:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97, 98 and 99 may be suspended in their application to the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 listed in the Agenda for today, the 28th March, 2018 for its consideration and passing."

**MR.SPEAKER:-** Motion moved. The question is:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97 ,98 and 99 may be suspended in their application to the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 listed in the Agenda for today, the 28th March, 2018 for its consideration and passing."

(Pause)

The Motion was adopted and Rules 97, 98 and 99 were suspended.

**MR.SPEAKER:-** I request the Deputy Chief Minister, Education to move the motion for taking into consideration the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018.

**SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER, EDUCATION):-** Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 be taken into consideration."

**MR.SPEAKER:-** Motion moved. Now, discussion on the consideration of the Bill.

1.40 మ. **శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను ఎస్టాబ్లిష్‌చేయాలని హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ప్రైవేట్ పార్టిసిపేషన్ ఉండాలనే ఆలోచతో ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా కాంపిటీషన్ పెరుగుతున్న పరిస్థితుల్లో గ్లోబల్ కాంపిటీషన్‌ను తట్టుకోవాలంటే, మన విద్యార్థులకు కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో విస్తృత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వపరంగా నిర్వహించే స్టేట్ యూనివర్సిటీలే కాకుండా ప్రైవేట్ యూనివర్సిటీలకు కూడా అవకాశం కల్పిస్తే బాగుంటుందని, విద్యార్థులకు ఎక్కువ విద్యావకాశాలు లభిస్తాయనే ఆలోచనతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దేశ స్థాయిలో, ప్రపంచస్థాయిలో అనేక పోటీ పరీక్షలను తట్టుకునే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ప్రమాణాలను పెంపొందించడానికి వీలవుతుంది. మన తెలంగాణ విద్యార్థులు కూడా క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందుకుని, దేశ స్థాయిలో, ప్రపంచస్థాయిలో గ్లోబల్ కాంపిటీషన్‌ను తట్టుకునే విధంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తున్నాను.

రెండవ విషయమేమంటే, భారతదేశంలో 29 రాష్ట్రాలుంటే, జమ్మూకాశ్మీర్, కేరళ, కొన్ని యూనియన్ టెరిటరీస్ తప్ప, మిగతా అన్ని రాష్ట్రాలలో ప్రైవేట్ యూనివర్సిటీలను పర్మిట్ చేశారు. తమిళనాడులో ప్రైవేట్ యూనివర్సిటీలు లేకపోయినప్పటికీ, పెద్దఎత్తున డీమ్డ్ యూనివర్సిటీలను పర్మిట్ చేయడం జరిగింది. జమ్మూకాశ్మీర్ మరియు కేరళ రాష్ట్రాల్లో మాత్రమే ఇప్పటివరకు ప్రైవేట్ యూనివర్సిటీలు లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ యూనివర్సిటీకి అనుమతి ఇవ్వలేదు. కానీ, రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రైవేట్ యూనివర్సిటీలకు అవకాశం కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. హైదరాబాద్ మహానగరం ప్రపంచ దృష్టిని అన్ని రంగాల్లో ఆకర్షిస్తున్నది. అటు ఐటి రంగంలో గానీ, పరిశ్రమలకు సంబంధించిన ఇన్వెస్ట్‌మెంట్‌లో గానీ, ఇతర అనేక విషయాలలో హైదరాబాద్ మహానగరం గ్లోబల్ అటెన్షన్‌ను పొంది ఉన్నది. హైదరాబాద్ మహానగరంలో ప్రపంచస్థాయి సమ్మిట్‌లను నిర్వహించడం వల్ల హైదరాబాద్ మహానగరానికి గుర్తింపును తీసుకురావడం జరిగింది.

ఈ క్రమంలో హైదరాబాద్ మహానగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలనే ఆలోచన చాలామందికి రావడం, ప్రైవేట్ పార్టిసిపేషన్ ఉండడం ద్వారా విద్యార్థులు ఇంకా క్రమశిక్షణగా ఉండే అవకాశం లభిస్తుందనే ఆలోచనలో భాగంగా, గ్లోబల్ కాంపిటేషన్‌ను మన తెలంగాణ విద్యార్థులు తట్టుకోవాలంటే కాంపిటేషన్ మన రాష్ట్రంలో ఉండాలనే ఉద్దేశంతో ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులివ్వాలని రాష్ట్ర శాసనసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఒకవైపు స్టేట్ యూనివర్సిటీలు ఇంట్రెస్ట్‌ను కాపాడు కుంటున్నాయి. బడుగు, బలహీన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తూనే, మరొకవైపు ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడం ద్వారా మరింత క్వాలిటీ పెంచడానికి వీలుంటుంది. మన విద్యార్థులకు గ్లోబల్ ఎక్స్‌పోజర్స్‌కు అవకాశం కల్పించేటట్లుగా ఉంటుందనే ఆలోచనతో ఈ బిల్లును తీసకురావడం జరిగింది. ఈ బిల్లులో అనేక విషయాలు సమగ్రంగా పొందుపరచడం జరిగింది. వాటిపైన సభ్యులు వారి అభిప్రాయాలు చెప్పి ఈ బిల్లు ఆమోదించవల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**SRI AKBARUDDIN OWAISI (Chandrayana gutta):-** Hon'ble Speaker, Sir, I rise to participate in this Bill to provide for establishment of Private Universities in the State of Telangana. I would like to come on record and say that it is the responsibility of the Government to provide quality

education and at the same time, it is the responsibility of the Government also to see that the private universities grow and become so competent that we compete with the global world and also make a mark of our own.

It has been a very sad affair as far as the education is concerned. In the last 70 years what we had seen is that like in my generation, I take pride in saying that I have studied in so and so private School. But when we go back a generation before us, they used to take pride in saying that they have studied in Government Schools. I remember that my father used to say that "I have studied in Mother Se Alia" and Mother Se Alia is supposed to be a premier Institute in Hyderabad, not only in Hyderabad but in the State. Sir, with passage of time, the Government Schools and Government Colleges have lost their charm and private Schools and private colleges have come into existence and private schools and colleges have taken away all the charm. Why this question mark has come? Sir, when we have this question, I would say that the successive Governments have been responsible for not taking care of these schools and colleges. That is why I would say that the mushrooming of private schools and colleges have come into existence and they have really captured the education system of not only our State but the entire Country.

Now, Universities are also coming up. I am not opposing this Bill. Everybody has the right and the students as well, also have the right to choose where to study and what to study. They can opt for a private or they can opt for Government, aided or unaided schools. It is their wish. But at the same time, I would like to caution the Government and say that kindly make sure that the Government Institutes whether schools or colleges do not lose their charm.

Mr. Speaker Sir, I can come on record and say that more than 1200 posts are vacant in the State of Telangana in all the universities. Why is this situation? When the posts are going to be vacant, the universities will lose charm, the universities will lose status, the universities will lose reputation. When the Government is going to ignore the Government Institutes, universities, schools and colleges, it would be obvious that the student will opt for a private Institute where best of the lecturers are there and best of the facilities are there. So, the Government should take care of the same. I would like to give a small example. Residential Schools are there. Yes, I welcome this move. It is a very good move. Residential Schools have come into existence and the SCs., STs., B.Cs and Minority students are getting an opportunity to stay, have food, study, getting books and everything. I welcome this. My concern is what is the fate of the Government school? If am wrong I may be corrected. The education department does not have even money to do a white wash. They do not have sufficient amount to construct toilets. They do not have amount to pay the electricity bills. Sir, if this trend is reversed, then I would like to send my child to a Government school, provided all the facilities are there in that School. Now, what is happening is we do not have facilities in the Government Schools and I am forced to opt for a private school.

Now, this Universities Bill has come up. I would like to caution the Government and say that you should make sure that the existing Government Universities are not affected by these private universities. We need to take care of these universities also. At the same time, when I speak on this bill, University means "a private university established under section 3 of this Act". Sir, I would suggest that chapter 2 relating to establishment of universities shall require an "Official Amendment". I wanted to move an amendment. I went to your kind office and I spoke to the Officers sitting there and I said that I wanted to move an amendment. But I was said that I was supposed to submit my amendment before 11.00 Clock. Sir, it is also necessary that an announcement needs to be made in this House saying that a particular bill is introduced and any amendments would be received before so and so time.

**MR. SPEAKER:-** It is announced.

**SRI AKBARUDDIN OWAISI:-** Sir, I was not there and it was told that the announcement has already been made. That is why, I am requesting you for an amendment. Universities need to be categorized. My request is for an official amendment providing for classification of the private university in terms of Non-Minority, Minority under Article 30 of the Constitution.

خانگی یونیورسٹیز دو قسم کے ہوتے ہیں۔ ایک اقلیتی یونیورسٹی اور دوسری غیر اقلیتی یونیورسٹی ہوتی ہے۔ پھر اقلیتی یونیورسٹی میں بھی دو قسمیں ہوتی ہیں۔

One is religious Minority and the second is Linguistic Minority. So, I request, through you the Hon'ble Dy. Chief Minister, Sri Kadiam Srihari Sahab to kindly have this amendment officialy for Minority, religious Minority and linguistic Minority.

Sir, for this purpose in Chapter 2 Establishment of University, Section 3 of the Bill, "an official amendment shall be brought including sub section to define the status of university as follows"

"The University so established, be classified as Non-Minority, Minority and further sub classified as established for religious or linguistic minority under Article 30 of the Constitution." This is very important, Sir.

سب لوگ جانتے ہیں کہ یہ حکومت اقلیت دوست ہے۔

When I rise to speak on this bill, I would like to assure that I want to lend my support for this bill. I request the Minister to kindly have this amendment.

اس میں minorities کو لائیے۔کوئی فرق نہیں پڑے گا۔آتے ہیں تو آنے دیجیے، لیکن صاحب۔۔۔

At the same time, I would like to recall and remind this august House that in the erstwhile Andhra Pradesh Assembly I had raised an objection. For the Indian School of Business the then Government had allotted land, but what is the share of the students in ISB for Telangana region and Hyderabad City? I welcome this Bill because it is said that 25% share would be made compulsory for the students of Telangana. Yes, it is good. I say that you need to enhance it.

At the same time, one question arises is what is the fate of SCs, STs, and BCs? Are we going to provide any reservation or have any quota in these Private Universities for non-Minorities? I am saying Non- Minorities. As far as the Minorities are concerned, in minority institutions there is no reservation. But in non Minority Universities are you going to safeguard the interests of SCs, STs, and BCs? Let us not forget the State of Telangana has the majority of backward classes, the SCs, STs and the Minorities. If we have to bring together the SCs, STs, BCs and Minorities, I am sure that they would constitute 80% of the State population. So, we need to address their issues also. I do not know what the Government plans and how do they plan. For the Universities so classified for Minority and non Minority and sub classified as established for religious minority and linguistic minority under Article 30 of the Constitution an Official Amendment should be brought. I am repeating this. I suggest that an official amendment be brought to chapter 4: Authorities of Universities - Section 20 Sub Section (1) relating to Governing body of the University. Section 20/1 says as follows:

"The Governing Body of the University shall consist at-least 6 Members of the following namely the Chancellor, the Vice-Chancellor, Member to be nominated by the sponsoring body, Officer not below the rank of Secretary to the Government of Telangana to be nominated by the Government.

1.55 మ. I would suggest that an amendment be brought to Section 20 Sub Section (1)D as follows: "An Officer not below the rank of Secretary to Government of Telangana to be nominated by the Government only in case of Non-Minority Universities."

The Hon'ble Supreme Court of India in TMA Pai Foundation and others vs. State of Karnataka mentioned about Minority Educational Rights. Many questions were answered in this Judgment. While answering question 5/C it has been held that rationale procedure for selection of teaching staff and taking disciplinary action has to be evolved by the Management itself. This means that the right to manage or administer the Institute, is vested with the Management. So, there is a need for amendment. The reason for pointing out by me is that this question has already been answered by the Hon'ble Supreme Court. I would also take an opportunity and say that many Engineering Colleges have been harassed saying that when selection is made by the Management of any Engineering or Pharmacy or Architectural College, they have to have a Nominee of Government in the Selection Committee though it is not necessary as per this Judgment. When there is a Judgment of the Hon'ble Supreme Court to the effect that the Management can have its own Selection Committee and select its own Faculty, there is no necessity for an Outsider or a Government Nominee to be part of Selection Committee. This needs to be understood. This needs to be addressed.

I would also like to take an opportunity to raise one more serious issue which needs to be addressed by the Government and that is about Degree Colleges. The Hon'ble Supreme Court of India has provided and desired that the admissions to Professional Institute or the Minority Institute

should be only on the basis of merit. It is also said that they should have a Centralized Test for which NEET has come into existence. Through NEET we are selecting the candidates to Professional Courses. But in respect of Non-Professional Institutes, the Supreme Court has clearly stated that Non-Professional Institutes, Degree Colleges etc., are like Schools where the question of merit does not arise. The Schools and Under Graduate Colleges where the scope for merit based selection is practically nil cannot be regulated by the State or by the Universities. This is what the Hon'ble Supreme Court has said.

Through you Sir, I would like to bring to the notice of the Hon'ble Education Minister who is very learned man that there is a Judgment given by the Supreme Court. The question has been answered about Professional and Non Professional Institutes. But, now, Minority Degree Colleges go to the Court, getting a stay and then they are selecting. Most of the Minority Degree Colleges have gone to the Court and they have got a Stay Order and with the Stay Order, they are doing admissions. So, when there is an answer to this question by the Hon'ble Supreme Court, why and what is the confusion? Why can't we get away with this?

As far as Minority character is concerned, earlier when an Institute was given a Minority Certificate, the validity of the Certificate was used to be given for 10 years. Now what is happening is every year they need to have a renewal and therefore, many Minority Institutions are facing problems.

I would like to know from the Hon'ble Minister. As per the Salient Features, these Universities are going to have only Professional Courses. Are they going to have Non Professional courses also? I would also like to know as to what would be the extent of land which would be necessary for establishment of a University. It has not been mentioned in this Bill.

I would also like to know from the Hon'ble Minister through you Sir. Many Private Universities are having a tie-up with Foreign Universities. In this Bill that has also not been spoken. Any private University which comes up in the State of Telangana wants to have a tie-up with Cambridge, or Oxford or Hayward or any renowned Universities of the World ? Are we going to allow this tie-up and after that they are going to have any Degree Course which would be offered would come under the Guidelines of AICTE or MCI or Pharmaceutical Council of India? Are they going to come under the Guidelines of Cambridge or Oxford or Hayward which is the question which needs to be answered. Because, what happens, they open a University and they have affiliation with other Foreign Universities and after having affiliation with the Foreign Universities, they offer courses and they collect huge amount of fee and when they collected, they say they were autonomous and they were not affiliated to AICTE or Pharmaceutical Council of India or Architectural Council or MCI. So, now my last question through you is that if a University is allotted and it wants to have Medical Education, if it has a tie-up with Cambridge or Oxford or Hayward, and has a Branch in Hyderabad in Telangana, will that Medical Education come under the screening of MCI Regulation or will it come under the screening of the Foreign University? These are the questions which need to be answered. I would like to mention that when I was going through Andhra Pradesh Private Universities' Bill, I found that it was exactly the same as that of the Telangana Private Universities Bill.

2.00 మ.

اردو میں بولتے ہیں کہ مکھی ٹو مکھی۔ بالکل مکھی ٹو مکھی۔ وہاں جو لکھا ہوا ہے، یہاں بھی وہی لکھا ہوا ہے۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب میرے سوالات کے جوابات دیں گے۔ میں منسٹر صاحب سے پھر سے آپ کے ذریعہ یہ درخواست کرتا ہوں کہ میں نے جو amendment لایا ہے، اس کے official amendment پر غور کریں۔ آپ یونیورسٹیز کو ضرور لائیں، اس کے ہم مخالف نہیں ہیں، مگر معیاری تعلیم ہونی چاہئے۔ Global competition میں ہمیں بھی آنا چاہئے۔ ہم برابر اس کا استقبال کرتے ہیں، لیکن ان یونیورسٹیز میں private/minority/non-minority بھی ڈالئے ، اور سیلکشن کمیٹی میں ایک سکریٹری لیول کے آفیسر کے minorities میں رہنے کی جو بات کر رہے ہیں، اس کو اگر آپ اس میں سے نکالیں گے تو اور اچھا ہوگا، اقلیتی یونیورسٹیز بھی آئیں گے ، اور مجھے امید ہے کہ میں نے آپ کے ذریعہ حکومت کے سامنے amendments کی جو درخواست پیش کی ہے، اس پر مثبت انداز میں غور کرکے amendments کو accept کریں گے تو میں سمجھتا ہوں کہ ریاست تلنگانہ ایک نئی تاریخ بنائے گی ، اور سارے ہندوستان کو یہ پیغام جائے گا کہ اس ریاست نے private universities کے قیام میں minority universities کا بھی اعلان کیا ہے۔ تو آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور امید کرتا ہوں کہ منسٹر صاحب میرے پوچھے گئے سوالات کے جوابات دیں گے۔ Thank you Sir.

**డా.కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ప్రైవేట్ విశ్వవిద్యాలయ బిల్లు ఉద్దేశాలు, లక్ష్యాలతో 41 పేజీలుగా ఉన్నది. అందులో దానికి సంబంధించిన ఉద్దేశం, లక్ష్యం రెండు లేక మూడు పేరాలకు మించి లేదు. నేను నిశితంగా దీనిని పరిశీలించాను. సాధ్యమైనంత వరకు దీన్ని విశ్లేషించేందుకు ప్రయత్నం చేశాను. ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశట్టడంలో వారు చెప్పిన ప్రధాన ఉద్దేశం నాణ్యమైన పరిశోధన, నాణ్యమైన పరిశోధన ఆధారిత,

పారిశ్రామిక సంబంధిత మరియు ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను కల్పించే లక్ష్యంతో తెలంగాణలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను స్థాపించడం జరుగుతుందని వారు చెప్పారు. నేను సూటిగా మీ ద్వారా అడుగుతున్నాను. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ద్వారానే సాధించే లక్ష్యాన్ని, తెలంగాణ ప్రభుత్వం యొక్క నేతృత్వంలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను ఎందుకు కల్పించలేకపోతున్నామనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నాను. అనేక విశ్వ విద్యాలయాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి. ఆ విశ్వ విద్యాలయాల్లో సిబ్బంది కొరత, అధ్యాపకుల కొరత, ఆచార్యుల కొరత ఉన్నది. ఈ రోజు విద్యా ప్రమాణాలన్నీ పడిపోతున్నాయి. ఏ విశ్వ విద్యాలయాలైతే మన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాయో, ఆ విశ్వవిద్యాలయ విద్యార్థులు అగమ్యగోచరంగా, దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. దాదాపు 70 శాతం అంటే 1600 అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఈ ఖాళీలను భర్తీ చేయలేదు. మీరు ప్రస్తావించిన ఈ బిల్లును స్థూలంగా పరిశీలిస్తే ఫీజుల పై పూర్తి నిర్ణయాధికారం అ యొక్క సంస్థలకే ప్రభుత్వం ధారాదత్తం చేస్తున్నది. వారి ఇష్టానుసారంగా ఫీజులు వారు నిర్ణయించుకోవచ్చు. ప్రభుత్వ అజమాయిషీ ఉన్నట్టుగా ఎక్కడ లేదు. ఆన్ గోయింగ్ సంస్థలో మాత్రమే వారు విశ్వవిద్యాలయాన్ని స్థాపించదలచుకుంటే దానికి మాత్రమే ప్రభుత్వం ద్వారా ఉన్న ఫీ రెగ్యులేషన్ కమిటీ వర్తిస్తుందే తప్ప కొత్తగా పెట్టే విశ్వవిద్యాలయాల్లో ఎక్కడా ప్రభుత్వ అజమాయిషీ లేకుండా వారికి ఇస్తున్నాము. పూర్తిగా స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ పరీక్ష విధానాలు, సిలబస్ రూపకల్పనలో కూడా పూర్తి స్వేచ్ఛ ఆ యొక్క సంస్థలకు, యాజమాన్యాలకు ప్రభుత్వం కల్పిస్తుంది. ఏ కోర్సు కావాలంటే అది మొదలు పెట్టుకోవచ్చు. తెలంగాణలోని భౌగోళికమైన పరిస్థితులు, సామాజిక, సాంఘిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఉన్న ప్రజల అవసరాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు స్థాపిస్తామనే లక్ష్యం ఎక్కడా కనిపించటంలేదు.

**2.10 మ.** మీరు ఏ కోర్సులైనా ప్రవేశపెట్టాలనుకుంటే, ఇవ్వాళ ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలు, విశ్వవిద్యాలయాలు మూతపడే దశకు వస్తాయి. ప్రభుత్వం నుండి గ్రాంట్స్ రావు కాబట్టి వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నారు. ప్రత్యేక తెలంగాణని ఏ లక్ష్యం కోసం సాధించుకున్నామో, తెలంగాణ ఉద్యమం ఏ ఉద్దేశ్యాల కోసం జరిగిందో, అవి నీరుగారే ప్రమాదం ఉంది. టీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో విద్యారంగం గురించి కొన్ని అంశాలను ప్రస్తావించారు. స్వర్గీయ ఆచార్య జయశంకర్ గారు విద్యారంగం అభివృద్ధి గురించి స్పష్టంగా పదే, పదే చెప్పారు. విద్యారంగం అభివృద్ధి అనేది, నూతన పౌరులను తీర్చిదిద్దడమే కాకుండా, వారికి సమాజ నిర్మాణంలో తగిన ప్రాతినిథ్యం కల్పించాలని వారు భావించారు. వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పనిచేస్తుందని ఆయన విశ్వసించారు. ఆయన మనందరికీ చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరికీ చదువుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టంగా ఆచార్య జయశంకర్ గారు చెప్పారు. జయశంకర్ గారు కన్న కలలను సాకారంచేయడానికి ప్రభుత్వం, తెలంగాణలో, విద్యారంగాన్ని నిర్మిస్తామని ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచారు. ఉద్యమం అప్పుడు ఒక మాట చెప్పారు. సీమాంధ్ర పాలకులు తమ ప్రాంతానికి విద్యారంగంలో ప్రాధాన్యతనిచ్చారు, తెలంగాణను పూర్తిగా విస్మరించారు, ఈ పరిణామంలో తెలంగాణలో విద్యావికాసానికి విఘాతం ఏర్పడింది అని అన్నారు. విద్యావికాసం లేనిచోట సమాజ వికాసం జరగదు. పేదరికం వల్ల తెలంగాణలో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు, పేదరికాన్ని ఆసరాగా తీసుకొని మనం ఏవైతే ప్రణాళికలు రూపొందిస్తున్నామో, విద్యారంగానికి వచ్చేసరికి అవి ఎందుకు వర్తించవని నేను సూటిగా అడుగుతున్నాను. పేదపిల్లలు చదువుకోడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినప్పుడు వారికి విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు. సాంఘికాభివృద్ధి కోసం విద్యాభివృద్ధి పునాదిగా నిలుస్తోంది. ప్రతి పిల్లవాడు చదువుకునే విధంగా, ఆ బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే స్వీకరిస్తుందని స్పష్టంగా ప్రణాళికలో చెప్పారు. అంతటితో సరిపెట్టలేదు. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కామన్ స్కూల్ విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు పదే, పదే చెప్పేవారు. ముఖ్యమంత్రి గారి మనవడైనా, గ్రామంలో పనిచేసే వ్యక్తి కొడుకైనా ఒకే స్కూల్‌లో చదివే విధానం తీసుకొస్తాము, అటువంటి వ్యత్యాసం లేని విద్యావిధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. విద్యార్థుల త్యాగాలు, బలిదానాల వల్ల రాష్ట్రం సాకారమైనది. విద్యారంగం పూర్తిగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తోంది. ఆర్థిక శక్తి కలిగిన పిల్లలు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. నిరుపేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు పరిమితం అవుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బిల్లును తీసుకొచ్చారు. ఎట్టి పరిస్థితులలో కూడా ప్రైవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్స్ ఉండవు. స్థానికంగా తెలంగాణ వారికి ఇరవై శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అన్నారు. అది సామాజిక రిజర్వేషన్ కాదు. రిజర్వేషన్స్ గురించి ఈ ప్రభుత్వం పదే, పదే మాట్లాడుతోంది. ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో తెలంగాణ ఈజ్ టోటల్లీ డిఫరెంట్ స్టేట్ అని చెప్పారు. ఇది వీకర్ సెక్షన్స్ స్టేట్ అని పదే పదే చెబుతున్నారు. తొంభై శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జనాభా ఉన్న రాష్ట్రం ఈ తెలంగాణ రాష్ట్రమని చెబుతున్నారు. ఈ తొంభై శాతమున్న జనాభాకు అనుగుణంగా

విధానాలు రూపొందిస్తాము, ప్రణాళికలు చేపడతాము, అన్ని రంగాలను భాగస్వాములను చేస్తామని చెబుతున్న మీరు విద్యారంగానికి వచ్చేసరికి తొంభై శాతం జనాభా ఉన్న ఈ వర్గాలను ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు దరిదాపుల్లోకి రానివ్వకుండా చేసే విధానం ఏ మేరకు సబబని బీజేపి ప్రశ్నిస్తోంది. రెండు వారాలకు పైగా పార్లమెంట్‌లో ఒకే అంశం పైన టీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంభైశాతం ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్ కల్పించాలి. రిజర్వేషన్ విషయమై రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలి, కేంద్రం ఎందుకు తమ గుప్పిట్లో పెట్టుకోవాలని పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నారు. రిజర్వేషన్ అంశాన్ని ప్రధానంగా తీసుకొని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నారు. టీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు రిజర్వేషన్ల అంశంపైన ప్రశ్నించేటప్పుడు మరి రాష్ట్రంలో అమలుచేయడానికి మనసు ఎందుకు రావడం లేదని అడుగుతున్నాను. ఇది దేనికి సంకేతమని అడుగుతున్నాను. తెలంగాణలో మీరు అనుమతిచ్చే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో బీసీలు అక్కరలేదు, ఎస్సీలకు అనుమతి లేదు, ఎస్టీలకు అనుమతి లేదు. తమిళనాడుకి అరవై తొమ్మిది శాతం రిజర్వేషన్ ఎందుకు, మహారాష్ట్రలో యాభై రెండు శాతం రిజర్వేషన్ ఎందుకు, తెలంగాణకు వచ్చేసరికి ఎందుకు ఈ వ్యత్యాసమని చెప్పిన మీరు ఇప్పుడెందుకు ఈ విధంగా చేస్తున్నారు? ఈ ద్వంద్వ విధానమేమిటని అడుగుతున్నాను. సుప్రీంకోర్టు ఇంద్రసహాని కేసుకు సంబంధించిన జడ్జిమెంట్‌లో చెప్పింది. యాభై శాతానికి లోబడి అయినా రిజర్వేషన్స్ ఇచ్చే అవకాశం మీకు ఉన్నప్పటికీ ఎందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఈ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్స్‌కి కల్పించడం లేదని అడుగుతున్నాను. ఇది మీ ద్వంద్వ నీతి కాదా? మీరు పార్లమెంట్‌లో చేసేది నాటకమా? ఇది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెబుతున్నాను. ఎందుకు మీకు మనసు రావడం లేదు? సామాజిక పరమైన అంశం గురించి మీరు ఆలోచించడంలేదనే విషయాన్ని తెలంగాణ ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోగలుగుతారు. మిగతా పది శాతం ఉన్న జనాభాలో కూడా పేద వర్గాల వారికి, అగ్రవర్ణాలలో ఉన్న పేదవారికి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో చదువుకునే అవకాశం లేని బిల్లును మీరు తీసుకొస్తున్నారంటే ఒకసారి ఆలోచించాలి. ఇంతకు ముందు సభ్యులు అక్బర్ గారు చెప్పారు. అన్ని యూనివర్శిటీలలో దాదాపు డెబ్బై శాతం ఖాళీలున్నాయి. ప్రమాణాలు తగ్గిపోయాయి అని చెప్పారు. నిధుల కొరత, మౌలిక సదుపాయాలు, వసతులు లేకపోవడం మనం చూస్తున్నాము. ఈ బిల్లు వస్తున్న సందర్భాన్ని తీసుకొని, రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. దీనియొక్కపరిణామం ఏ విధంగా ఉంటుందోనని విద్యార్థులందరూ అలజడి చెందుతున్నారు. మీరు చెప్పేటువంటి, ప్రపంచస్థాయి ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న విద్య, ఎందుకు ఈ పేద వాళ్లకు దక్కకూడదు? ఎందుకు మీరు ఆ వర్గాల వారికి అందుబాటులోకి తీసుకురారు అని అడుగుతున్నాను. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ద్వారా ఏదైతే సాధ్యమని మీరు నమ్ముతున్నారో దాన్ని మనం ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల ద్వారా కల్పించవచ్చు కదా? ప్రపంచ స్థాయి ఉన్నత విద్యను ఎందుకు కల్పించలేకపోతున్నాము? అనేక విశ్వవిద్యాలయాలు మూతపడే దశకు వస్తున్నాయంటే ఈ ప్రభుత్వం యొక్క విధానాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. ప్రభుత్వం, సామాజిక దృక్పథంతో కాక, విద్యారంగంలో పెట్టుబడులు పెట్టి, మరిన్ని లాభాలు గడించడానికిచేస్తున్న కృషిగా ఈ బిల్లు కనబడుతోంది. రాష్ట్రంలోని ప్రజలందరి అవసరాలు తీర్చడానికి, విజ్ఞానాన్ని అందించడానికి, పరిశోధనలు చేయడానికి కాక, విద్యారంగం అంటే నష్టాలు లేని వ్యాపారం కనుక, ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పీల్చి కార్పొరేట్ కంపెనీలకు కావలసిన నైపుణ్యం, మేధోకూలీలను తయారుచేసే విధంగా, పుట్టగొడుగుల్లా ఈరోజు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వస్తున్నాయి. ఇవ్వాళ ఉదయం చర్చ జరిగింది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల వల్ల ఏ రకంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు నష్టపోతున్నారో చూడండి. ఈ బిల్లు తీసుకురావడం చాలా విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం బాధ్యతల నుండి తప్పుకోకుండా ఉండాలి. ఈ పరిస్థితులలో లక్షల రూపాయలు ఫీజులు చెల్లించలేని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఈ ప్రభుత్వం అండగా నిలవాలి. ప్రైవేట్ వర్శిటీలపై ప్రభుత్వ నియంత్రణ, ఫీజుల నియంత్రణకు సంబంధించి ఈ బిల్లులో స్పష్టత లేదు. ఫీజు రెగ్యులేటరీ కమిటీని మనం చూస్తున్నాము. ప్రైవేట్ పాఠశాలలు ఏ రకంగా ముక్కు పిండి వసూలు చేస్తున్నాయో చూస్తున్నాము. అటువంటిది, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు మీరు ద్వారాలు తెరిచినట్లయితే కష్టం. మరీ విచిత్రం ఏమిటంటే, చాలా రాష్ట్రాలలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని విశ్వవిద్యాలయాలను తీసుకొచ్చారు. మన రాష్ట్రంలో మాత్రం పూర్తిగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలే. పి.పి.పి. మోడల్‌లో కాకుండా పూర్తిగా ప్రైవేట్ వారికి ధారాదత్తం చేసే విధంగా ఈ బిల్లు సూచిస్తోంది. మంత్రి గారు అనొచ్చు. బీజేపి పాలిత రాష్ట్రాలలో కూడా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతిచ్చారు కదా అని అనొచ్చు. మిగతా రాష్ట్రాలలోని పరిస్థితులకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రపరిస్థితి ఉంది. చాలా సందర్భాలలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. అసాధారణ పరిస్థితులలో తెలంగాణ ఉంది, తెలంగాణ వెనుకబడిన రాష్ట్రం అని చాలా సార్లు చెప్పారు. అటువంటి రాష్ట్రంలో విద్యారంగం గురించి ఎందుకు ఆలోచన చెయ్యడం లేదని అడుగుతున్నాను.

2.20 మ. బడా కార్పోరేట్ సంస్థలు తమ దోపిడీ విధానాలను ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ రంగంలోనైనా కొనసాగించుకునే రీతిలో ఇప్పటికే మనం చూస్తున్నాము. విద్య, వైద్య రంగాలలో దోపిడీ విధానాలకు పాల్పడుతుంటే వారికి ఊతం ఇచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రాథమిక, మాధ్యమిక, కళాశాల విద్య బడా కార్పోరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయింది. విద్య అనేది ఒక వ్యాపార సరుకుగా మారిపోయింది. సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మిగిలిపోయింది. కాబట్టి ఈ ప్రైవేట్ విశ్వ విద్యాలయాల పేరు మీద ఈ రకమైన బిల్లును ప్రవేశపెట్టి సామాజిక బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరించినట్లుగా మనం భావించాల్సి వస్తున్నది. ప్రైవేట్ విద్యా సంస్థలు రాక ముందు ఎయిడెడ్ కళాశాలలు కొనసాగేవి. మనందరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో, ఎయిడెడ్ కళాశాలల్లో చదువుకున్నవాళ్లమే. ఇప్పుడు అనేక రకాల పేరు, ప్రఖ్యాతులు గాంచిన విద్యాసంస్థలు వచ్చాయి. ఉదాహరణకు, హైదరాబాదు నగరంలోని న్యూసైన్స్ కళాశాలలో గతంలో సీటు రావాలంటే కష్టతరంగా ఉండేది. న్యూసైన్స్ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు ప్రవేశపెట్టిన తరువాత విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అక్కడ మొగ్గు చూపిస్తున్నారు. న్యూసైన్స్ కళాశాల గానీ, రెడ్డీ కళాశాల గానీ, ఏవీ కళాశాల గానీ గతంలో మంచి పేరు, ప్రఖ్యాతులు గాంచినవి. కానీ ఇప్పుడు కొత్తగా ప్రైవేట్ కళాశాలలు వచ్చిన తరువాత వీటి మనుగడనే ప్రశ్నార్థకమైంది. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు వచ్చిన తరువాత ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు మూతబడే పరిస్థితి వస్తున్నది. కాబట్టి కొత్తగా ఈ ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు అమలులోకి వచ్చిన తరువాత ఉస్మానియా, కాకతీయ, పాలమూరు యూనివర్సిటీల మనుగడేంటి అనేది ఆలోచిస్తే చాలా భయానకమైన పరిస్థితి కనబడుతోంది.

ఈ ప్రభుత్వం కామన్ స్కూల్ విధానమని చెప్పి దానిని కూడా మర్చిపోతున్నది. కాబట్టి దయచేసి ఇప్పటికైనా ఈ బిల్లులోని లొసుగులను సరిదిద్దాల్సిన అవసరమున్నది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టును కూడా ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టలేకపోయింది. రైట్ టు ఎడ్యుకేషన్ కింద పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆ పాఠశాలల ద్వారా వచ్చే రిజర్వేషన్‌లు వస్తాయి. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన అనేక నష్టాలు జరుగుతున్నాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 200 శాంక్షన్డ్ పోస్టులుంటే అందులో 170 ఖాళీలు ఉన్నాయి. శాతవాహన యూనివర్సిటీలో 200 శాంక్షన్డ్ పోస్టులుంటే అందులో 180 ఖాళీలు ఉండి కేవలం 20 మంది మాత్రమే పనిచేస్తున్నారు. పాలమూరు యూనివర్సిటీలో 200 శాంక్షన్డ్ పోస్టులుంటే అందులో 180 ఖాళీలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో 1268లో 754 ఖాళీలున్నాయి. కాకతీయ యూనివర్సిటీలో 1390లో 750 ఖాళీలున్నాయి. ఈ విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్నా సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. ఇలాంటి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్లక్ష్యంచేసి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించడమనేది మంచిది కాదు. Swamy Vivekananda garu told “Education is the manifestation of perfection already in men.” నిజానికి వ్యక్తి వికాసం కోసం, తెలివితేటల పెంపుదల కోసం అవకాశం కల్పించినట్లైతే తప్పకుండా విద్యార్థులు రాణించే అవకాశముంటుంది. అందువల్ల ఖచ్చితంగా అన్ని వర్గాలవారు ఇందులో భాగస్వాములయ్యే విధంగా కొన్ని మార్పులు తీసుకరావాల్సిన అవసరమున్నది. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా the object of education is to prepare young minds, educate themselves throughout their lives. ఈ రకంగా కాకుండా ప్రమాణాలతో కూడిన ప్రపంచస్థాయి విద్యను సంపన్నులకే పరిమితం చేస్తామంటే అది ఏ మాత్రం సబబు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఈ మధ్య జరిగినట్లుగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురించబడింది. Class 8 pupils failed in Southern States in Maths and Science. Class 8 students in Telangana are lagging far behind in Maths, Science, Social Sciences and Language compared to other Southern States.

On an average not even half of 8th class students could answer basic questions. ఇది మన తెలంగాణ రాష్ట్రపరిస్థితి. నేషనల్ యావరేజ్ ప్రకారం అక్షరాస్యత 74 శాతముంటే మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 64 శాతం మాత్రమే ఉన్నది. మరీ ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్ వంటి ప్రాంతంలో 40 శాతం అక్షరాస్యత కూడా లేదు. ఇంత భిన్నత్వాలున్నటువంటి ఈ రాష్ట్రంలో ఉన్నతమైన ప్రపంచస్థాయి విద్యను ప్రైవేట్ విశ్వ విద్యాలయాల ద్వారా కొంతమంది సంపన్నులకు మాత్రమే పరిమితం చేసే విధంగా అనుమతించారంటే ఇది ఏ మాత్రం కూడా సబబు కాదు.

ఈ ప్రభుత్వం పదే, పదే ఏ రిజర్వేషన్‌ల కోసమైతే కేంద్రంతో ఫైట్ చేస్తున్నదో, జాతీయ స్థాయిలో వినూత్నమైన మార్పులు రావాలని చెబుతున్నారో, ఇప్పుడు తెలంగాణకు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మా జనాభాకు అనుగుణంగా మా అవసరాలు తీర్చడానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కల్పించాలని కోరుతున్న రిజర్వేషన్‌లకు సంబంధించి ఈ ప్రభుత్వం చేతుల్లో ఉన్న దానిని విస్మరించి ద్వంద్వనీతిని ఉపయోగించడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కాబట్టి, ఇప్పటికైనా ఈ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలను ఉన్నత వర్గాలకు పరిమితం చేయకుండా చూడాలి. ఈ బిల్లును ఆదరాబాదరాగా తయారు చేశారు. ఈ బిల్లు ప్రతులు మాకు రాత్రి

వరకు కూడా తెలుగు అనువాదం రాలేదు. ఈ ప్రభుత్వం విద్యా విధానాలకు సంబంధించి అనేక సందర్భాలలో చెప్పిందేమిటంటే ప్రతి జిల్లాకు ఒక సాంకేతిక కళాశాల అంటే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తామన్నారు. ప్రతి నియోజక వర్గానికొక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. అంతే కాకుండా అన్ని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఫీజు క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పారు. విద్యావంతులు, మేధావులు, వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లతో సెమినార్లు, చర్చలు నిర్వహించి విద్యా విధానాన్ని రూపొందిస్తామన్నారు. విద్యావేత్తలు విద్యా విధానలను రూపొందిస్తే ప్రభుత్వం కేవలం అమలు బాధ్యతను స్వీకరిస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఈ విధమైన హామీలిచ్చి ఇప్పుడేమో ఆదరాబాదరాగా ఈ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బిల్లును కేబినెట్ ఆమోదం తీసుకుని ప్రవేశ పెట్టారు. విద్యార్థులు కేవలం మార్కులు సాధించే యంత్రాలు కారు. దయచేసి ఇప్పటికైనా వారిని బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడానికి, వారియొక్క వ్యక్తిత్వం పరిణితి చెందడానికి సామాజిక విలువలు, నైతిక సూత్రాలు పెంపొందించడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ బిల్లు గురించి ఇప్పటికే విద్యార్థులు తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. కనీసం ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పటిష్టం చేయడంతోబాటు కావలసినంత సిబ్బందితో ఖాళీలు భర్తీ చేసి, నిధులను పెంచిన తరువాతనే ప్రైవేట్ విశ్వవిద్యాలయాల గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్‌ల గురించి ప్రస్తావించకుండా బిల్లును ప్రవేశపెడు తున్నందుకు మేం మా పార్టీ తరఫున విభేదిస్తున్నాము. ఇప్పటికైనా తొందరపాటు చర్యగా కాకుండా బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించి క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాత ఈ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే రీతిలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన బిల్లును మళ్లీ తీసుకొస్తారని కోరుతూ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని భారతీయ జనతా పార్టీ తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రవేశపెడుతున్న బిల్లు గురించి విద్యార్థి లోకం తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ రోడ్లెక్కి ఉద్యమాలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఇప్పటికే పన్నెండు, పదమూడు యూనివర్సిటీలు ఉన్నాయి. కేంద్రానికి సంబంధించినవి రెండు, మూడు యూనివర్సిటీలు ఉన్నాయి. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీ. కాకతీయ యూనివర్సిటీ జాతీయస్థాయి విశ్వవిద్యాలయం. ఈ విధంగా అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు ఉండగా, 12 యూనివర్సిటీలలో చాలా పెద్దుత్తున కోర్సులు ఉండగా కొత్తగా ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లును తీసుకరావడం తీవ్రమైన అభ్యంతరకరమని నేను భావిస్తున్నాను.

ప్రైవేట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం వలన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల ఉన్నత విద్యకు తీవ్రమైన విఘాతం కలుగుతుంది. ఎందుకంటే విద్య, వైద్యం రాజ్యాంగబద్ధమైన హక్కు అయినప్పటికీ ఈ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకొని ప్రైవేట్ రంగానికి విద్యను ధారాదత్తం చేస్తే బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదమున్నది. రెండవది ఒకవైపు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తామని చెబుతూనే వివిధ రకాలైన అంశాలకు సంబంధించి సరైన వివరణ లేదు. అసలు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్‌లు పాటిస్తారా లేదా అనేది కూడా బిల్లులో స్పష్టంగా చెప్పలేదు.

**2.30 మ.** ప్రైవేటు యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తారా అనే విషయంలోనూ స్పష్టత లేదు. ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు తీసుకు వస్తున్నందున బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తమకు వృత్తి విద్య, ఉన్నత విద్య దూరం అవుతాయనే అభిప్రాయంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తాయని విద్యా శాఖ మంత్రి గారు చెప్పారు. మన రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలను కూడా మనం అంతర్జాతీయ స్థాయికి పెంచుకోవచ్చు.

మన రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో 1800 ప్రొఫెసర్, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. కొన్ని రోజుల తరువాత యూనివర్సిటీల్లో ప్రొఫెసర్స్ ఉండరు. క్రింది స్థాయిలో అసోసియేట్, అసిస్టెంట్స్ ప్రొఫెసర్స్ కూడా లేరు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్స్‌కి ప్రమోషన్స్ ఇచ్చే అవకాశం లేని దౌర్భాగ్య పరిస్థితి ఉన్నది. రీసెర్చ్‌కు ఎక్కడా కూడా అవకాశాలు లేవు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాల్లో కొన్ని రోజుల తరువాత పరిశోధన చేసేవారికి గైడ్స్ కూడా దొరకని పరిస్థితి ఉంది. కొత్తగా అనేక విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేక పోయారు. వీటిని పటిష్టపరుస్తూ ఉన్నత విద్యను, వృత్తి విద్యను, సృజనాత్మకమైన విద్యను, ప్రమాణాలతో ఉన్నతీకరించాల్సిన అవసరాన్ని ప్రక్కన పెట్టి ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించడం సరైనది కాదు.

గ్లోబల్ కాంపిటీషన్‌లో భాగంగా ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకు వస్తున్నట్లుగా చెబుతున్న సందర్భంలో అంబాని, ఆదాని, జి.ఎమ్.ఆర్ లాంటి సంస్థలతోబాటు లోకల్‌గా ఉండే రియల్ ఎస్టేట్, భూ కబ్జాదారులు మొదలైనవారు కూడా వీటిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా గతంలో ఇంజనీరింగ్ కళాశాలలు

ఏవిధంగా ఉన్నాయనే విషయం మనందరికి తెలుసు. గ్లోబల్ స్టాండర్డ్స్‌తో ఒకరిద్దరు ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువస్తే వారి నీడన అనేక మంది రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారస్థులు వీటిని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వీరు విద్యను సేవా దృక్పథంతో కాకుండా వ్యాపార దృక్పథంతో చూసి ఇష్టారీతిన ఫీజులు పెంచుకుని, ఇష్టమైన కోర్సులని, ఇష్టమైన సిలబస్‌ని రూపొందించుకుని ఇష్టారీతిన మార్కులు వేయడం వల్ల ఆ డిగ్రీలకు, ఆ సిలబస్‌కు విలువ ఉండదు. కేవలం విద్యను వ్యాపారీకరణ చేయడమే తప్ప దీని వల్ల ఎటువంటి ఉపయోగము లేదు.

అదేవిధంగా, ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకు రావాల్సిన అవసరం కూడా మనకు లేదు. అన్ని రాష్ట్రాల్లో ప్రైవేటు యూనివర్సిటీలు ఉన్నాయి అని చెబుతున్నారు. కానీ, ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రానికి సంబంధం లేదు. మన దగ్గర కళ్యాణ లక్ష్మి పథకం ఉంది. కానీ, వేరే రాష్ట్రాల్లో కళ్యాణ లక్ష్మి పథకం లేదు. ఇతర రాష్ట్రాల్లో లేని భిన్న మైన పథకాలను మనం ఇక్కడ రూపొందిస్తున్నాము. మన రాష్ట్రంలో విద్యను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే అందించాల్సిన అవసరం ఉన్నందున ఈ విషయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను. ప్రైవేటు విశ్వ విద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండవు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మగాంధి, పాలమూరు, శాతవాహన, అగ్రికల్చర్, ఉద్యాన, వెటర్నరి యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లేక కునారిల్లి పోతున్నందున మొదటగా వాటిని పటిష్టం చేయాలి.

విశ్వ విద్యాలయాల్లో అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్, రిసెర్చ్ మొత్తం అడుగంటి పోయింది. సైన్సు అండ్ సోషియల్ సబ్జెక్టులపై అవగాహన లేకుండా పోతోంది. అదేవిధంగా వీటిని పట్టించుకునే నాధుడే లేడు. గ్లోబల్ కాంపిటీషన్‌కు ధీటుగా ఎప్పటికప్పుడు యూనివర్సిటీల్లో కొత్త కోర్సులను, కొత్త రిసెర్చ్‌ని తీసుకువచ్చి వీటన్నింటిని పటిష్ట పరచాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిని పట్టించుకోకుండా కేవలం ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడం వల్ల బలహీన వర్గాల ప్రజలందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు రావడం వల్ల విచ్చలవిడిగా కోర్సులు రావడంతోబాటు విద్యాప్రమాణాలు కూడా తగ్గుతాయి. ఉస్మానియా యూనివర్సిటి డిగ్రీ కోర్సులో 70 శాతం మార్కులు మరియు ఇంజనీరింగ్‌లో 80 శాతం మార్కులు వచ్చాయంటే వాటికి విలువ ఉంటుంది. కానీ, కొత్తగా వచ్చే యూనివర్సిటీలు నూటికి నూరు మార్కులు వేసే అవకాశం ఉన్నందున విద్యా ప్రమాణాలు, సిలబస్, మొదలైన వాటిలో సరియగు ప్రమాణాలు పాటించకుండా విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అదేవిధంగా డాక్టరేట్స్ ఇచ్చే విషయంలోనూ దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది. కావున, ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి స్థాయి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

ప్రైవేటు యూనివర్సిటీల వల్ల స్టాండర్డ్స్ పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఒకట్రెండు యూనివర్సిటీలు వచ్చినప్పుడు స్టాండర్డ్స్ ఉంటాయి. కానీ, ఈరోజు ఇంజనీరింగ్ కాలేజీలు ఏవిధంగా ఉన్నాయనే విషయాన్ని మనందరం చూస్తున్నాము. కేవలం వ్యాపారం కోసం ఇంజనీరింగ్ కళాశాలలు పెట్టారు. కొత్తగా ఇంజనీరింగ్ కళాశాలను పెట్టినప్పుడు సి.బి.ఐ.టి, మాతృశ్రీ, వాసవి లాంటి స్టాండర్డ్ కళాశాలలు ఉన్నాయని, వీటి తరహాలోనే చాలా కాలేజీలు, కళాశాలలు వస్తాయని చెప్పారు. కానీ, గుర్రపు కొట్టాలలో, కోళ్ల ఫారాలలో కళాశాలలు ఏర్పాటు చేసి, సరైన ఫ్యాకల్టీని ఏర్పాటు చేయకుండా, విద్యా ప్రమాణాలను దిగజార్చిన విషయం మనందరికి తెలుసు. అదే విధంగా అనేక మంది వ్యాపారస్తులు యూనివర్సిటీలు పెట్టి విద్యా ప్రమాణాలను దెబ్బతీసే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, జర్మని, జపాన్ లాంటి దేశాలకు ధీటుగా మన యూనివర్సిటీలను అప్ గ్రేడ్ చేసి, రిసెర్చ్‌ను డెవలప్ చేసి, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ని పెంచాలి. టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్‌కి కనీస వేతనం అమలు చేయనందున యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీలో కాంట్రాక్టు ఉద్యోగులు 35 రోజులపాటు సమ్మె చేసినప్పటికీ కూడా వారికి జీతాలు పెంచకుండా యూనివర్సిటీ ఉన్నతాధికారులు యూనివర్సిటీని పట్టించుకోకుండా గాలికి వదిలేసిన పరిస్థితులని మనం చూశాము.

ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, అగ్రికల్చర్, ఉద్యాన, వెటర్నరి యూనివర్సిటీ, రాష్ట్రంలోని మిగతా అన్ని యూనివర్సిటీలను అప్‌గ్రేడ్ చేసి పటిష్ట పరిచి, రిసెర్చ్ వింగ్‌ని ఏర్పాటు చేసి గ్లోబల్ కాంపిటీషన్‌కు ధీటుగా ఈ యూనివర్సిటీల స్థాయిని పెంచడానికి కృషి చేస్తే బాగుంటుంది. కానీ, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటు వల్ల మనకు ఒరిగేది ఏమీ ఉండదు. ఈ యూనివర్సిటీలు విద్యను వ్యాపారం చేసి ప్రజలను పీల్చి పిప్పి చేసే పరిస్థితి వస్తుంది. పెద్ద పులిని తీసుకువచ్చి మేకల, పశువుల ప్రక్కన పెట్టి పులిని గొలుసుతో కట్టేసామని చెబితే లాభం ఏముంటుంది? అక్కడికి పులిని తీసుకురావాల్సిన అవసరం లేదు. అక్కడికి పులి వచ్చిదంటే వాటిని తినడానికే చూస్తుంది. కాబట్టి ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకురావాలనే ఆలోచన సరైనది కాదు, ఆ ప్రతిపాదనను పూర్తిగా విరమించు కోవాలని కోరుతున్నాను. ఈ ప్రైవేటు యూనివర్సిటీల

ఏర్పాటు విషయమై విద్యావంతులు అందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కావున, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నాను.

పార్టీలకతీతంగా ఎస్.ఎఫ్.ఐ, ఏ.బి.వి.పి., ఎ.ఐ.ఎస్.ఎఫ్ మొదలైన అన్ని విద్యార్థి సంఘాలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఆందోళనతో వారు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేసే పరిస్థితి ఉన్నది. అదే విధంగా ఈ పరిస్థితి చాలా రోజుల వరకు కొనసాగే పరిస్థితి ఉన్నది. కావున, ఈ విషయాన్ని పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ యూనివర్సిటీల వల్ల ప్రమాణాలు కూడా పడిపోయే ప్రమాదం ఉంది. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు, బడా, బడా కాంట్రాక్టర్లు వ్యాపారం చేసేందుకే యూనివర్సిటీలు ఏర్పాటు చేసి మన రాష్ట్రాన్ని దోచుకు తినే అవకాశం ఉంది. జూనియర్ కళాశాలలు, పాఠశాల స్థాయిలో విద్య కార్పొరేటీకరణ చెంది రాష్ట్ర ప్రజలను దోపిడి, పీల్చి పిప్పి చేసి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన విధానాన్ని మనం చూస్తున్నాము. ఈరోజు ఉదయమే శ్రీచైతన్య, నారాయణ కళాశాలల గురించి మాట్లాడుకున్నాము. రేపు వారు కూడా ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన కోర్సుని ఇష్టం వచ్చిన పద్ధతిలో కళాశాలను, హాస్టల్స్‌ని నడుపుతారు కాబట్టి ఏ కోణంలో చూసినా ఇది వాంఛనీయం కాదు.

వేరే రాష్ట్రాలతో మనం కంపేర్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లోని యూనివర్సిటీలు ప్రైవేట్ రంగంలో ఉన్నాయంటే ఆ దేశ పరిస్థితులు వేరు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలు విద్యను వ్యాపారంగా చూడకుండా సేవా దృక్పథంతో చూస్తాయి. చాలా వరకు ఛారిటబుల్ సంస్థలే అక్కడ విద్యా సంస్థలను నెలకొల్పుతాయి. కానీ మన దగ్గర కాంట్రాక్టర్లు, వ్యాపారస్థులే విద్యా సంస్థలని నెలకొల్పుతారు. బేసిక్ ఆలోచన, బేసిక్ స్ట్రక్చర్‌లోనే వారికి, మనకు మార్పు ఉంది. కాబట్టి, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి అభివృద్ధి చెందిన దేశాల యొక్క ఆబ్జెక్టివ్ వేరే, అక్కడ విద్యా సంస్థలను నెలకొల్పే సంస్థలు వేరే, మన ఆబ్జెక్టివ్ వేరే. అదే విధంగా, మన దగ్గర అలాంటి వాతావరణం ఇంకా డెవలప్ కాలేదు. ఇన్ని హంగులు, సమర్థత ఉన్న ప్రభుత్వం యూనివర్సిటీలను నడపడానికి గ్రాంట్స్ ఇవ్వకుండా, ప్రొఫెసర్స్‌ని రిక్రూట్ చేయకుండా, పరిశోధనా సంస్థలను అధికం చేయక పోవడం వల్ల మొత్తం విద్యా వ్యవస్థ అతలాకుతలం అవుతోంది.

ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, పెద్దఎత్తున యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నప్పుడు పెద్ద ఎత్తున ఫీజులు కూడా ఉంటున్నందున బలహీన వర్గాల వారు వాటిని మోయ లేని పరిస్థితుల్లో ఉంటారు. డిగ్రీల్లో ప్రైవేట్ యూనివర్సిటీలు ఇష్టారీతిన మార్కులు వేసినట్లైతే వందల, వేల రూపాయల కోట్ల రూపాయల ఆస్తులతో పెద్ద ఎత్తున కొనసాగుతున్న ఉస్మానియా, కాకతీయ మొదలైన యూనివర్సిటీలన్నీ ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. మన అవసరాలు, మన పరిస్థితి, మన రాష్ట్ర ఆబ్జెక్టివ్ మొదలైన అన్ని అంశాలను తీసుకుని నిర్ణయం చేయాలే కానీ అన్ని రాష్ట్రాల్లో ప్రైవేటు యూనివర్సిటీలను పెట్టారనే అంశాన్ని మనం పరిగణనలోకి తీసుకో వద్దని, అదే విధంగా స్పెషల్ ఐడెంటిటీతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నందున ఆదిశగా పునరాలోచించి, ఈ ప్రైవేటు యూనివర్సిటీల బిల్లుని ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2.40 మ. **శ్రీ సున్నం రాజయ్య:–** అధ్యక్షా, విశ్వ విద్యాలయాలను ప్రైవేటీకరణ చేసే బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును సి.పి.ఎమ్. పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో నూటికి తొంభై మూడు మంది ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనారిటి వర్గాలకు చెందిన విద్యార్థులు విశ్వ విద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్నారు. విశ్వవిద్యాలయాల విషయమై హౌస్ కమిటి వేయాలని అధికార పక్షం నుండే వచ్చిందంటే, విద్యా సంస్థలు ఏ విధంగా ఉన్నాయనే విషయం అర్థమౌతోంది. అన్ని వర్గాలకు చెందిన చాలా మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునే విశ్వ విద్యాలయాలను ఓపెన్‌గా ప్రైవేటు విద్యా సంస్థలకు ఇవ్వడమంటే, ఇది సంపన్నులకు మేలు చేసే చర్య తప్ప పేద ప్రజలకు కాదు. అందువలన ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రంలో 1551 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులను ఉన్నత చదువులు చదివించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ విధంగా కాకుండా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సందుకొక కాలేజి, గుట్టకొక కాలేజి పెట్టి, ప్రజలను పీల్చి పిప్పి చేస్తారే తప్ప, పేద ప్రజలకు విద్య అందే దిశగా లేనటువంటి ప్రమాదకరమైన బిల్లు ఇది. జమ్ము – కాశ్మీరు, కేరళ రాష్ట్రాల గురించి ఉప ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. జమ్ము – కాశ్మీరు, కేరళ రాష్ట్రాల్లో ఉన్న పేద ప్రజలు స్వేచ్ఛగా చదువుకునే అవకాశం ఉంది. కేరళ రాష్ట్రంలో సి.పి.ఎమ్. పార్టీ ప్రభుత్వం ఉంది. అక్కడ నూటికి తొంభై ఏడు శాతం అక్షరాస్యత ఉందంటే, అక్కడి ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అంత గొప్పగా ఉందని మనం చెప్పుకోవాలి. భారత దేశం మొత్తం మీద ఎక్కడా కూడా ఇటువంటి అక్షరాస్యత లేదు.

నిన్నటి వరకు మా పార్టీ అధికారంలో ఉన్నటువంటి త్రిపుర రాష్ట్రం గిరిజన ప్రాంతమైనప్పటికీ అక్కడ 96 శాతం అక్షరాస్యత ఉంది. ఎందుకంటే అక్కడి సి.పి.ఎమ్. ప్రభుత్వం పేద ప్రజలను, మధ్య తరగతి ప్రజలను ఉన్నత చదువులు చదివించి, ఆ పౌరులను భావి భారత

పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉన్నత ప్రమాణాలు చూపించబట్టే అని తెలియజేస్తున్నాను. కేరళ రాష్ట్రంలో 96 శాతం అక్షరాస్యత ఉంది. తమరి జిల్లా అయిన భూపాలపల్లి జిల్లా వెంకటాపురంలో జూనియర్ కాలేజీలు లేవు. ప్రతి సమావేశంలో నా నియోజక వర్గంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ అంశాన్ని నేను ప్రస్థావిస్తున్నాను. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా కావాల్సిన అవసరం ఉంది. సందుకొక ప్రైవేటు కాలేజి పుట్టుకొస్తుంటే, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఏ విధంగా మంజూరు చేస్తారు? కాబట్టి, ఈ బిల్లు పూర్తిగా విరుద్ధమైనది. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ సభ్యులు కూడా మాట్లాడారు. వాళ్లు సెలెక్ట్ కమిటి అని చెప్పినా, మరో పార్టీ వాళ్లు మరో రకంగా వాళ్ల ఆవేదనతో చెప్పినా, నేనైతే దీనిని ఒప్పుకోవడం లేదు. అన్ని విద్యా సంఘాలు దీనిని వ్యతిరేకిస్తున్నట్లు భోజన విరామ సమయంలో అన్ని టీవీల్లో చూపిస్తున్నారు.

విద్యా సంస్థలు పటిష్టంగా ఉండాలే తప్ప ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వద్దని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు ఏకోన్ముఖంగా, ముక్త కంఠంతో బంద్ చేస్తున్న వాళ్లందరిని, ఆడపిల్లలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని జైళ్లలో కుక్కే పరిస్థితి వచ్చింది. ఇదా తెలంగాణ రాష్ట్రమంటే? బంగారు తెలంగాణ రాష్ట్రమంటే, బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యావంతులను చేయడమా లేక వారిని వీధుల్లో పెట్టి బజారుపాలు చేసి బడా, బడా కంపెనీలకు అప్ప చెప్పడమా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు గానీ, ఉప ముఖ్యమంత్రి గారు గానీ ప్రభుత్వం తరఫున ఏ బిల్లును ప్రవేశ పెట్టినా అంగీకరించాము. కానీ, ఈ బిల్లు మాత్రం అత్యంత ప్రమాదకరమైనది, అత్యంత నష్టదాయకమైనది. కాబట్టి, ఈ బిల్లును వెంటనే విరమించుకోండి. ఈ బిల్లుకి సంబంధించి సెలెక్ట్ కమిటీకి పంపడం కాకుండా వెంటనే విరమించి, తెలంగాణ రాష్ట్రంలో అర్హత గల భావి పౌరులందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వద్దని సి.పి.ఎమ్. పార్టీ తరఫున ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

**శ్రీ జలగం వెంకట రావు (కొత్తగూడెం):** అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ స్టేట్ ప్రైవేట్ యూనివర్సిటీస్ బిల్లు 2018 మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మార్చాలని అనేక మార్పులు తేవడం జరిగింది. ఆ మార్పుల్లో భాగంగా వందల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేశారు. పాఠశాలల్లోని పిల్లలు ఇంకా బాగా చదువుకునేందుకు టీచర్ల భర్తీ ప్రక్రియ జరుగుతోంది. మన పిల్లలు బయట దేశాలకు చదువుకోడానికి వెళ్లడానికి ప్రభుత్వం అనేక పథకాలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఈ పనులన్నీ చేస్తుంటే, ఇప్పటి వరకు మాట్లాడిన చాలా మంది మిత్రులు చెప్పిందేమంటే విద్యార్థులు చదువుకోడానికి బయటికి పోవచ్చు. కానీ, మన వద్ద నాణ్యమైన విద్య దొరకడం మంచిది కాదు, హానికరం అన్నట్టుగా మాట్లాడారు. వారు మాట్లాడిన కొన్ని అంశాలపై నేను మాట్లాడాలని అనుకుంటున్నాను. దాదాపు 22 రాష్ట్రాల్లో 246 ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం మన దేశంలో ఉన్నాయి.

ఐ.టి. మరియు ఫార్మా రంగంలో పెద్ద ఎత్తున ముందుకు వెళ్తున్న మన తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయిలో ఏమి చేయాలన్నా హైదరాబాదు వరకు రావాల్సి ఉంటుంది. హైదరాబాదును విశ్వ నగరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనకు అనుగుణంగానే, ప్రైవేటు విశ్వ విద్యాలయాలు స్థాపించాలని ముఖ్యమంత్రి గారు ఆలోచించారు. ఈ విషయమై గతంలో చాలా మంది ఇక్కడికి రావడం జరిగింది. వారితో నేను మాట్లాడడం కూడా జరిగింది. ఆ విధంగా వస్తే తప్పనిసరిగా మన వద్ద కూడా బెటర్ రీసెర్చ్ ఉంటుంది. రీసెర్చ్ కోసం విశ్వ విద్యాలయాలు ఇంకా బలంగా ఉంటాయి. అటువంటి అవకాశాలు మన వద్ద కూడా కలగాలంటే, ఇటువంటి విశ్వ విద్యాలయాలు రావడం మంచిదని నేను భావిస్తూ, ఈ బిల్లుని బలపరుస్తున్నాను. మన దేశంలో దాదాపు 12 నుండి 14 వందల సంవత్సరాల నాటి విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. మనం ఎప్పుడూ ఉస్మానియా విశ్వ విద్యాలయం గురించి మాట్లాడుకుంటాము. ఆ విశ్వ విద్యాలయాన్ని స్థాపించి కూడా 100 సంవత్సరాలు దాటింది. అమెరికాలో 1636వ సంవత్సరంలో స్థాపించబడిన ప్రైవేటు యూనివర్సిటీ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ఉంది. అమెరికాలో 629 యూనివర్సిటీలు ప్రభుత్వ రంగంలోనూ, 1845 యూనివర్సిటీలు ప్రైవేటు రంగంలో ఉన్నాయి.

2.50 మ. మారుతున్న అవసరాలకు, మార్కెట్‌కు అనుగుణంగా ప్రభుత్వరంగంలో నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలను పెద్ద ఎత్తున బలపరచాల్సిన అవసరమున్నదని మంత్రిగారు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ బిల్లులోని అనేక అంశాల్లో భాగంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీల గురించి మాట్లాడుతూ, మిగతా రంగాలైన డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆయుర్వేదిక్, ఆయూష్, హోమియో, యునాని, వెటర్నరీ సైన్సెస్ వంటివి రకరకాలుగా చూసుకుంటే ప్రస్తుతం మన రాష్ట్రంలో వెటర్నరీ సైన్సెస్, ఫిషరీస్ విద్యను అభ్యసించాలంటే చాలా తక్కువ సీట్లు ఉన్నాయి. నీట్ పరీక్ష ఎవరైతే రాస్తారో వారు బయట రాష్ట్రాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తున్నది. అలాంటి వాళ్లకు మెరుగైన విద్యాప్రమాణాలతో మన దగ్గరే ప్రైవేటు విశ్వవిద్యాలయాలను స్థాపిస్తే

బాగుంటుంది. Chapter IIలో — Campus గురించి మాట్లాడడం జరిగింది. ఈ క్యాంపస్‌ల విషయంలో మేము ముందు ఒక క్యాంపస్ ఇస్తాము, దానిని బ్రహ్మాండంగా రన్‌చేస్తే అదనంగా ఇంకా రెండు క్యాంపస్‌లను ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ క్యాంపస్ అనే డెఫినెషన్‌లో క్యాంపస్ అనేది క్లియర్‌గా లేదు. రూల్స్‌లో రాస్తారని నేను అనుకుంటున్నాను. తప్పనిసరిగా క్యాంపస్‌ను ఒక జిల్లాకు పరిమితం చేయాలి. ఎందుకంటే ఒక ప్రైవేటు విద్యాసంస్థను నెలకొల్పాలన్నా, వెటర్నరీ సైన్సెస్ పెట్టదల్చుకున్నా ఒకచోటే పెడతారు. ఫిషరీస్‌యూనివర్సిటీని నెలకొల్పాలంటే నీటి వసతి ఉన్న ప్రాంతంలో నెలకొల్పాల్సి ఉంటుంది.

డాక్టర్ల కొరత ఉన్నందున తప్పనిసరిగా డాక్టర్ల పోస్టుకు వయోపరిమితిని పెంచాలని అడిగినందున, దాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. పెద్ద వయస్సు వాళ్లను వైస్ ఛాన్స్‌లర్లుగా నియమించాల్సిన అవసరం ఉన్నది. స్వామినాథన్ లాంటి వాళ్లు వయస్సు ఎక్కువైనా సరే చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. కాబట్టి అవసరాల మేరకు వారిని మనం సంప్రదిస్తున్నాము. అలాంటి వారికి కూడా ఏజ్ లిమిటేషన్ తీసివేయాలని నేను భావిస్తున్నాను. గౌరవ మంత్రిగారు ఫీ రెగ్యులేషన్ గురించి మాట్లాడుతూ ఎగ్జిస్టింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌కు మాత్రమే ఫీ రెగ్యులేషన్ అమలు చేస్తామని చెప్పారు. దీని గురించి కూడా దయచేసి ఆలోచన చేయాలి. ఫీజులను రెగ్యులేట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. The private institution should have flexibility and freedom to determine fees. But, you should have some regulation. తప్పనిసరిగా ఆ విషయంలో ఆలోచన చేయాలి. భారతదేశంలో ఈ రోజు ఉండే వివిధ విశ్వవిద్యాలయాలు, Universities of Pennsylvania, Harvard and Stanford ఇస్తున్న ఆన్‌లైన్ కోర్సులను తీసుకోవడానికి ఇక్కడి నుంచే మనం ఎన్‌రోల్ చేసుకోవచ్చు. మన దగ్గర కూడా అలాంటి ఆన్‌లైన్ కోర్సులను ఇప్పటి నుంచి పెడితే బాగుంటుంది. ఐఐటీ కళాశాలల్లో ఉన్న ప్రొఫెసర్లు తయారుచేసే మెటీరియల్ బ్రహ్మాండంగా ఉన్నది. ఆన్‌లైన్ కోర్సును అందుబాటులో ఉంచడానికి మన దగ్గర ఉన్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలల్లో కూడా అవకాశం ఇవ్వాలి.

దానితోపాటు Continuing education అనేది ప్రతి ఒక్కరికీ అవసరం ఉంటుంది. డాక్టర్‌కోర్సును చదివిన తర్వాత అక్కడితే ఆపడం లేదు. Continuing education జరుగుతున్నది. కంప్యూటర్ చదువుకున్న వాళ్లకు Continuing education జరుగుతున్నది. మైనింగ్ చేసిన వారికి వాళ్లకు కూడా కంటిన్యువస్‌గా కోర్సులు, కొత్త సర్టిఫికేషన్లు నడుస్తున్నాయి. అలాంటి వాటికి తప్పనిసరిగా కావల్సిన అదనపు కోర్సులు కూడా సాయంత్రం సమయాల్లో వాళ్ల ఉద్యోగాలతోబాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఎండోమెంట్ ఫండ్ పెద్దఎత్తున ఉండాలి. సుమారు వంద కోట్ల రూపాయలు ఉంటే దాని నుంచి మినిమమ్ Corpus Fund తో వాళ్లు మొదలుపెట్టవచ్చు. దాని మీద బ్యాకప్ అయి ఒక ఇనిస్టిట్యూషన్ ప్రాపర్‌గా నడవవచ్చు. ఎక్కువ ధనం కేటాయించి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించే వారు మాత్రమే ఇలాంటి రంగాల్లోకి వస్తారు. కాబట్టి తప్పనిసరిగా వారిని ప్రోత్సహించాలని నేను కోరుతున్నాను.

ప్రైవేటు యూనివర్సిటీలు రావడం వల్ల ఇబ్బంది లేదు. ప్రభుత్వ రంగంలో ఇప్పటికే చాలా ఖాళీలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా మనం ప్రొటెక్ట్ చేసుకోగలము? వాళ్ల జీతభత్యాలను ఏ విధంగా మనం మ్యాచ్ చేసుకోగలము? మన దగ్గర బాగా చదువుచెప్పే లెక్చరర్లు ప్రైవేటు రంగంలోకి వెళ్లిపోతే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఇంకా కుంటుపడతాయని భయపడుతున్నందున, తప్పనిసరిగా తెలంగాణలో ఏ విధంగా అయితే అన్ని ప్రాంతాలను, అన్ని వ్యవహారాలను కట్టుదిట్టంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకెళుతున్నారో అంతే కట్టుదిట్టంగా, అదే పట్టుదలతో విద్యా రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నది. విశ్వవిద్యాలయాల గురించి నేను ఎప్పుడు మాట్లాడాలన్నా కొత్తగూడెంలోని మైనింగ్ స్కూళ్ల గురించే మాట్లాడుతాను. ఎందుకంటే అది మా ఇంటి ప్రక్కన ఉన్నది. ఇంటి ప్రక్కన ఉన్న దుకాణం గురించి మాట్లాడకపోతే ఇబ్బందికరంగా ఉంటుంది. దాన్ని మనం ముందుకు తీసుకెళుతాము. దాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఆరోజు పెట్టినప్పుడు Dhanbadతో పోటీ చేయాలని పెట్టాము. ఈ రోజు అక్కడున్న బిల్డింగులు పడిపోతున్నాయి. పిల్లలు చదువుకోలేకపోతున్నారు. ఈ ప్రైవేటు విద్యాసంస్థలు అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితిని చూసి ఆస్ట్రేలియా నుంచి ఒక మైనింగ్ యూనివర్సిటీ వారు వారితో పార్ట్నర్‌షిప్ చేసుకోవాలని ఎన్నో సంవత్సరాల నుంచి అడుగుతున్నారు. అలాంటి వాటిని ముందుకు తీసుకెళ్లడానికి ఇలాంటి ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు వస్తున్నది. ఇందులో ఏ విధంగా అలాంటివి దోహదపడుతాయి? ప్రభుత్వం అన్నీ చేస్తుందని మనం భావించలేము. ఇలాంటి పార్ట్నర్‌షిప్‌తో, అసోసియేషన్లతో, యూనివర్సిటీలను ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలి, మన ఎడ్యుకేషన్‌ను బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ ప్రైవేటు యూనివర్సిటీస్ బిల్లు పెట్టడంతోబాటు రూల్స్ ఏమైతే ఫామ్ చేస్తారో ఆ రూల్స్‌లో కూడా ఇవన్నీ చెప్పాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా ఇలాంటి ప్రైవేటు యూనివర్సిటీస్ బిల్లులో 25శాతం సీట్లను స్థానికులకు ఇవ్వాలన్నారు, ఇది చాలా గొప్పగా ఉన్నది. స్థానికులకు ఇచ్చే అవకాశాలను

తప్పనిసరిగా మనం పరిరక్షిస్తూ మంచి ప్రమాణాలున్న ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్లకు అవసరమైతే మనం ఫారెన్‌కు వెళ్లి చదువుకోవడానికి డబ్బులు ఏవిధంగా ఇస్తున్నామో ఇలాంటి ఇన్స్టిట్యూట్స్‌కి కూడా డబ్బులు ఇచ్చి మన పిల్లలను చదివించుకోవడానికి ఈ ప్రభుత్వం అవకాశం కల్పించాలని మరొకసారి కోరుతూ ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం వలన ఈ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న విశ్వవిద్యాలయాలు బలహీనపడుతాయనే అభిప్రాయాలను, అపోహలను గౌరవ శాసన సభ్యులు వ్యక్తపరచడం జరిగింది. ఈ రెండు కూడా వాస్తవం కాదనేది నా అభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు మన విద్యా విధానాన్ని పటిష్టం చేయడానికి పేద, బడుగు, బలహీన వర్గాల బిడ్డలందరికీ నాణ్యమైన విద్య అందించడానికి విశేషంగా కృషిచేస్తున్నారు. ఒకవైపు స్కూల్ ఎడ్యుకేషన్, రెండవ వైపు హయ్యర్ ఎడ్యుకేషన్, ఇంకొకవైపు టెక్నికల్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కూడా అనేక నిర్ణయాలు తీసుకొని పేద విద్యార్థులను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఎవరూ ఆందోళన చేయకముందే గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆర్.క్రిష్ణయ్య, బాల్క సుమన్ గార్లతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి విశ్వ విద్యాలయాలల్లో గానీ, అటాచ్డ్ హాస్టళ్లలో గానీ చదువుకుంటున్న పిల్లలకు మెస్ ఛార్జీలను పెంచాలనే అలోచన చేసి ఎవరు అడగక ముందే, ఎవరు ఆందోళన చేయకముందే విద్యార్థుల యొక్క మెస్ ఛార్జీలను గణనీయంగా పెంచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

3.00 మ. అధ్యక్షా, అదేవిధంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించాలంటే, వారికిచ్చే ఆర్థిక సహాయాన్ని పెంచాలనే ప్రతిపాదన వచ్చింది. మనం ఇచ్చే పది లక్షల రూపాయలు విదేశాలలో చదువుకోవడానికి సరిపోవడం లేదని, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరికీ విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని రూ.20 లక్షలకు పెంచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇంజనీరింగ్ చేసిన విద్యార్థికి కనీస స్టాండర్డ్స్ కూడా ఉండడం లేదని దేశ వ్యాప్తంగా కొంతమంది మాట్లాడుతున్న పరిస్థితుల్లో, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంజనీరింగ్ విద్యను ప్రక్షాళన చేయాలని ఆలోచించి వారిచ్చిన ఆదేశాల మేరకు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మనం చేస్తున్న ప్రయత్నాల వల్ల ఈనాడు ఇంజనీరింగ్ విద్యను స్టాండర్డ్ చేయగలిగాము. ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యను చదవాలని విద్యార్థులు ఇంజనీరింగ్ వైపు వస్తున్నారని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ సంస్థల్లో చదువుతున్నప్పుడు ఇంజనీరింగ్ గానీ, డిగ్రీ గానీ, ఇంటర్మీడియట్ గానీ ఇతర బీ–ఫార్మసీ వంటి కోర్సులు గానీ, పాలిటెక్నిక్ వంటి కోర్సులను పర్స్యూ చేస్తున్నప్పుడు ఫీరీయింబర్స్‌మెంట్ క్రింద ఎమ్.టి.ఎఫ్.ను, ఆర్.టి.ఎఫ్.ను పూర్తిగా భరిస్తున్న ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఫీరియింబర్స్‌మెంట్ క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 14 లక్షల నుంచి 15 లక్షల మంది విద్యార్థులకు సాలీనా రూ.2,200 నుంచి రూ.2,300 కోట్లు ఫీరియింబర్స్‌మెంట్ చేస్తున్న ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ప్రభుత్వ యూనివర్సిటీలను పటిష్టం చేయాలని గౌరవసభ్యులందరూ అభిప్రాయపడ్డారు. ఆ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గౌరవ సభ్యులు, లక్ష్మణ్ గారు, అక్బరుద్దీన్ గారు, మిగతా సభ్యులందరూ యూనివర్సిటీల్లో చాలా ఖాళీలున్నాయని చెప్పారు. వాస్తవంగా మా దగ్గర ఉన్న లెక్కల ప్రకారం 1,528 ఖాళీలు మన రాష్ట్రంలో ఉన్న 11 యూనివర్సిటీల్లో ఉన్నాయి. దానిలో 1,061 పోస్టులను భర్తీ చేసుకోవడానికి వివిధ విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతులివ్వడం జరిగింది. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాము. నోటిఫికేషన్ ద్వారా 1061 పోస్టులను వివిధ యూనివర్సిటీల్లో భర్తీ చేయడం జరుగుతున్నదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో పేరుకే యూనివర్సిటీలను ఏర్పాటు చేశారు కానీ, నిధులు ఇవ్వలేదు, నియామకాలు చేపట్టలేదు. గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు శాతవాహన యూనివర్సిటీలో 220, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 280, పాలమూరు 200 పోస్టులున్నాయని చెప్పారు. అవన్నీ శాంక్షన్డ్ పోస్టులు కావు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో శాంక్షన్డ్ పోస్టులున్నాయి. తరువాత ఏర్పాటు చేసిన యూనివర్సిటీలల్లో శాంక్షన్డ్ పోస్టులు లేవు. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆయా యూనివర్సిటీల యొక్క అవసరాలను బట్టి పోస్టులను మంజూరు చేయడం జరిగింది. వాటిని భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతులివ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. చాలా యూనివర్సిటీల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న యూనివర్సిటీల్లో సరిపోయేంత అకడమిక్ బ్లాకులు, హాస్టల్స్, లైబ్రరీ, ల్యాబ్స్ లేవు వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం Osmania University Centenary Celebrations సందర్భంగా అన్ని యూనివర్సిటీలకు కలిపి రూ.420 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆ రూ.420 కోట్లతో వారు పనులను ఐడెంటిఫై చేసి, టెండర్స్ పిలిచారు. అవి వేరియస్ స్టేజస్‌లో గ్రౌండింగ్‌లో ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ప్రైవేట్ యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే మనం తీసుకొస్తున్నట్లు, దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేనట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు పేద వర్గాలపైన ప్రేమ లేనట్లు మనం మాట్లాడ్డం సరికాదు. నేను ఇంతకుముందే చెప్పాను దేశంలో 29 రాష్ట్రాలుంటే జమ్ముకాశ్మీర్, కేరళ మరియు గోవా రాష్ట్రాల్లో లేవు. గోవాలోనేమో స్థలం లేక ఇవ్వకపోతే, కేరళలో ఆ నాడు లెఫ్ట్ గవర్నమెంట్ ఉండేది కాబట్టి వారు ఇవ్వలేదు. తరువాత జమ్ము-కాశ్మీర్‌లో ప్రత్యేకమైన పరిస్థితి కాబట్టి అక్కడ కూడా ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వలేదు. దేశంలోని ఈ మూడు రాష్ట్రాలు, కొన్ని union territories లో తప్ప, మిగతా అన్ని రాష్ట్రాలలో ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అంటే వాళ్లకు ప్రజల మీద ప్రేమ లేదా, పేద విద్యార్థులపైనా ప్రేమ లేదా? అని అడుగుతున్నాను. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాల్లో, కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఒకే ఒక టి.డి.పి. పాలిత రాష్ట్రంలో కూడా ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోవద్దని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ యూనివర్సిటీలు లేవు కానీ రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2016వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు తీసుకువచ్చింది. నాకు తెలిసి ఇప్పటికే 11 ప్రైవేట్ యూనివర్సిటీస్ ఆంధ్రప్రదేశ్‌లో రాబోతున్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. దేశవ్యాప్తంగా స్టేట్ యూనివర్సిటీస్ దాదాపుగా 381 ఉన్నాయి. డీమ్డ్ యూనివర్సిటీస్ 130 ఉన్నాయి. సెంట్రల్ యూనివర్సిటీస్ 47 ఉన్నాయి. ప్రైవేట్ యూనివర్సిటీస్ 282 ఉన్నాయి. మొత్తంగా భారతదేశంలో as on today అంటే, ఫిబ్రవరి వరకు 840 యూనివర్సిటీస్ ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలిజేస్తున్నాను. ప్రైవేట్ యూనివర్సిటీలను స్థాపించడంలో ఉన్న ముఖ్య ఉద్దేశం ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న విద్యావకాశాలు గానీ కోర్సులు గానీ, రిసెర్చ్ సౌకర్యాలు గానీ, తెలంగాణ విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్న ఆలోచనే తప్ప, మన ప్రభుత్వ విద్యా వ్యవస్థను నష్టపరచుకోవాలని గానీ, మన పేద విద్యార్థులకు అన్యాయం చేయాలని కాదు.

ఈనాడు బిల్లుపై అక్బరుద్దీన్ ఓవైసీగారు, డా. లక్ష్మణ్‌గారు, ఆర్ క్రిష్ణయ్య గారు, సున్నం రాజయ్యగారు జలగం వెంకటరావుగారు, ఈ సభలో మాట్లాడడం జరిగింది. ప్రధానంగా అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ, మైనారిటీ కమ్యూనిటికి కూడా ప్రైవేట్ యూనివర్సిటీలను ఎస్టాబ్లిష్ చేసుకునే అవకాశాన్ని బిల్లులో పొందుపరచాలన్నారు. అవసరమైతే ఒక అమెండ్‌మెంట్‌ను తీసుకురావాలని ఒక మాట చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మైనారిటి ఫ్రెండ్లీ ప్రభుత్వం. తెలంగాణ ప్రభుత్వం ఎవరూ ఊహించని విధంగా మైనారిటిల నిమిత్తం 200 పై చిలుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది. మైనారిటి విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి చదువుకోడానికి 20లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ ఉర్దూ మీడియం కోర్సులు ఏవైతే ఉన్నాయో వాటి గురించి చెప్పగానే వాటన్నింటిని కూడా రెగ్యులరైజ్ చేసి, వాటిని గవర్నమెంట్ ఫోల్డ్‌లోకి తీసుకున్న ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ప్రభుత్వం ఉర్దూ మీడియం ఉపాధ్యాయల పోస్టులను భర్తీ చేయబోతున్నది. కాబట్టి మీరెవ్వరు కూడా భయపడి, అనుమానం పడవల్సిన అవసరం లేదు. అక్బరుద్దీన్‌సాబ్, మీరు లేవనెత్తిన విషయం మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్‌ను ప్రోత్సహించే విధంగా మీరు కూడా ముందుకు వచ్చి private university in the interest of the minorities students విషయంలో ఎస్టాబ్లిష్ చేసే విధంగా we will definitely encourage you. బిల్లు పాస్ అయిన తరువాత రూల్స్ ఫ్రేమ్ చేసే క్రమంలో మీతో మాట్లాడుతాము. మీ సూచనలు, సలహాలు ఏమైనా ఉంటే రూల్స్ తయారు చేసుకునేటప్పుడు దానిలో ఇన్‌కార్పోరేట్ చేసుకుందామని ఈ సందర్భంగా అక్బరుద్దీన్ గారికి సవినయంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా మైనారిటీ డిగ్రీ కళాశాల 'దోస్త్' నుంచి మినహాయింపు ఇవ్వమన్నారు. ఇదివరకే హైదరాబాద్ ఎం.పి.గారు పార్టీ డెలిగేషన్‌తో నా దగ్గరికి వచ్చారు. దానిని ఎగ్జామిన్ చేస్తున్నాము.

**3.10 మ.** గత సంవత్సరం, దోస్త్‌లో మైనారిటి ఇనిస్టిట్యూట్స్‌ను పెట్టినప్పుడు వారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని అడ్మిషన్స్ చేసుకున్నారు. కాబట్టి, ఈ సారి ఆ పరిస్థితి రాకుండా దోస్త్ నుంచి మైనార్టీ ఇనిస్టిట్యూట్స్‌కు మినహాయింపు ఇస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారికి తెలియజేసుకుంటున్నాను.

ఫారిన్ యూనివర్సిటీస్‌తో టై అప్ చేసుకుంటే వాటిని ఏ విధంగా స్వాగతించి, గౌరవిస్తారని అన్నారు. ఫారిన్ యూనివర్సిటిలతో టై అప్ చేసుకునే ప్రైవేట్ యూనివర్సిటీలు తప్పకుండా UGC, AICTE guidelines, Government of India statute కు లోబడి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. There is

a provision in this Bill that the private universities can have partnership and tie up with Foreign universities. But, they have to follow the statues of the Government of India.

యూనివర్సిటీలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా ప్రైవేట్ యూనివర్సిటీలకు వెళితే ఉన్న యూనివర్సిటీలు నష్టపోయే ప్రమాదం ఉందని సభ్యులు లక్ష్మణ్ గారు అన్నారు. జూన్, జులై మాసాల్లోగా ఉన్న 1060 ఖాళీలను భర్తీ చేయాలని స్పష్టంగా విశ్వవిద్యాలయాలకు ఆదేశాలివ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. శాతవాహన, మహాత్మాగాంధీ మరియు పాలమూరు యూనివర్సిటీలలో మీరు చెప్పిన సంఖ్యలో పోస్టులు మంజూరు కాలేదు. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఆ పోస్టులను మంజూరు చేయడం జరిగిందని, వాటిని కూడా భర్తీ చేయబోతున్నామని సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ప్రైవేట్ యూనివర్సిటీలు అవసరం లేదని విద్యార్థులందరూ ఆందోళన చెందుతూ, వ్యతిరేకిస్తున్నారని సభ్యులు ఆర్.క్రిష్ణయ్య గారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కంటే ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటి బిల్లును తీసుకువచ్చిందని వారికి తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 11 యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. బహుశా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలుగుదేశం, తెలంగాణాలో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు ఒకే విధానాన్ని అవలంభిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

ఆదేవిధంగా, సున్నం రాజయ్యగారు అవుట్‌రైట్‌గా ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లును వ్యతిరేకిస్తున్నామని, విత్‌డ్రా చేసుకోవాలని వారి పార్టీ నిర్ణయాన్ని చెప్పడం జరిగింది.

జలగం వెంకట్రావు గారు ప్రత్యేకంగా ఎండోమెంట్ ఫండ్ గురించి అడిగారు. అది మనం ల్యాండ్ అండ్ ఎండోమెంట్‌కి సంబంధించిన రూల్స్‌ను ఫ్రేమ్ చేసుకునేటప్పుడు పొందుపర్చుకుంటామని తెలియజేస్తున్నాను. వేరే రాష్ట్రాల్లో ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీలతో పోల్చి చూసినట్లయితే, మన తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 25 శాతం సీట్లను లోకల్ విద్యార్థులకు రిజర్వు చేయాలని ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులో ప్రత్యేకంగా పొందుపరచడం జరిగింది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ఇతర రాష్ట్రాలతో పోటీపడుతూ ముందుకు వెళుతున్న తెలంగాణ, విద్యా విషయంలో ముందుకు వెళ్లాలని, ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులకి అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని, రీసెర్చ్ సౌకర్యాలను, డిఫరెంట్ జాబ్ ఓరియంటెడ్ కోర్సులను తెలంగాణ విద్యార్థులకు అందుబాటులో ఉంచాలనే ఆలోచనతోనే ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లును తీసుకువచ్చామని గౌరవ శాసన సభ్యులందరికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన యూనివర్సిటీలను పటిష్టం చేసి, త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తాము. ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూనే, ప్రైవేట్ యూనివర్సిటీలకు అవకాశం కల్పిస్తామే తప్ప, మన విద్యావిధానాన్ని వదులుకొని, ప్రైవేట్ యూనివర్సిటీలకు రెడ్ కార్పెట్ వేసి వెల్‌కమ్ చెప్పే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉండదని సభ్యులందరికి భరోసా ఇస్తున్నాను. non-official amendmentsను ఇస్తూ, లక్ష్మణ్ గారు సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేయమని, రాజయ్యగారు, క్రిష్ణయ్యగారు కూడా బిల్లుని విత్‌డ్రా చేసుకోమన్నారు. కాబట్టి నేను మరొక్కసారి ఈ సభ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేసేదేమంటే, ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ, మన స్టేట్ యూనివర్సిటీలను కాపాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతోనే ముందుకు వెళ్తున్నామని, ఆ విధంగా విద్యావిధానం ఉంటుందని హామీ ఇస్తూ ప్రైవేట్ యూనివర్సిటీస్ బిల్లును అమోదించవల్సిందిగా గౌరవ సభ్యులందర్నీ అభ్యర్థిస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI:-** Hon'ble Speaker Sir, I would like to thank the Hon'ble Deputy Chief Minister and Minister for Education for giving clarification on the points raised by me. He has not clarified one point which I had raised. I would like to repeat once again because it is a matter of concern as far as minorities and minority institutions are concerned. The right to admission is the basic right of minority institutions. This brings us to the fact that the Hon'ble Supreme Court of India has categorically interpreted that there cannot be any outsider in any way associated with minority institutions either by way of being member of the Board or being part of the Selection Committee for selection of the staff. When the University inspections happen in spite of having the required qualifications, the University Inspectors are not accepting that staff of the College. The reason behind is that a University nominee was not invited to the Selection Committee of the college for selecting the candidates. Sir, this question No.5 has been answered in TMA Pai Foundation case. The Supreme Court has clearly stated that rational procedure for the selection of teaching staff and taking disciplinary action has to be evolved by the management, itself. Sir, through you I request the Minister to please give instructions to the respected Universities stating that let the management of minority institutions have their own Selection Committee and select the faculty and members

as stated by the Supreme Court. Sir, one more request which I would like to make is that students from several minority institutes who would like to migrate from Jawaharlal Nehru Technological University to Osmania University are facing total resistance from the authorities and they are unable to enjoy the rights provided to them by the Parliament under Sec.10 of the National Commission of Minority Educational Institution Act, 2004. I request the Hon'ble Minister to kindly look into the two important issues and if necessary spare some time and call for a meeting so that we all could sit together and discuss. I thank the Hon'ble Minister saheb for giving the assurance to the minorities for going ahead with the establishment of private Universities for minorities and also for assuring that at the time of framing the Rules all the rights of minorities would be taken care.

Sir, I want to once again reiterate that Minority Certificate used to be issued for 10 years and the validity used to be for 10 years. Now every year, the minority institutes are being asked to produce Minority Certificate. Kindly look into this issue, Sir. Lastly Sir, I request the Hon'ble Minister saheb to please clarify before passing this Bill, whether the Government is going to allot land for the people who want to establish private Universities? I hear that the Reliance would like to come forward and establish an University, I hear that the GMR wants to establish an University and I hear that the Mahendra want to establish an University. If the Government is allotting the land for establishment of private Universities, we should make sure that the policy of reservation should be adopted by these private Universities to whomsoever the land would be allotted because the land is the state Government land. So, SC/ST/BCs and Minorities should get their due share. This is very important and I hope that the Government would take care. I want to thank the Minister saheb for assuring and clarifying on the points raised by me and I support this Bill from my party. Thank you very much, Sir.

**SRI KADIYAM SRIHARI:-** Sir, one thing. Akbaruddin Owaisi garu raised three important issues.

3.20 ప్రభుత్వపరంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం
మ. ల్యాండ్ అలాట్ చేస్తుందా అని శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు అడిగారు. ప్రభుత్వ పరంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఎస్టాబ్లిష్ చేయడానికి ల్యాండ్ అలాట్ చేయడం లేదు. As you said the spirit of the Supreme Court Judgment will be honoured. Regarding all other things, as you said, we can sit together and discuss. We will examine the issues raised by you.

**డా.కె.లక్ష్మణ్:-** అధ్యక్షా, మంత్రి గారు రెండు మూడు విషయాల్లో సభను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. LAQ 1489 లో ప్రభుత్వం ఇచ్చిన సమాధానం, సమాచారం మేరకు చాలా స్పష్టంగా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయంలో శాంక్షన్డ్ పోస్టులు ఉన్నాయి. కానీ ఈ రోజు ఏమి శాంక్షన్డ్ పోస్టులు, ఖాళీలు లేవని ............

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన విశ్వవిద్యాలయాల్లో గత ప్రభుత్వం పోస్టులు క్రియేట్ చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పోస్టులు క్రియేట్ చేసింది. వాటిని భర్తీ చేయబోతున్నాము. సభ్యులు చెప్పిన సంఖ్య కరెక్ట్ కాదు, అంతకు ముందు అన్ని పోస్టులు శాంక్షన్ కాలేదని నేను చెప్పడం జరిగింది.

**డా.కె.లక్ష్మణ్:-** నాలుగు సంవత్సరాలు నుంచి 1500 పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. నేను 10 సంవత్సరాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నాను కాబట్టి, అక్కడ ఉన్న స్థితిగతులు నాకు తెలుసు. కానీ ఈ రోజు వస్తున్న విద్యార్థులకు ఉస్మానియ విశ్వవిద్యాలయం యొక్క ఉనికి ప్రమాదంగా మారుతోంది. కాకతీయ విశ్వవిద్యాలయం యొక్క ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ఆ విశ్వవిద్యాలయాల్లో ఒక పోస్టు కూడా భర్తీ చేయకుండా, సెంటనరీ సెలబ్రేషన్స్ సందర్భంగా 400 కోట్ల రూపాయలు మొన్న బడ్జెట్‌లో కేటాయించి, వి.ఆర్.ఓకు 142 కోట్లు ఇచ్చి చివరికి 50 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఇంత వివక్షత ఉస్మానియా విశ్వవిద్యాలయం మీద ఎందుకు? ఉద్యమానికి కేంద్రంగా మారిన ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్ల ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఎందుకు అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. At the cost of universities కొత్తగా తీసుకువచ్చే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తప్పితే, మనకు ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలను బలపరిచి, క్వాలిటీ విద్యను అందిస్తే బాగుంటుంది. పైగా అన్ని కోర్సులకు అనుమతి ఇస్తామంటున్నారు. ఏ కోర్సు అయినా పెట్టుకోవచ్చంటే కామర్స్, ఆర్ట్స్, సైన్స్, లా అన్నింటికీ అనుమతిస్తే ఇప్పుడు ఉన్న విశ్వవిద్యాలయాలు ఏమవ్వాలి? ఇవాళ వారు చెప్పినట్టుగా ఉదయం నుంచి విద్యార్థులందరూ బైకాట్ చేసి, అధ్యాపకులు సమ్మె చేస్తున్నారంటే కూడా ప్రభుత్వం ప్రతిష్టకు ఎందుకు వెళ్లాలి? ఇతర రాష్ట్రాల్లో చేశారు, మేము ఇక్కడ చేస్తామనే తర్క వాదన ఎందుకు? నేను రిజర్వేషన్ గురించి అడిగాను. ఆ

విషయం ఎక్కడ ప్రస్తావించలేదు, స్పష్టత ఇవ్వలేదు. మీ పార్టీ విధానం ఏమిటి? తెలంగాణలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీలు ఉన్నారనీ పార్లమెంట్‌లో గొడవ చేస్తూ, మాకు అసాధరణమైన జనాభా ఉన్నది, మాకూ హక్కులు కల్పించాలని చెప్పుతున్న మీరు ప్రభుత్వం ఇవాళ మీ చేతుల్లో ఉన్న దాన్ని, మీరు అనుమతిచ్చేటప్పుడు, బడా వ్యాపారులు, సంస్థలు ఒప్పుకోమని చెప్పితే మీరు ఎందుకు లొంగుతున్నారు? ఇంత పెద్ద సమాజం మీకు అనుకూలంగా తీర్పునిచ్చి, మాకు ఏదో సామాజిక న్యాయం జరుగుతుందని భావిస్తున్నది. కానీ మీరు ఢిల్లీలో ఒక మాట, హైదరాబాదులో ఒక మాట, అంటే, ఎవరికి కొమ్ముకాస్తున్నట్లు?. సంపన్నుల కోసమేనా ఈ విశ్వవిద్యాలయాలు అని నేను ప్రశ్నిస్తున్నాను? రిజర్వేషన్లు ఇవ్వకపోవడానికి కారణాలు స్పష్టం చేయాలి. రిజర్వేషన్లు ఇవ్వడానికి అడ్డంకేమిటి? ఇంతకు ముందే చెప్పాను. సుప్రీమ్ కోర్టు కూడా ఇందిరా సహానీ కేసులో 50 శాతం సీలింగ్‌ను పెట్టింది. 50 శాతం మించటానికి ఆస్కారం ఎప్పుడుంటుందంటే అసాధారణమైన జనాభా వివరాలు మీ వద్ద ఉన్నట్లయితే, దాన్ని ప్రామాణికంగా ప్రూవ్ చేస్తే ఆ రకంగా మీకు కూడా అదనంగా వచ్చేది. కానీ, మీరు 50 శాతానికి లోబడి కూడా ఇవ్వకపోవడానికి కారణాలు మరొక సారి చెప్పాలని కోరుతూ, ప్రభుత్వ తరుపున ఉన్న విశ్వవిద్యాలయాల ఖాళీలన్నీ ఎప్పటి లోపు భర్తీ చేస్తారు, ఏరకంగా మీరు వారికి భరోసా కల్పిస్తారన్న విషయం చెప్పాలని కోరుతున్నాను. సకాలంలో ఫీ రియింబర్స్‌మెంట్ చేయనందువల్ల పేదలు ఉన్నత విద్యకు నోచుకోలేకపోతున్నారు. దీని మీద స్పష్టత ఇవ్వకుండా మీరు ఆదరాబాదరగా, హడావిడిగా బిల్లు పెడుతున్నారు. మొదట సెలక్టు కమిటీకి పంపించిన తరువాత, పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత మార్పులు, సవరణలతో తీసుకురండి. ఇవాళ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు వద్దని అనడం లేదు. కానీ, రిజర్వేషన్ అంశం కానీవ్వండి, ఉన్న విశ్వవిద్యాలయాలను బలపరిచే విషయం కానీవ్వండి, ఫీ రియింబర్స్‌మెంట్ గానీ, ఎయిడెడ్ కాలేజీ యొక్క ఉనికి ఏ విధంగా కాపాడుతారో స్పష్టం చేసి ముందుకు పోతే బాగుంటుంది. ఇప్పటికైనా ప్రతిష్టకు పోకుండా కనీసం సెలెక్టు కమిటీకైనా పంపివ్వమని కోరుతున్నాను. మంత్రిగారు దాని మీద స్పందించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ ఆర్. క్రిష్ణయ్య:–** అధ్యక్షా, సభ్యులు చాలా అంశాల గురించి ప్రస్తావించారు. నేను ఉద్యమ నాయకుడిగా ఎస్సీ, ఎస్టీ, బి.సిల గురించి పోరాడుతున్నాను. ఈ వర్గాల రిజర్వేషన్ల గురించి, రిజర్వేషన్లతో పాటు ఫీ రియింబర్స్‌మెంటు విషయంలో స్పష్టత లేదు. పైగా మన దగ్గర ఉన్న విశ్వవిద్యాలయాలకు సరిపోను విద్యార్థులు లేరు కనుక కొత్తగా పెట్టాల్సిన అవసరం కానీ, అవశ్యకత కానీ లేదు. ఈ మూడు నాలుగు అంశాల మీద క్లారిటీ లేదు. ఇది చాలా ముఖ్యమైన అంశం. చూడటానికి కొత్త విశ్వవిద్యాలయాలు వస్తే ఏమవుతుందని అన్నట్టు కనిపిస్తుందీ కానీ, ప్రత్యక్షంగా, పరోక్షంగా భవిష్యత్తులో చాలా ప్రతికూల ఫలితాలుంటాయి. డిగ్రీ ఇవ్వటంలో కానీ, మార్కులు వాల్యుయేషన్ చేయడంలో, సబ్జెక్ట్ సైడ్ లైన్ చేయడంలో ఈ విశ్వవిద్యాలయాలు ఛీప్ ట్రిక్స్‌కి పాల్పడి, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే పరిస్థితులుంటాయి. డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలు మన పరిధికి లోబడి ఉంటాయి. కానీ విశ్వవిద్యాలయం అటానమస్ ఉంటుంది. వాళ్లు మని పరిధికి లోబడి ఉండరు. సిలబస్, బుక్స్, మార్కులు, డిగ్రీ అవార్డింగ్ వంటి విషయాల్లో సబ్‌స్టాండర్డ్ పద్ధతులను అవలంబించే ప్రమాదం ఉంది కాబట్టి అన్ని అంశాలను పరిశీలించాలి. కొన్ని ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నుంచి డిగ్రీలు కొనుక్కొన్నున్నారు. ఇటువంటి అన్ని అంశాలు ఉన్నాయి కాబట్టి దీని మీద మన గౌరవ సభ్యులు డా.కె.లక్ష్మణ్ గారు చెప్పినట్టు సెలెక్ట్ కమిటీకి పంపించి, లోతుగా అధ్యయనం చేసి, మేధావులతోటి చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఫీజులు మరియు రిజర్వేషన్ల గురించి స్పష్టమైన సమాధానం ప్రభుత్వం నుంచి రావాలని నేను కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:–** అధ్యక్షా, నేను ముందే చెప్పిన విధంగా ఈ ప్రైవేట్ విశ్వవిద్యాలయ బిల్లు చాలా ప్రమాదకరమైన బిల్లు. తెలంగాణ రాష్ట్రఉజ్వల భవిష్యత్తును ఆశించే యావత్తు విద్యార్థి లోకం మొత్తం కూడా ఇది వద్దు, ప్రభుత్వ విశ్వవిద్యాలయలే ఉండాలని కోరుకుంటున్నారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. వాపస్ తీసుకోనందుకు సి.పి.యం పార్టీ తరుపు నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ సున్నం రాజయ్య గారు సభ నుండి వాకౌట్ చేశారు)

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, డా.కె. లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, ఉస్మానియా విశ్వవిద్యాలయం మీద మీకు ఎందుకు కక్ష అని అన్నారు. ఆ రకంగా వారు మాట్లాడం మంచిది కాదు, ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలని నేను కోరుతున్నాను. అసలు ఉస్మానియా విశ్వవిద్యాలయం పైన ప్రభుత్వానికి కక్ష ఎందుకు ఉంటుంది? రాజకీయంగా ప్రభుత్వాన్ని ఒక మాట అనాలని మాట్లాడుతున్నారే తప్ప ఏ విశ్వవిద్యాలయం పైనా కానీ, ఏ విద్యార్థి పైనా కానీ ఈ ప్రభుత్వానికి కక్ష లేదని నేను తెలియజేసుకుంటున్నాను. పైగా మేము తీసుకొచ్చిన రిఫామ్స్ అన్ని కూడా అటు విద్యా రంగంలో కానీ, ఇటు వైద్య రంగంలో కానీ, లేదా సంక్షేమ రంగంలో కానీ అమలు చేస్తున్న పథకాలన్నీ కూడా ఈ రోజు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయంటే అది కే.సీ.ఆర్ ప్రభుత్వం యొక్క గొప్పతనం.

3.30 మ. మీరు అనేక సందర్భాలలో పొగిడారు. కిషన్‌రెడ్డి గారూ, మీరు మాట్లాడేది ఏ విధంగా ఉందో చెబుతాను. కేంద్రంలో మీ పార్టీ అధికారంలో ఉన్నట్లుగా మీకు అనిపించడం లేదు. ఇతర రాష్ట్రాలలో మీ పార్టీ అధికారంలో ఉన్నట్లు మీరు భావించడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ మీ విధానాలు, మీ ఆలోచనలు ఉన్నట్లు కనిపిస్తున్నాయే తప్ప భారతదేశ ప్రభుత్వాన్ని మీరు నడిపిస్తున్నారనీ, ఇతర రాష్ట్రాలలో కూడా ప్రభుత్వాలను నడుపుతున్నారనే విషయాన్ని మరచిపోతున్నారు. లక్ష్మణ్ గారు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు. నేను ఒక మాట అడుగుతాను, చెప్పండి. గుజరాత్‌లో 31, మధ్యప్రదేశ్‌లో 24, రాజస్థాన్‌లో 46 ప్రైవేట్ యూనివర్సిటిలున్నాయి. ఇవన్నీ ఎప్పుడు వచ్చాయి? ఈ 10-15 సంవత్సరాలలో వచ్చాయి. ఆ పది, పదిహేను సంవత్సరాలలో మూడు రాష్ట్రాలలోనూ బీజేపి అధికారంలో ఉంది. పోనీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, ఇంకెవరో అధికారంలో ఉన్నారంటే అనుకోవచ్చు. ఇంకెవరో ఇచ్చారనుకునే అవకాశం లేదు. అవి తెచ్చిందే మీరు. ప్రైవేట్ యూనివర్సిటిలను పుట్టగొడుగుల్లాగ మీరు తీసుకొచ్చారు. మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రైవేట్ యూనివర్శిటీలను పెట్టి ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం ఏదో అన్యాయం చేస్తుంది, ఉస్మానియా యూనివర్సిటి పట్ల కక్షతో వ్యవహరిస్తోంది, పేద విద్యార్థులకు అన్యాయం చేస్తోందని మాట్లాడడం కరెక్ట్ కాదు. జాతీయ పార్టీకి ఒక విధానం, ఇతర రాష్ట్రాలలో ఉన్న పార్టీలకు ఒక విధానం, టీఆర్ఎస్ పార్టీకి ఒక విధానం, హైదరాబాద్‌లో ఉన్న పార్టీకి ఒక విధానం ఉంటుందా? What is this? మీ పార్టీ భారతదేశంలో అధికారంలో ఉన్న పార్టీ. కాబట్టి జాగ్రత్తగా మాట్లాడాలి. మీ విధానాలకు లోబడి మాట్లాడాలి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దు. ఆ విధంగా మాట్లాడితే, డైల్యూట్ అవుతారు. భారతీయ జనతా పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలలోనే ఎక్కువ ప్రైవేట్ యూనివర్సిటిలున్నాయి. కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలో, మేమేదో కొత్తగా ఈ అంశాన్ని తీసుకొస్తున్నట్లు, పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నట్లుగా మాట్లాడడం సరైనది కాదు. పేద విద్యార్థుల విద్యావకాశాలను దృష్టిలో పెట్టుకొని, వాళ్ల అవకాశాలను కాపాడుతూనే, ప్రభుత్వ విద్యా విధానాన్ని రక్షించుకుంటూనే, మన స్టేట్ యూనివర్సిటిలను కాపాడుకుంటూనే ప్రైవేట్ యూనివర్శిటీలను మన రాష్ట్రంలో పెట్టుకునే అవకాశం కల్పించుకున్నాము. నేను ఇంతకు ముందే చెప్పాను. కృష్ణయ్యగారూ, మీకు తెలియనిది ఏముంది? ఎన్ని ప్రైవేట్ యూనివర్సిటిలు రీసెర్చ్ ల్యాబ్స్‌ను ఎస్టాబ్లిష్ చేయడం లేదు? ఎన్ని ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ మంచి స్టాండర్డ్స్‌తో విద్యను అందించడం లేదు? అవి జాబ్ ఓరియంటెడ్, డిమాండ్ ఓరియంటెడ్ కోర్సులను పెడుతున్నాయి కదా. ఆ రకమైన అవకాశాన్ని మన తెలంగాణ విద్యార్థులకు కల్పించాలనే తప్ప మన తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చెయ్యాలనే ఆలోచన ఏమాత్రం లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, శాతవాహన యూనివర్సిటిలో 40, మహాత్మా గాంధీ యూనివర్సిటిలో 34, పాలమూరు యూనివర్సిటిలో 24 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. విద్యార్థుల సమస్యలపైన, బలహీన వర్గాలకు చెందిన వారి సమస్యల పైన నేను ఉద్యమం చేస్తుంటానని కృష్ణయ్య గారన్నారు. దాన్ని నేను కాదనడం లేదు. క్రిష్ణయ్య గారు విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యల పైన, బీసీ మరియు ఇతర వర్గాల వారికి సంబంధించిన సమస్యలపైన ఉద్యమాలు చేస్తున్నారు. దాన్ని నేను తప్పుపట్టడం లేదు. ఇక్కడ, మనం ఆ వర్గాలకు న్యాయం చేస్తూనే, ఆ వర్గాల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ వర్గాల యొక్క విద్యావకాశాలను, విద్యావసరాలను దృష్టిలో పెట్టుకొని కేజీ టు పీజీలో భాగంగా గురుకుల పాఠశాలలను తీసుకొచ్చాము. నిన్ననే మీరు అన్నారు. బీసీలకు సంబంధించి చాలా చక్కగా 119 గురుకుల పాఠశాలలను తీసుకొచ్చారు, మరికొన్ని బీసీ గురుకుల పాఠశాలలు తీసుకొస్తున్నారు. ఆ డెసిషన్‌ని వెల్‌కమ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు, ఆ వర్గాలకు మేము నష్టం చేస్తున్నారని అంటున్నారు. ఆ వర్గాలకు మేము నష్టం చేయడం లేదు. ఆ వర్గాల యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆ వర్గాల యొక్క ఇంట్రస్ట్స్‌ను కాపాడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. దీన్ని సెలక్ట్ కమిటీకి పంపించడం అనేది కాకుండా, దీనికి సంబంధించి రూల్స్ ఫ్రేమ్‌చేసే విషయంలో తప్పకుండా మీ అందరి సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని చేస్తామని, మన రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:-** The question is:

"That the Telangana State Private Universities' (Establishment and Regulation) Bill, 2018 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**MR.SPEAKER:-** There are no amendments to Clause 2 and it is before the House. The question is:

"That Clause 2 does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

### CLAUSE-3

**MR.SPEAKER:-** I shall now put Clause-3 to vote. There are three Non-Official Amendments to Clause-3 given notice of by Sri G. Kishan Reddy and they are before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir, I beg to move:

"That in Clause 3(1) which reads "The expression 'for special courses' will be added after "The Government may permit the establishment of a University….."

"That in Clause 3(4) which reads "The entire second para colon ( : ) which begins from 'Provided….stands as may be specified'

"That in Clause 3(9) which reads "The entire Para after colon ( : ) from 'Provided that this' to "any other institutions."

**MR.SPEAKER:-** Non-Official amendments moved. The question is:

"That in Clause 3(1) which reads "The expression 'for special courses' will be added after "The Government may permit the establishment of a University….."

"That in Clause 3(4) which reads "The entire second para colon ( : ) which begins from 'Provided….stands as may be specified'

"That in Clause 3(9) which reads "The entire Para after colon ( : ) from 'Provided that this' to "any other institutions."

(Pause)

The motion was negatived and the Non-Official amendments were lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 3 does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3 was added to the Bill.

### CLAUSE- 4

**MR.SPEAKER:-** I shall now put Clause-4 to vote. There are two Non-Official Amendments to Clause-4 given notice of by Sri G. Kishan Reddy and they are before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir, I beg to move:

"That in Clause 4(b) which reads "In the expression 'A campus with international standards of education' additional phrases such as 'amply supported by innovative learner centric teaching – learning methodologies."

"That in Clause 4 (d) which reads "Rephrase the sentence as 'to endeavour to develop higher levels of intellectual abilities."

**MR.SPEAKER:-** Non-Official Amendments moved. The question is:

"That in Clause 4(b) which reads "In the expression 'A campus with international standards of education' additional phrases such as 'amply supported by innovative learner centric teaching – learning methodologies."

"That in Clause 4(d) which reads "Rephrase the sentence as 'to endeavour to develop higher levels of intellectual abilities."

(Pause)

The motion was negatived and the Non-Official Amendments were lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 4 does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

### CLAUSE-5

**MR.SPEAKER:-** I shall now put Clause-5 to vote. There are four Non-Official Amendments to Clause 5 given notice of by Sri G. Kishan Reddy and they are before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir, I beg to move:

"That in Clause-5(VI) which reads "The entire sentence beginning from 'to confer————— statues."

"That in Clause-5(xix) which reads" The words 'demand' and 'recover.'

"That the Clasuse-5(XXII) which reads "The entire sentence beginning from 'to sell, exchange,.....of the Government.'

"That in Clause-5 (XXV) which reads "The entire sentence beginning from 'to invest the funds ....of the Government.'

**MR.SPEAKER:-** Non-Official Amendments moved. The question is:

"That in Clause-5(VI) which reads "The entire sentence beginning from 'to confer————— statues."

"That in Clause-5(xix) which reads "The words 'demand' and 'recover.'

"That the Clasuse-5(XXII) which reads "The entire sentence beginning from 'to sell, exchange,.....of the Government.'

"That in Clause-5 (XXV) which reds "The entire sentence beginning from 'to invest the funds ....of the Government.'

(Pause)

The motion was negatived and the Non-Official Amendments were lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 5 does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 5 was added to the Bill.

**CLAUSES-6 & 7**

**MR.SPEAKER:-** There are no Amendments to Clauses 6 and 7 and they are before the House. The question is:

"That Clauses 6 and 7 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 6 and 7 were added to the Bill.

**CLAUSE-8**

**MR.SPEAKER:-** I shall now put Clause-8 to vote. There is one Non-Official Amendment for Clause 8 given notice of by Sri G. Kishan Reddy and it is before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir, I beg to move:

"That in Clause-8(1) which reads " Add after an Expert Committee consisting of ……………."

'A Vice Chancellor of a State University nominated by the TS Govt., a Member from the UGC and two academics or people of eminence with proven track record nominated by the Governing Body of the Private University.

**MR.SPEAKER:-** Non-Official Amendment moved. The question is:

"That in Clause-8(1) which reads " Add after an Expert Committee consisting of ……………."

' A Vice Chancellor of a State University nominated by the TS Govt., a Member from the UGC and two academics or people of eminence with proven track record nominated by the Governing Body of the Private University.

(Pause)

The motion was negatived and the Non-Official Amendment was lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 8 does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 8 was added to the Bill.

**CLAUSES 9 to 13**

**MR.SPEAKER:-** There are no amendments to Clauses 9 to 13 and they are before the House. The question is:

"That Clauses-9 to 13 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 9 to 13 were added to the Bill.

**CLAUSE-14**

**MR.SPEAKER:-** I shall now put Clause-14 to vote. There is one Non-Official Amendment to Clause 14 given notice of by Sri G. Kishan Reddy and it is before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir, I beg to move:

"That in Clause-14(1) which reads "Add after ' for a period of three years……….

'Or till the attainment of the age of 70, whichever is earlier."

**MR.SPEAKER:-** Non-Official Amendment moved. The question is:

"That in Clause-14(1) which reads "Add after ' for a period of three years……….

'Or till the attainment of the age of 70, whichever is earlier."

(Pause)

The Motion was negatived and the Non-Official Amendment was lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 14 does stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 14 was added to the Bill.

**CLAUSES 15 to 31**

**MR.SPEAKER:-** There are no amendments

to Clauses 15 to 31 and they are before the House. The question is:

"That Clauses 15 to 31 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses15 to 31 were added to the Bill.

**CLAUSE-32**

**MR.SPEAKER:-** I shall now put Clause 32 to vote. There are two Non-Official Amendments to Clause 32 given notice of by Sri G. Kishan Reddy and they are before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir I beg to move:

"That in Clause-32 (1) & (2) which reads "Add at the end of the paragraph…. As a separate sentence.

"The University however follows the rules of reservation for different categories of students at per with other State Universities."

"Accordingly Clause (2) of Section 32 here is inconsequential and therefore stands deleted."

**MR.SPEAKER:-** Non-Official Amendments moved. The question is:

"That in Clause 32 (1) & (2) which read "Add at the end of the paragraph…. As a separate sentence.

"The University however follows the rules of reservation for different categories of students at per with other State Universities."

"Accordingly Clause (2) of Section 32 here is inconsequential and therefore stands deleted."

(Pause)

The motion was negatived and the Non-Official Amendments were lost.

**MR.SPEAKER:-** The question is:

"That Clause 32 does stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 32 was added to the Bill.

**CLAUSE-33**

**MR.SPEAKER:-** I shall now put Clause 33 to vote. There is one Non-Official Amendment to Clause 33 given notice of by Sri G. Kishan Reddy and it is before the House.

**SRI G. KISHAN REDDY:-** Sir I beg to move:

"That in Clause 33 which reads "The expression '25% of Seats' will be replaced with '85% of Seats."

**MR.SPEAKER:-** Non-Official Amendment moved. The question is:

"That in Clause 33 which reads "The expression '25% of Seats' will be replaced with '85% of Seats."

(Pause)

The motion was negatived and the Non-Official Amendment was lost.

**MR.SPEAKER:-** The question is that:

"That Clause 33 does stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 33 was added to the Bill.

**CLAUSES 34 TO 46, CLAUSE 1, SCHEDULE, ENACTING FORMULA AND TITLE:**

**MR.SPEAKER:-** There are no amendments to Clauses 34 to 46, Clause 1, Schedule, Enacting Formula and Title and they are before the House. The question is:

"That Clauses 34 to 46, Clause 1, Schedule, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 34 to 46, Clause 1, Schedule, Enacting Formula and Title were added to the Bill.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:** అధ్యక్షా, మాకు ప్రొటెస్ట్ చెప్పడానికి అవకాశమివ్వండి.

MR.SPEAKER:- Yes, Kishan Reddy Garu..

**శ్రీ జి. కిషన్ రెడ్డి:** అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలుగా మన ప్రభుత్వ విద్యా సంస్థలలో ఒక్క టీచర్ పోస్టు గానీ, ఒక్క లెక్చరర్ పోస్టు గానీ, ఒక్క ప్రొఫెసర్ పోస్టు గానీ, భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. అదే విధంగా మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించాలని చెప్పి పార్లమెంటులో మన ఎంపీలు బడ్జెట్ సమావేశాలను అడ్డుకుంటూ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. అసలు రిజర్వేషన్‌లు ఎవరికివ్వాలి, ఎంత ఇవ్వాలి అనే అధికారాన్ని రాష్ట్రానికి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రైవేట్ యూనివర్సిటిలకు సంబంధించిన రిజర్వేషన్‌లను ఇవ్వాలా వద్దా అనే అంశం రాష్ట్ర పరిధిలో ఉన్నప్పటికీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా తొందరపాటు, దుందుడుకుతనంతో

బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ప్రవేశపెడుతున్న ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లును, కనీసం సెలక్ట్ కమిటీకి పంపకుండా బుల్డోజ్ చేస్తూ పాస్ చేస్తున్నందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ తరఫున, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం మేం సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ ఆర్.క్రిష్ణయ్య:-** అధ్యక్షా, మెజారిటీ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్‌లకు అవకాశమివ్వకుండా ఈ ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్‌లను ఇవ్వడం గురించి స్పష్టత లేదు. రెండవది, ఫీ రీయింబర్స్‌మెంటుకు సంబంధించి కూడా స్పష్టత లేదు. ఈ వర్గాలకు అన్యాయం చేసుకుంటూ మరలా గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే మేం దానిని ఎట్టి పరిస్థితులలో సహించేది లేదు. ఒకవైపు ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అని చెబుతూ మరో వైపు బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నందుకు తీవ్ర నిరసన తెలియజేస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

**MR.SPEAKER:-** Now, I request Sri Kadiyam Srihari, Deputy Chief Minister and Minister for Education to move the motion for passing the Bill.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, మీ అనుమతితో భారతీయ జనతా పార్టీకి సంబంధించిన సభ్యులు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు, సిపిఎం పార్టీకి చెందిన సభ్యుడు ఈ బిల్లుకు వ్యతిరేకంగా వాకౌట్ చేయడం జరిగింది. రాష్ట్రప్రజలకు, మేధావులకు, విద్యార్థులకు నా విజ్ఞప్తి ఏమిటంటే దేశంలోనే భారతీయ జనతా పార్టీ పరిపాలించే అన్ని రాష్ట్రాలలో ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ పరిపాలించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయి. చివరికి త్రిపుర, వెస్ట్ బెంగాల్‌లో, గతంలో సిపిఎం పాలించిన రాష్ట్రాలలో కూడా ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయి. ఈ పార్టీలన్నీ ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు గురించి ద్వంద్వనీతిని అవలంబిస్తున్నాయి. వారు రాజకీయం కోసమే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు తప్ప తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గానీ విద్యార్థుల యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని గానీ వ్యతిరేకిస్తున్నట్లుగా కనిపించడం లేదు. మరొక్కసారి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు, మేధావులకు, విద్యార్థులకు నా మనవి ఏమిటంటే ఈ ప్రభుత్వం విద్యా విధానాన్ని పటిష్టం చేయడానికి, మన యూనివర్సిటీలను కాపాడుకోవడానికి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నదని మీద్వారా తెలియజేస్తూ... Speaker Sir, I beg to move:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 be passed."

**MR.SPEAKER**:- Motion moved. The question is:

"That the Telangana State Private Universities (Establishment and Regulation) Bill, 2018 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ పంచాయతీ రాజ్ బిల్లు, 2018

**(ప్రతిపాదించబడినది)**

### THE TELANGANA PANCHAYAT RAJ BILL, 2018 (L.A. Bill No.10 of 2018)

**MR.SPEAKER**:- Now, I request the Minister for Panchayat Raj to introduce the Bill.

**SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj Bill, 2018." (L.A. Bill No.10 of 2018)

**MR.SPEAKER**:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj Bill, 2018." (L.A. Bill No.10 of 2018)

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### తెలంగాణ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2018 (ప్రతిపాదించబడినది)

### THE TELANGANA MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2018 (L.A. Bill No.11 of 2018)

**MR.SPEAKER**:- Now, I request the Minister for Municipal Administration and Urban Development to introduce the Bill.

**SRI TUMALLA NAGESWARA RAO (ON BEHALF OF MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT):** Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipal Laws (Amendment) Bill, 2018." (L.A. Bill No.11 of 2018)

**MR.SPEAKER**:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipal Laws (Amendment) Bill, 2018." (L.A. Bill No.11 of 2018)

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### ప్రకటన
### ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి

**MR.SPEAKER:-** I am to announce to the House that the following Bills will be taken up by the Legislative Assembly tomorrow i.e. Thursday, the 29th March, 2018 and the Amendments to the Bills will be received up to 7-00 p.m, today.

1) The Telangana Panchayat Raj Bill, 2018 (L.A. Bill No.10 of 2018)

2) The Telangana Municipal Laws (Amendment) Bill, 2018 (L.A. Bill No.11 of 2018)

Now, the House is adjourned to meet again at 10-00 a.m, on Thursday, the 29th March, 2018.

(Then, the House adjourned at 3.50 p.m., to meet again at 10.00 a.m, on Thursday, the 29th March, 2018.)

* * *

**"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**